
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



1-9-78
75 పైసలు


శింగార్ వారి కాటుక
'78 సంవత్సరపు స్వాభావిక సౌందర్యానికి సంపూర్ణ నేత్ర శృంగారం.
Shingar DELUXE KAJAL
శింగార్ మొదటిసారిగా పురుముకోసటువంటి కాటుక డీ-లక్స్‌ను ఆరోగ్యకరమైన మరియు ఆకర్షణీయమైన డబ్బీలలో ప్రవేశపెట్టున్నారు.
కాటుక కనులకు చక్కటి రూపు ఇస్తుంది. అంతేకాక నిర్మలంగానూ, చల్లగానూ వుంచుతుంది. నేత్రముల అంతరాళాన్ని పెంపొందింపచేసి స్వాభావికమైన కాంతిని ఇనుమడింపచేస్తుంది. సంపూర్ణ నేత్ర శృంగారానికి కాటుక అత్యవసరం.
శింగార్ వారి కాటుక
స్వాభావికమైన రక్షణ మరియు సౌందర్యానికి
పసిపిల్లలకు కూడా ఆదర్శప్రాయం.

లోకం పోకడ-ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 1-9-'78
కాళయుక్తినామ సం. శ్రావణ బ. చతుర్దశి
సంపుటము 71 : సంచిక 50
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

అట్టమీది బొమ్మ

వికసించిన పద్మం వంటి కనులు, విరబోసిన శిరోజాలు, గుండ్రని ముఖం కల్గిన రజనీశర్మ ముఖచిత్రముతో 11-8-78న వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక కన్నులారవిందంగ ఉంది. గుదిసేవ సుందరరామయ్యగారి "ఓ (నో)టు కథ" నోటులేనిదే ఓటురాదు అనేమాటఅక్షరాల నిజమని ఆ కథ ద్వారా తెలుస్తుంది.

పుల్లారెడ్డి, రవికుమార్. ప్రకాశ్ రెడ్డి, జల్లి కృష్ణమూర్తి, శారద, శ్రీలక్ష్మి, సుధ, సావిత్రి.
(వంగసూడు)

ధర్మపథం

"అష్టలక్ష్ముల" గూర్చి ధర్మపథంలో ఈవారం ఎంతో విలువనిచ్చే విధంగా వ్యాసరూపంలో సామాన్యులకు సైతం, అర్థమయ్యేలా తెలియ జేసిన విలువు వే కటరమణయ్య గారికి మా అభి నందనలుతెలుపుకోలేకుండా వుండలేక పోతున్నాము

కొత్తసీరియల్ రాగద్వేషాలు మొదట్లోఅంతగా ఆకట్టుకోలేనందుకు చింతిస్తున్నాము. "మోహన రూప" మాత్రం ప్రతీవారం మమ్మల్ని ఒక్కో క్రొత్తవింతలోకానికివిహరింపజేస్తోంది.ముఖ్యంగా ఈ వారం కథల్లో "ఒకపిచ్చిదానికథ" మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకొని "ముక్త" వంటి స్త్రీ ఆవేదనకి మాలో అనురాగపుకన్నీళ్ళు కారకుండ వుండలేకపోయాయి.

ఎల్.వి. చంద్ర, జయప్రియ అర్వేటి జగదీష్‌గుప్తా. మహ్మద్‌జహీర్ మహ్మద్ కె శివారెడ్డి, కె. మోహనకుమార్.జవ్వాజి సత్యప్రకాశ్‌రావు
కొత్తచెరువువిద్యాంవవీధి(అనంతపురంజిల్లా)

ఈనాటి వనితాలోకం

కుమారి లత ముఖచిత్రంతో వెలువడిన 4-8-78 నాటి సంచిక చాల ముగ్ధ మనోహరంగా వుంది. ఊర్వశిగారి "ఒకపిచ్చిదానికథ" చాల బాగుంది. "నేటి సమాజంలో స్త్రీ పురుషులిద్దరు స్నేహభావాలతో మెలిగితే ఈ సమాజం వారి స్నేహానికి విషపూరితమైన రంగును పూసి భూతద్దంలో ఈస్ట్‌మన్ కలర్‌లో చూయిస్తుందనే సత్యాన్ని చక్కగా చెప్పారు "ఈనాటివనితా లోకం"లో కుమారి మానుపాటి గీతాంజలిగారు.

లాల్‌కోటవిజయకుమార్(మహబూబ్‌నగర్-1)

* * *

21-7-78 నాటి మా (మీ) ఆంధ్ర సచిత్ర వార పత్రికపై ముఖచిత్రము "స్వప్నసుందరి" జయప్రద చాల ఆకర్షణీయంగావున్నది. సీరియల్ "మోహనరూప" చాల బాగున్నది. "ఈనాటి వనితాలోకం" శీర్షికలో "వాసిరెడ్డి రూప్సీరాణి" గారు వ్రాసిన వ్యాసంలో ఈనాడు మధ్యతరగతి స్త్రీలు ఉద్యోగాలందు పడుతున్న శ్రమలను బాగుగా తెలియజేసినారు. కథలు "భయం" బాగున్నది. ఇదే మొదటిసారి మీ పత్రికకు వ్రాయటం. రూప్సీరాణిగారి వ్యాసం చదివిన తరువాత మీకు కృతజ్ఞతలు చెప్పకుండవుండ లేకపోయాను.

బి. రమాదేవి, (రామగిరి.)

ఉత్తరాలు

పాఠకులలో సునిశిత పరిశీలనా జ్ఞానం అభి వృద్ధి చెందుతున్నట్లుగా కనిపిస్తుంది ఉత్తరాల శీర్షిక చదువుతుంటే. పాఠకుల విమర్శనాశక్తి అభివృద్ధిదశలో వున్నది. పాఠకులను బట్టేనేమో ఇంతమంచి కథలను మీరు మాకు అందిస్తున్నది.

ఈ వారం ప్రారంభమయిన "రాగద్వేషాలు" సీరియల్ మమ్మల్ని ఆదిలోనే ఆనందలహరులలో ముంచెత్తినది. విభిన్న మన స్తత్వాలతో ప్రారంభ మయిన ఈ నవల ఉన్నత స్థాయిఅందుకోవచ్చు.

మచ్చా వెంకటరామయ్య,నివర్తి రవికుమార్,
(ఉరవకొండ)

హైదరాబాద్ నోట్ బుక్

మా అభిమాన నటి కుమారిలత ముఖచిత్రంతో వెలువడిన 4-8-78 నాటి పత్రిక వీక్లీ మాకెంత గానో నచ్చింది. "రాగద్వేషాలు" సీరియల్ ప్రారంభంలోనే మా హృదయాలను ఆకట్టుకుంది. కథలు రెండూబాగున్నాయి. "హైదరాబాదు నోటు బుక్కు" ద్వారా చాలా తెలియని విలువైన విషయాలెన్నో తెలుసుకొనగల్గుచున్నాము.

సంపదుభు కరాజేశ్వరరావు, లక్ష్మికరభాయి, రమేష్, చంద్రశేఖర్, అప్పలనరసింహారావు.
(భీమునిపట్నం)

కథలు


లత ముఖచిత్రంతో వెలువడిన 4-8-78 సచిత్ర వార పత్రిక, మమ్మల్నెంతో ఆకర్షించింది. ఊర్వశి గారి "ఒకపిచ్చిదానికథ" నేటి కాలానికి అను గుణంగా ఉంది. కార్టూన్స్ బాగానే ఉన్నాయి. మా అభిమాన నటుడు హీరో కృష్ణంరాజుగారి ముఖచిత్రం కోసం ఎదురు చూస్తాం.

భాగవతుల లక్ష్మీనరసింహమూర్తి (అప్పికొండపల్లి)

* * *

రజనీశర్మ ముఖచిత్రంతో వెలువడిన 11-8-78వ తేదీ సంచికలో "ఓ ప్రేమ కథ" కథ పత్రికకే హైలైట్. ఓ(నో)టు కథ, పుట్టినరోజు బహుమతి కథలు పరవాలేదు. ఈ వారం కె.రా.ల. గారి ప్రశ్నావళి చాలా ఆసక్తికరంగా ఉంది. "రాగద్వేషాలు" సీరియల్ మొదటిలోనే నన్ను ఆకట్టుకుంది.

గెడ్డం భాస్కరరావు (ఈదరపల్లి



ఫాలాక్షుని డైరీ

కొండను త్రవ్వి ...

పశ్చిమజర్మనీకి చెందిన డాక్టర్ వెర్నర్ అనే ఆయన చరిత్ర పరిశోధకుడట. ఆయన కొన్నేళ్ళ చరిత్రకు సంబంధించిన వో విషయాన్ని గురించి పరిశోధించి, ధించి చివరికి ఫ్రాన్సు దేశంలోనివ సిస్తున్న అరవైఏళ్ళలారెట్ అనే ఆయన హిట్లర్ కుమారుడనీ అయితే అక్రమ సంబంధంగా పుట్టిన కొడుకనీ యీయన కనిపెట్టారట–ఓ విషయ పరిశోధకుడు కొన్నాళ్ళు పరిశోధించి, ఇంక అయిపోయాక పెన్నును సిరాబుడ్డిలో ముంచి కలంగా వాడుకోవచ్చుని కనిపెట్టాడట–అలావుందిది–నో–నోజోక్స్.

ఇంగ్లండ్‌లో 75 వేలమంది పటేళ్లు

పటేల్ అనేపేరున్నభారతీయులు ఇంగ్లండ్‌లో సుమారు 75 వేలమంది వున్నారట. లండన్ టెలిఫోను డైరెక్టరీలోనే యీ పటేల్ పేర్లు రెండువేల అరొందలున్నాయట.

సమ్మెలలో మహారాష్ట్ర ముందంజ

దేశం మొత్తంమీద మహారాష్ట్రలో ఎక్కువ సమ్మెలు జరుగుతుంటాయట. పోయినేడు మార్చి నుంచి సెప్టెంబరు వరకూ వున్న ఏడు నెలల్లో నూటడెబ్భయ్యయిదు సమ్మెలు జరిగాయట. ఈ సమ్మెలవల్ల 7.63 లక్షల "మనుష్య శక్తి" రోజులు నష్టమట. ఒకే ఒక ఆసామి మున్నయి తొమ్మిది యూనియన్లకు సెక్రటరీగానూ, సలహాదాతగానూ వుండి, తానొక్కడే ఆ మున్నయి తొమ్మిది సంస్థలలోనూ సమ్మె నడిపించాడట.

ఆస్తి కోసం


సేలంకు చెందిన అడయారిపట్టి గ్రామంలో అమ్మాని గవుండర్ అనే ఓ లక్షాధికారికి యిద్దరు భార్యలట. పెద్దభార్య కొడుకు 19 ఏళ్ళ భూపతి తనతండ్రి ఆస్తి అంతా తనకేరావాలని ఆ లక్షాధికారి చిన్నభార్యకొడుకు 10 ఏళ్ళ చిత్తన్‌ను తన పెదనాన్నకొడుకు30ఏళ్ళ నాగప్పసహాయంతోకొట్టి చంపేసి, వో గోనెలో ఆ పిల్లాడి శవం మూట కట్టి సైకిలు మీదవేసుకుని సేలం ఇనుము ఫ్యాక్టరీ ప్రాంతంలోవున్న వో పాడుపడిన నూతిలో పారేశాడట. పోలీసులకు యీ శవం దొరికి, తీగంతా కదిలి భూపతి అరెస్టయ్యాడట.

విషాదాంతమైన ప్రేమ

ఈరోడ్డుకు చెందిన సూర్యంపాళయంలో 40 ఏళ్ళ కుప్పుస్వామి కూతురు 21 ఏళ్ళ ప్రేమ అదే వూరుకు చెందిన 25 ఏళ్ళ నాగరాజన్ అనే అతను పరస్పరం ప్రేమించుకున్నారట. పెళ్ళి కూడా చేసుకోవాలని నిర్ణయించుకున్నారట. కానీ నాగరాజనుకు తన కూతుర్నివ్వడానికి కుప్పుస్వామికి యిష్టంలేక ఆమెకు వేరే సంబంధాలు చూస్తున్నాడట. వో రోజు పెళ్ళివారొచ్చిన సమయానికి ప్రేమ యింట్లోంచి పారిపోయి నాగరాజన్‌తో సినిమాకు వెళ్ళిపోయిందట. ఈసంగతి తెలిసిన కుప్పుస్వామి తన పరువుమంట కలిపినందుకామెమీద కోపంవచ్చి మరో యిద్దరితో దారికాచి, సినిమానుంచి తిరిగివస్తున్న వారిద్దర్నీ కొట్టిచంపేశాడట. నాగరాజన్, ప్రేమ రక్తపు మడుగులో విలవిలా తన్నుకుని చనిపోయారట.

బలిగొరిన భూమి తగాదా

ఈరోడ్డుకుచెందిన కరుమత్తంపట్టిగ్రామంలో వేలప్ప గవుండర్ అనే ఆయన యింటి తలుపు వో అర్ధరాత్రి ఎవరో తట్టి "సార్ సార్" అన్నారట. ఎవరెవరంటూ అయన లేచి తలుపు



తీసేసరికి పదిమంది చిల్లరబేగా లోపల ప్రవేశించి, పెడరెక్కలు విరిచి ఆయన్ని గుంజకు కట్టేసి కర్రలతో శక్తిపంచనలేకుండా బాదకొదారట. ఆ దెబ్బలకు అయన శరీరంలో ఎముకలు చాలా భాగం విరిగిపోయాయట. రక్తం ప్రవాహమైయ్యిందట. తిరుప్పూరు అసుపత్రిలో చేరుస్తే చికిత్స జరిగేలోగానే ఆయన చనిపోయాడట. ఈ దాడికానికి భూమికి సంబంధించిన తగాదాలే కారణమట.

డబ్బుయివ్వలేదని తండ్రిని చంపినతనయుడు

తమిళనాడుకు చెందిన జేన్‌మానత్తం అనే వూరిలో 55 ఏళ్ళ మాదయ్యా అనే ఆయనకొడుకు 25 ఏళ్ళ సోమరాజయ్య అచ్చోసిన ఆంబోతులా తయారైనందువల్ల ఆ తండ్రి అతన్ని పిలిచినీకూ నాకూసంబంధంలేదు పోరా అన్నాడట. కొడుకు మహాప్రభులా అన్నంతినివూరేగుతూ వుండేవాడట. ఒకసారి తండ్రి గదికివెళ్ళి నాకో వెయ్యి రూపాయలు కావాలివ్వమన్నాడట. దాని కాయన యివ్వను పొమ్మనేసరికి సిద్ధంగా వుంచుకున్న కత్తితో తండ్రిని పొడిచి చంపేశాడట.


అధికారి ఆశ్చర్యం !

పోయిన ఆగష్టునెలలో శలవు పెట్టిన వో పోలీసు కానిస్టేబుల్ శలవు అయ్యాక సెకండ్ అస్సాం పోలీస్ బెటాలియన్‌లో తనడ్యూటీలో చేరబోయేసరికి అక్కడి ఆఫీసరు "నువ్వు చచ్చిపోయావుకదా, తిరిగి వుద్యోగంలో ఎలా చేరుతావు" అని ఆశ్చర్యపోయాడట. కొయ్యబారి తేరుకున్న ఆ కానిస్టేబుల్ తాను చావలేదని, కనీసం తనకు రోగం కూడారాలేదనీ చెప్పి తాను బ్రతికే వున్నట్టు నచ్చచెప్పి వుద్యోగంలో జేరనివ్వమని బ్రతిమాలితే "నువ్వు చనిపోయావా–లేదా" అనే విషయంమీద వో కమీషను వేసి ఆ కమీషను నిర్ణయాన్ని బట్టితాను నడుచుకోవలసి వుంటుందన్నారటా ఆఫీసరు. ఈవిషయం ఆ కానిస్టేబుల్ ఇనస్పెక్టర్‌జనరల్‌కుని వేదించాడట. కమిషన్ల దేశమవుతున్నాది కదా ! షర్లోటు...

ఉత్సవ విగ్రహాల చోరీ

సేలంకు చెందిన శంకగిరి పక్కవూరు రంగప్పనాయకన్‌పల్లి అనే వూరిలో వల్వరాజ పెరుమాళ్ళ ఆలయం వెనుక భాగంలో కన్నం త్రవ్వి, గుడిలోని వల్వరాజపెరుమాళ్, శ్రీదేవి పంచలోహాల వుత్సవ శిలలను ఎవర్లో ఎత్తుకుపోయారట. ఈ శిలలు జగత్ ఖ్యాతిపొందినవట. వీటిఖరీదు సుమారు అయిదులక్షల రూపాయలట.

బాపురేయ్ !



శ్రీవారి తీరు

ఎమ్. హేమలత

"అమ్మా! డాడీవచ్చారు నిన్ను రమ్మంటున్నారు." అంటూ, వచ్చింది గీత అనూరాధ దగ్గరికి.

"అరే! మీ నాన్నగారు ఇంత తొందరగా వచ్చేశారా!" అంటూ, కలుపుతున్న చపాతీల పిండిని అక్కడే వదిలేసి గబగబా డ్రాయింగు రూముకేసి నడిచింది, అనూరాధ.

"అమ్మా! అమ్మా! నీ చేతులకంతా పిండి. కడుక్కొని వెళ్ళు." అంది, గీత.

"పిండి తడపడం ఇంకా పూర్తికాలేదు గీతా! ఆఁ...అన్నట్టు గ్యాస్ అంటించి పాలగిన్నె కాస్త పెడతావూ...నేనొచ్చి మీ నాన్నగార్కి నెస్ కలుపుతాను." భర్త కేసి నడుస్తూ అంది, రాధ-ఆవిడే అనూరాధ.

"ఏంటండోయ్! యీ రోజింత పెందరాళే వచ్చారు. ఇంకా మూడు కూడా కాలేదే...!"

అనూరాధ మాటలకి వెనక్కి తిరిగాడు, మోహనరావ్. చెదరిన ముంగురులతో, పైకెత్తి దోపిన చీర కుచ్చెళ్ళతో, పిండి చేతులతో తనముందు సాక్షాత్కరించిన భార్యామణిని చూచి మొహాన్ని అసహనంగా త్రిప్పేసుకున్నాడు, మోహనరావు.

"పల్కారేమండీ! ఒంట్లోగాని బాగోలేదా...?" అంటూ, ముందుకొచ్చింది అనూరాధ.

ఆ పిండి చేత్తో తన తలని ఎక్కడ ముట్టుకుంటుందో అన్నభయంచేత, కాబోలు, మోహనరావ్ వెనక్కి ఓ అడుగువేశాడు.

"ఆఁ అదేం లేదురాధా...! కాశ్మీర్ అనుకున్న ట్రిప్పు ఇంకా ముందుపడింది. ఎల్లుండే ఢిల్లీ వెళ్ళాలి. అంతలోగా అన్నీ సిద్ధం చేసుకోవాలిగా. ఓ మారు అబిడ్స్ వెళ్ళి షాపింగ్, అదీ, పూర్తి చేసుకొని టైలర్‌కి చెప్పి వస్తాను, రేపు యీవినింగ్ కల్లా సూట్ రెడీ కావాలని. బై...ది...బై..."

ఏదో చెప్పబోతున్న భర్తకి అడ్డు తగిలింది రాధ.

"అన్నట్టు... కాశ్మీర్‌లో ఎన్నాళ్ళేంటి మీ స్టే...?"

"ఐకాంట్ సే...ఏం! ఎందుకలా అడుగుతున్నావ్...?"

"అబ్బే! ఏంలేదండి.గీతకి పరీక్షరోజులు కదా! సరిగ్గా మీరు వూర్లోలేని సమయంలో..."

"ఓహో! ఏమిటో అనుకున్నాను. నేనుండి మాత్రం చేసేదేముంది రాధా. లేడి డాక్టరు రోజుమార్చిరోజు వచ్చి చూస్తూనే వుందిగా. ఫోన్‌చేస్తే ఐదు నిముషాల్లో వచ్చేస్తుంది. వినివే..రేపో మారు మళ్ళీ ఫోన్‌చేసి చెప్తాను. ఓ.కే...!"

"డాడీ..! కాఫీ...ఏం డాడీ కాఫీ చేసి లేగానే తయారయ్యారు. ఎక్కడికో వెళ్ళేందుకు...?" పలకరించింది, గీత.

"థాంక్యూగీతా ! ఏంలేదమ్మా. అబిడ్స్ వెళ్ళిరావాలి. బయట కార్లో మా డిప్యూటీ మేనేజర్ వెయిట్ చేస్తున్నాడు. గివ్ కాఫీ టు యువర్ మమ్మీ. ఓ.కే...." బయటకు నడిచాడు, మోహనరావ్.

చపాతీలు వత్తుతూన్న తల్లి చెంతకి చేరింది గీత.

"గీతా ! ఏంటా పతికిల బడడం. కుర్చీ మీద కూచో..." కసిరింది అనూరాధ.

"పర్వాలేదులేమ్మా. అమ్మా! నువ్వేం అనుకోనంటే నీకో చిన్న అడ్వైజ్...!" అంది, గీత.

"ఆఁ చెప్పమ్మా చెప్పు! కాలంమారి పోయింది. పెద్దలం మేము మీకు సలహా లివ్వ వలసిందిపోయి—మీ దగ్గరనుంచి పుచ్చుకోవల్సి వచ్చింది" చపాతిని తీసి పెనంమీద వడేస్తూ అంది, అనురాధ.

"మరి డాడీ కాశ్మీరు వెళుతున్నారు కదా! ఏంచక్కా నువ్వు కూడా వెళ్ళకూడదూ. మళ్ళీ ఛాన్స్ వస్తుందా...ఏం!"

"నేనా...! మీ నాన్నగారితోనా!! నీకేమయినా మతి పోయిందా గీతా! నెలలు నిండిన నిన్ను... బాగుందమ్మా. చాలా బాగుంది. గట్టిగా అనకు ఎవరైనా వింటే నవ్విపోతారు..." కాలినచపాతీని తీసి ప్లేట్లో వేసింది రాధ.

"నైన్త్ మంత్ వచ్చి టెన్ డేస్ కదమ్మా అయింది. అంతలోకి నాకేం పురుడు. నువ్వెప్పుడూ ఇంతే! నాన్నగారు నిన్ను సరదాగా రమ్మని పిలిచినా నువ్వెక్కడికీ వెళ్ళవు..." కొంచం కోపంగానే అంది, గీత.

త్రుళ్ళి పడింది అనూరాధ మనస్సు. ఇంతకీ ఆయన తనని కాశ్మీరు రమ్మని మాట వరసకు కూడా అనలేదు. పాపం, ఆయనదేం తప్పులేదు. ఎన్నోసార్లు ఎక్కడెక్కడికో రమ్మని పిలిచారు. తనే ఏదో సాకుచూపి ప్రతిసారి తప్పించుకుంటోంది. సంసారంలో పడ్డాక ఎన్నో ఇబ్బందులు. హైలో పచ్చీసులో వున్న యీనా పిల్లలకి ఏలా అర్థమవుతాయి ఆ ఇబ్బందులు.

"గీతా! నాకు తెల్సు ఎప్పుడు ఎక్కడికి వెళ్ళాలో. నువ్వెళ్ళి ఆ ఫ్రిజ్‌లో వుండే బత్తాయి రసం త్రాగు..." అనూరాధా, బి. ఏ., కటువుగా అనటంతో అక్కడినుంచి కదిలింది కూతురు గీత.

* * *

"హల్లో! ఎస్...ఎస్. బి ఆన్ ది లైన్ ప్లీజ్. మమ్మీ! ఫోన్ కాల్ ఫర్ యు" బి. కాం. చదువుతోన్న అనూరాధ వంశోద్ధారకుడు ప్రభు రిసీవర్ అనూరాధ చేతి కందించాడు.

"హల్లో... అనూరాధా స్పీకింగ్... ఓ నువ్వా విమలా! ఎవరో అనుకున్నాను. ఏంటి కబుర్లు? ఆఁ...ఆఁ... ఎస్... ఎస్. మా వారొక్కరేనోయ్... డోంట్ బి సిల్లీ... నాకెలా తీరుతుందోయ్...ఐ కాంట్ లీవ్ గీతా అలోన్...ఎవరు చెప్పారోయ్ నేను కూడా వెళుతున్నట్లు? ఫంటాస్టిక్...మా వారు చెప్పటం... మీవారు వినడం ... చాలా బాగుంది ... సరేలే ! మీ ఇంటికి ఎనిమిది గంటలకు వస్తాను. ఈజిట్ ఓకే !" రిసీవర్ పెట్టేసి, అలాగే కూచుండి పోయింది, అనూరాధ. వరండాలో కూచుని పేపరు తిరగేస్తున్న గీతకాని, క్రికెట్ బ్యాట్ తీసికొని గేటు దాటిన ప్రభుకాని, ఇంకా ఇల్లు చేరని అనూరాధ ఆఖరు సంతానం సంగీతకాని, ఆ క్షణంలో అనూరాధకి గుర్తు రాలేదు. కాశ్మీరు వెళ్ళే ఉత్సాహంలో మధ్యాహ్నం కాఫీ కూడా సేవించకుండా షాపింగ్ కంటూ బయట పడ్డ భర్త మోహన్‌రావ్ కళ్ళముందు కదలాడాడు.

* * *

"ఇప్పుడు చెప్పు విమలా! మావారేంటి ఫామిలీతో కాశ్మీరు వెళుతున్నట్లు చెప్పడం ఏంటి!?" అనూరాధ ముఖంలో కాసింత ఆందోళన చోటు చేసుకుంది.

"అనవసరంగా కంగారు పడకు అనూ! మిగతా మేనేజింగ్ డైరక్టర్లందరితోపాటూ, మీ వారు కూడా రెండు టికెట్లు రిజర్వు చేయించారట. అదే మాట మావారు నాతో అన్నారు. మరి నువ్వు కూడా వస్తావు కదూ... అంటే ఎగిరి గంతేసి... ఓకే అన్నాను, నువ్వు కూడా వస్తున్నావన్న సంతోషంతో. తీరా నీకు ఫోన్ చేస్తే..."

"కాశ్మీరు ట్రిప్పు ముందుకు వచ్చిందంటూ చెప్పారేతప్ప...నన్ను రమ్మంటూ అడగలేదోయ్ మావారు. మావారు రమ్మని

"పొగ"ను పసిగట్టే "అలారమ్" పరికరం !

నిప్పును మాత్రమేగాదు పచ్చిగా వున్న వంట వాయువును దూరాన గల మంటల నుంచి వెలువడి వచ్చే పొగని కూడా పసిగట్టి గణగణ మని మ్రోగి హెచ్చరించే ఒక బహుళార్థక సాధక స్వయం చలిత గంటని జపాన్‌లో విజ్ఞానవేత్తలు తయారు చేశారు — ఈ పరికరం పుప్ప చోటుకి యిరవై అడుగులకి అవతల "స్మరున" అగ్గిపుల్ల గీసినా సరే యిది పసిగట్టి హెచ్చరిక చేస్తుంది. అదృష్టవశాత్తు ఎండలోను, ట్యూబ్‌లైటు కాంతి లోను యిది మ్రోగదు — కాని "గ్యాస్ స్టవ్" లీకవుతూ వుంటే మాత్రం గోలపెట్టేస్తుంది. సిగరెట్ కాల్చేవారికిప్పుడా యిబ్బందే కాబోలు దీనితో ...

పిలిచినా, నాకెలా తీరుతుందోయ్ ! గీతకి డెలివరీ టైం కదా !"

"ఏం...అయితే ! [illegible] అనూ ! ఆమాటకొస్తే మా పిల్లలకి కూడా ఓ పదిరోజుల్లో పరీక్షలున్నాయ్. అంత మాత్రంచేత నేను బయలుదేరలేదూ ! నేనిదారి దాన్దే !"

"ఏమోబాబూ ! నువ్వింత ధైర్యంగా బయలుదేరుతున్నావ్. నేనయితే పిల్లల్ని వదిలి అలా ఎక్కడికి వెళ్ళను. వెళ్ళలేను." [illegible]గా అంటున్న అనూరాధ కేసి ఒక్కమారు చూసింది, విమల.

"పోన్లే అనూ ! ఎవరి అభిప్రాయాలు వాళ్ళవి. ఎవరి అలవాట్లు వాళ్ళవి. అసలు విషయానికి వద్దాం. మరి నువ్వురాక మీ వారితో కాశ్మీరు వెళ్ళేదెవరంటావ్ !"

మళ్ళీ అనూరాధ ముఖం [illegible]మయింది. తనభర్త తనతో మాటమాత్రం చెప్పకుండా ఎవరితోనో వెళుతున్నాడంటే— అది సహించరాని బాధగావుంది, అనూరాధకి. అనూరాధ ముఖంలో మారుతున్న భావాలని చదువుతూ కూచుంది విమల.

"విమలా ! నువ్విప్పుడలా అడుగుతూంటే నాకు అన్పిస్తోంది మా వారు ఎప్పుడు ఎక్కడికెళ్ళున్నా తనతో రమ్మని

శ్రీ వారి తీరు

వేధించేవారు. నాకయితే, ఈ మధ్య—అదీ గీత పెండ్లయ్యాక ఎక్కడికీ వెళ్ళడానికి కుదరటం లేదుకదా!" తగ్గు స్వరంతో మాట్లాడుతున్న అనూరాధనే చూస్తూ కూచుంది విమల.

"ఇక ఈవిడ ఎక్కడకూ రాదులెమ్మని, విహారినో వెంటేసుకొనివెళ్తున్నట్లున్నారు." అంటూ, కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్న స్నేహితురాల్ని చూచి విమల జాలిపడింది.

"అనవసరంగా ఆందోళనపడకు అనూ! ఒక్కక్షణం స్థిమితంగా ఆలోచించు మీ పెండ్లయి ఇరవై సంవత్సరాలయింది కదా! మీవారు ఎప్పుడైనా ఇలా చేసారా...?"

"లేదు విమలా! అందుకే నాకంత బాధగావుంది. అసలీమధ్య వారు సరిగ్గా మాట్లాడటం కూడాలేదు. నేనంత పట్టించుకోలేదు. ఇప్పుడు నాకు గుర్తొస్తున్నది. ఔన్లే. ముసలిదాన్నయిపోయాను. అమ్మమ్మను కూడా కాబోతున్నాను..." వాపోయింది, అనూరాధ.

"భలేదానివే...! నువ్వు అమ్మమ్మవయితే మీవారు తాతవటంలే! ఆయన మాత్రం నిత్యపెండ్లి కొడుకులాగేవుండిపోయారనుకున్నావా? నీ మీదవిరక్తితో మీ వారలా చేస్తున్నారని నేననుకోను. మోహనరావుగార్ని నేనెరుగనా ఏంటి...? అసలు తప్పంతా నీలోనేవుంది...!!"

విమల ఆరోపణకి నివ్వెరపోయింది అనూరాధ.

"నాలోనా...!!"? కొంచెం కోపంగా అంది అనూరాధ.

"కాకుంటే...ఏంటోయ్ ఇప్పుడు నీ వయస్సెంత...?"

"నా వయస్సా! ఏం...ఎందుకు! ఈ జూన్‌కి 38 వెళ్ళాయి."

"మీ వారు నీకన్న మూడేండ్లు పెద్ద కదూ...!"

"అవును విమలా! నీకేమైన మతి పోయిందా? ఇప్పుడు మా యిద్దరి వయస్సుతో పనేంటి?"

"ఉంది కాబట్టే అడుగుతున్నాను. నలభై సంవత్సరాలు దాటిన మగవాళ్ళెందరో– ఈ కాలంలో– పెండ్లి చేసుకుంటున్నారు..."

"ఓ...సరేలే! ఆడపిల్లలు ముప్ఫై దాటాక వివాహాలు వెలగబెట్టున్నారు." ఈసడింపుగా అంది, అనూరాధ.

"ఏం... దాంట్లో తప్పేముంది. నీలాగ పద్దెనిమిదేండ్లకే పెండ్లిచేసుకుని—ముప్ఫై ఏండ్లకే ముసలమ్మలయిపోవాలా!? చూడు అనూ! నీకున్న వయసుకి ఓ పదేళ్లు ముందే సుకుని నువ్వు ముసలి దానివని అనుకొంటు న్నావ్! కానీ, మీవారు మంచి యవ్వనంలో వున్నారు. ఆ విషయం నీ మట్టి బుర్ర కెపుడయినా తోచిందా ...?"

విమల మాటల్లోని సారాంశాన్ని బుర్ర కెక్కించుకోవటానికి ప్రయత్నిస్తూ కూచుంది అనూరాధ.

"అమా! నే నిలా అంటున్నానని బాధ పడకు. నీకూ నాకూ వయస్సు తేడా ఎంత?" ఓ రెండేళ్లే కదా! నువ్వుమాడు ఎంత ముసలిదానిలా డ్రస్ చేసుకున్నావో?"

"పోన్లే విమలా! నీలా అంత స్మార్ట్‌గా వుండటానికి నాకు తీరికెక్కడిది. అయినా అవసరం ఎక్కడిది?" నిష్ఠూరంగా అంది, అనూరాధ.

"ఆఁ అదే అంటావనుకొన్నాను. ఆ నిర్లిప్తత, ఆ నిర్లక్ష్యము మన నడివయస్సు స్త్రీలను కావహించి మనల్ని ఎందుకూ కొరగాని వాళ్ళని చేస్తున్నది. పెండ్లి అయి పోగనే ఏంతో పెద్దరికాన్ని ఆరోపించుకొని —సంతాన వతులు కాగనే ముసలి వాళ్ల మయిపోతాం. ఏం! భర్తలు దొరికేవరకేనా స్త్రీకి అలంకారము - అంద చందాలు - డైటింగులూ ... వగైరా ... వగైరా ... కట్టుకున్న భర్తకి - చింకి చీరతో తిండి పెట్టి— ఆపైన టిఫిన్ కట్టి ఆఫీసుకు పంపడంతోటే అయిపోయిందా, మన బాధ్యత. భర్తని అనవరతం ఆకర్షిస్తూ, ప్రేమిస్తూ ప్రేమించబడే స్త్రీకి అంతకన్నా కావల్సిందింకేమున్నది..." ఆవేశంగా అంది విమల.

"బాగుంది విమలా! నువ్వనేది. పెండ్లయిన కొత్తల్లోలాగ ఎప్పుడూ చెట్టాపట్టా లేసుకొని తిరగటానికి పిల్లలున్న తలికెలా కుదురుతుంది?" కొంచెం కోపంగా అంది అనూరాధ.

"పిల్లలు! నిజమే కాదనను. పిల్లలకు తల్లిగా మనం చేయవలసింది చాలా వుంది. కాని తల్లి పాత్రతో పాటు మనం భార్య పాత్రని కూడా నిర్వహించాలి కదా! నీ సంగతే తీసుకుందాం. పిల్లలు ముగ్గురు పెద్దవాళ్ళయ్యారు. చిన్నప్పటిలాగు కుదరదు స్వేచ్ఛగా తిరగటానికి. ఇప్పుడేం అడ్డున్నదని నువ్వు మీ వారితో కాశ్మీరు వెళ్ళటం లేదు! నీ శుష్క వాదన కట్టిపెట్టి కాస్త ఆలోచించు. తన భార్య, తనకన్నా పదేళ్లు పెద్దగా కన్పించాలని ఏ మగాడు అనుకోడు. ప్రతి నిత్యం పది మందిలో తిరిగే ఎగ్జిక్యూటివ్ తన స్టేటస్‌కి తగ్గ లెవల్‌లోనే తన భార్య వుండాలని ఆశిస్తాడు. అందులో ఏ మాత్రం తప్పులేదు. తనతో పాటు పార్టీలకి, ఫంక్షన్స్కి తన భార్యను కూడా తీసుకెళ్లాలని, తన భార్యనుచూపి, అన్నిటా తనకి తగ్గ భార్యంటూ కొలీగ్స్ అనుకుంటుంటే విని ఆనందించాలని ఆశ పడ్తాడు. ముడిమిని పులుముకొని, రిజిడిటీ పెంచుకొని, రెస్పాన్స్ లేని తన భార్యలనుండి మగవారు పారిపోతున్నారంటే అందుకు కారణం ఎవరు...? డబ్బు... దర్పం అన్నీ వున్న మధ్య వయస్కులైన మగవారు కొందరు ఫేషనబుల్ సర్కిల్స్‌లో తిరుగుతూ, తమకన్న పదీ— పదైదేండ్లు చిన్నవారైన కన్నె పిల్లలతో, మొదట స్నేహంతో ప్రారంభించి, అఫ్ఫైర్ సాగించి, భార్యాబిడ్డలకు దూరమై పోవటం కళ్లారా చూస్తూనే వున్నాం...

ఐ యామ్ సారీ... చాలా దూరం వెళ్లి పోయాం. డిసీస్ ఆల్ [illegible]ు కన్విన్స్ యు. చదువుకున్న దానివి. చక్కటి దానివి. ఇంత దూరం చెప్పించుకోవాలా...? ఊఁ... గెట్ రెడీ... నువ్వు కూడా మీ వారితో కాశ్మీరు వస్తున్నట్లు చెప్పు..." మారిపోసింది విమల.

"విమలా! ఈ లాస్ట్ మినిట్‌లో ఇదెలా సాధ్యం! అయినా, మావారు నన్ను మాట వరుసకు కూడా రమ్మనలేదే...!" ఆగలేక పోయింది, అనూరాధ.

"అంటేమీవారు ఈముదుసల్ని యింట వుంచి పడుచు పెళ్ళాంతో కాశ్మీర్ వెళుతున్నారా! వాట్ డు యు మీన్...!"


నిగ్రహించుకోలేని అనూరాధ-విమల ఒడిలో తల పెట్టి వెక్కివెక్కి ఏడ్వసాగింది.

"ఛా.. ఫూర్కి అనూ! నేను యధాలాపంగ అన్నదానికే నువ్వింత బాధ పడుతున్నావే, నిజంగా మీవారు ఎవరితోనైనా తిరిగితే నువ్వు సహించగలవా? ఇప్పుడిలా అధైర్యపడిలాభంలేదు లే...! ఎప్పటికేపొద్దు పోయింది. నిన్నింటో డ్రాప్‌చేసివస్తాను," సోఫాలోంచి లేస్తూ అంది, విమల.

* * *

"గీతా...! మీ అమ్మ ఎక్కడికెళ్ళిందమ్మా...!?" అన్నీ సమకూరుస్తూ, అందిస్తూ తన్నంటిపెట్టుక తిరిగే భార్య చెంతలేక పోవటంతో, చచ్చే చిరాగ్గావుంది మోహన్‌రావుకి.

"ఇప్పుడే వస్తానంటూ—విమలా ఆంటీ వాళ్ళింటికెళ్ళింది డాడీ-మమ్మీ ఏం...డాడీ



అణుశక్తి ఉత్పత్తి జపానుకు రెండవ స్థానం

మొన్నటివరకు ప్రపంచంలో అణుశక్తి ఉత్పత్తిలో బ్రిటన్ దేశం రెండవ స్థానం అలంకరించింది. అయితే ఇప్పుడా స్థానం జపాను ఆక్రమించింది. జపానులో ప్రస్తుతం 10 మిలియన్ కిలోవాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేయగల జనరేటర్లు వున్నవి. క్రిందటి సంవత్సరం ఆఖరికి 18 అణుశక్తి జనరేటర్లు వుండేవి. మరి యిప్పుడో నాలుగు అదనంగా చేర్చబడ్డవి. అందుమూలంగా 11 మిలియన్ల కిలోవాట్ల అణుశక్తి ఉత్పత్తి చేయవచ్చునన్న మాట. ప్రపంచం మొత్తంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రథమ స్థానాన్ని పొంది యున్నవి. 1977 సంవత్సరం ఆఖరికి అమెరికా సంయుక్త రాష్ట్రంలో 50 మిలియన్ కిలోవాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేసేవారు. అప్పట్లో బ్రిటనులో 8.8 మిలియన్ల కిలోవాట్ల ఉత్పత్తి అయ్యేది. సోవియట్ యూనియనులో 8.2 మిలియను కిలోవాట్ల అణుశక్తి పశ్చిమ జర్మనీలో 7.3 మిలియన్ల కిలోవాట్స్ ఉత్పత్తి అవుతున్నది.

జపానులో 1985 నాటికి 29 జనరేటర్ల మొత్తం 21,891,000 కిలోవాట్ల అణుశక్తిని ఉత్పత్తి చేయడానికి ఎనర్జీ రిసెర్చ్ కౌన్సిలు వారు ఒక పథకాన్ని రూపొందించారు. ★

మీ కేమన్నాహావాలా...?" గీతకి కష్టంగా వుంది వాళ్ళమ్మ ప్రవర్తన. నాన్నతో కాశ్మీరు కల్సివెళ్ళకుండేమానే. కనీసం వెళ్ళేటప్పుడైన తను యింట్లో లేకపోతే ఎలా...?

"ఓ...డామిట్! నాకున్నాయిట్క్ టైం అవుతోంది. ఒరే ప్రభూ...! మమ్మీ— విమలగారింట్లో వుండట...కాస్త ఫోన్ చేసి చెప్పు—నే వెళ్తున్నానని." కోపంగా అన్నాడు మోహనరావు.

ఫోన్ చేసి మాట్లాడిన ప్రభు, "డాడీ! అమ్మకి ఇంటికొచ్చేందుకు టైము లేదట. విలుంచే డైరక్ట్‌గా బేగంపేట ఏరోడ్రోంకే వస్తానని చెప్పింది...!" అన్నాడు.

భార్య నిర్లక్ష్యానికి ఒళ్ళు మండిపోయింది మోహనరావుకి. రాత్రి అలాగే చేసింది. గీతకి నలతగా వుందంటూ / పిల్లల రూము లోనే పడుకుంది. తనకే అంత పట్టనప్పుడు నాకు మాత్రం నేమొచ్చింది. గబగబా లేచి మాటువేసుకొని గేటు కేసి నడిచాడు మోహనరావ్. డ్రైవరు రెడీగా వున్నాడు కారు డోర్ తెరిచి పట్టుకొని.

"గీతా! ప్రభూ! వెళ్ళొస్తాను. సంగీతా! టై. మమ్మీ వచ్చాక చెప్పండి..." అంటూ కారెక్కాడు, మోహనరావ్!

"డాడీ! నా కామిక్స్" అంది, సంగీత కారు వెంబడి పరుగెత్తుతూ.

"అలాగే... అలాగే..." అంటూ చెయ్యి వూపాడు, మోహనరావు.

ఢిల్లీ వెళ్ళే ఫ్లయిట్ 7-30 కి. ప్లేన్ టేకాఫ్‌కి ఇంకో అరగంటుంది. అందరూ వస్తున్నారు. "అరవింద వచ్చిందో లేదో... చిన్న ఆఫీసులో కాస్త తొందరగానే రమ్మని

శ్రీవారి తీరు

చెప్పానే...!" ఆలోచిస్తూ అటూ — ఇటూ చూశాడు మోహనరావు. దూరంగా బుక్ స్టాల్ దగ్గర నిలబడి ఏదో నవల తిప్పుతూంది అరవింద. ఆవిడ కేసి నడిచాడు మోహనరావు.

"అరే విమలా మూర్తిగారూ...! ఏస్... ఏస్... మిసెస్ కూడా వస్తున్నట్లు మూర్తి చెప్పాడు. తనే మరచి పోయాడు. విమల గారి ప్రక్క స్లిమ్‌గా స్టైల్‌గా వున్న సుందరాంగి ఎవరబ్బా...!" ఇంకాస్త దగ్గరికి వచ్చాక వులిక్కి పడ్డాడు మోహనరావు. అందంగా, హుందాగా డ్రెస్సయి అరవిందతో మాట్లాడుతున్నది— అమ్మ— తన భార్య అనూరాధ. చక్కటి చిరునవ్వు ముఖంలో చిందులేస్తోంది. ఎప్పుడూ నడినెత్తికి చుట్టుకునే ముడిస్థానే, బాండ్ వేసి వదిలేసిన జుట్టు అందంగా ఎగురుతూంది. రంగు వెలిసి, నలిగిన చీర స్థానే ప్రింటెడ్ షిఫాన్ చీర వంటిమీద రెపరెప లాడుతూంది. భార్యనే తదేకంగా చూస్తూ మాటలు రానివాడే అయ్యాడు మోహనరావు. చక్కటి రంగుతో ఒడ్డూ—పొడుగుతో స్లిమ్‌గా వున్న అనూరాధ ముందు, పొట్టిగా బొద్దుగా వున్న అరవింద వెలవెలా పోతూంది.

ముందుగా విమలే పల్కరించింది.

"ఏంటండోయ్ మోహనరావు గారూ! అలా తెల్లబోయి నిలబడ్డారు. మీ భార్యే నండి బాబూ! ఇంట్రడ్యూస్ చెయ్యమంటారా?" కొంటెగా అడుగుతున్న విమలకేసి చూసి చిన్నగా నవ్వింది అనూరాధ.

ఆ నవ్వటంలో కూడా ఏదో క్రొత్తదనం కన్పించింది మోహనరావుకు. భార్య అనూరాధని, పి. ఏ అరవిందని ప్రక్క ప్రక్కనే చూస్తుంటే గబరాగ కూడా వుంది. ఎవ్వరూ లేకుండా తనూ అనూ మాత్రమే వుంటే బాగుండునని పిస్తోంది. అనర్థ ప్రయాణమే మానుకొని అనూని వెంటపెట్టుకుని ఇంటికెళ్తేనో ...!

"మీ రేమీ అనుకోనంటే ఓ చిన్న రిక్వెస్టు సార్!"— అరవింద. ఏమిటన్నట్టు చూశాడు మోహనరావు, అరవింద కేసి.

'నేను టిక్కెట్ కాన్సెల్ చేసుకుంటున్నాను!'

"హౌ ఈజిట్ పాజిబుల్...అట్ దిస్ లాస్ట్ మినిట్...?"

"క్వయిట్ పాజిబుల్ సర్. ఆ టికెట్ మీద అసలైన మిసెస్ మోహనరావుగారు వెళతారు. నో ప్రాబ్లం...!" అరవింద, అనూరాధ కేసి చూసింది.

"యస్." అన్నట్టు భర్త కేసి నవ్వింది, అనూరాధ.

"మరి పిల్లలు" అన్నాడు మోహనరావు.

"నాకు తెలుసు. పిల్లలేమి అయిపోరు ఈ నాలుగు రోజుల్లో. ఇప్పుడే గీతకి ఫోన్ చేసి చెప్పాను." తన చెవులను తానే నమ్మలేక పోయాడు, మోహనరావు.

ఫార్మాలిటీస్ పూర్తిగావించుకొని ప్లేను కేసి జంటగా నడుస్తున్న మోహన్‌రావ్— అనూరాధలను చూచి, చిలిపిగా నవ్వుకొని, విమల తన భర్త దగ్గరికి నడిచింది.

"అనూ, యు ఆర్ సింప్లీ స్మాషింగ్" పైపైకి ఎగసి పోతున్న విమానంలో పక్కనే కూర్చున్న పరువంపు భార్య చెవిలో గుసగుసలు పోయాడు, మోహనరావు.

అనూరాధ అంతరంగం ఆనందంతో పరవళ్ళు త్రొక్కుతూంది.

సీరియల్

రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

(గత సంచిక తరువాయి)

ఆ రోజు రావుగారు కూతుర్నీ-అల్లుణ్ణీ వెంటబెట్టుకుని తీసికెళ్ళి తన బిజినెస్ వ్యవహారాలన్నీ చూపించారు.

ఆయనకి రెండుమూడు 'ఫ్యాక్టరీలు' స్వంతంగావున్నాయి. ఇంకా కొన్నిటిలో షేర్లున్నాయి! అవన్నీ రకరకాలకిచెందినవి!

అవన్నీ తండ్రి చూపిస్తూవుంటే.ఇందిరే ఆశ్చర్యపోయింది! ఏన్నడూ తను ఆస్తిపాస్తుల వివరాలు తరచిచూడలేదు, ఇందిర!

అన్నీ వివరంగా చూపించారు రావుగారు. ఒకటి 'రోలింగ్ షట్టర్స్' ఫ్యాక్టరీ, ఇంకొకటి 'బాటరీలు'తయారుచేసేఫ్యాక్టరీ, మరొకటి స్టీల్ రోలింగ్ మిల్.

ఆనంద్ కుతూహలంగాచూశాడు అన్నీ!

ఆ తరువాత ఆయన ఆఫీసులో ఎయిర్ కండిషన్డు రూములో కూచున్నారు ముగ్గురూను.

కాఫీ-బిస్కెట్లు తెప్పించారు రావుగారు. కాలం గడిచింది.

మెల్లి గా మొదలు పెట్టారు రావుగారు, అల్లుడితో "నాయనా ఆనంద్. మీకో విషయం వింతగా వుండవచ్చు. అదే . అదే, ఇందిరమీద నేనుచూపిస్తున్న వెర్రి అభిమానం! దానికో కారణంవుంది, అదేమిటో తెలుసా ?......"

ఆపి ఆప్యాయంగా కూతురి వంకోసారి చూశారు. ఆయన కళ్ళల్లో నీళ్ళు కదలాడాయి! అవి అద్దుకుంటూ మళ్ళీ మొదలెట్టారు...

"సాధారణంగా ప్రతి తండ్రికీ తన కూతురిమీద అభిమానం వుంటుంది. కానీ నాది మరీ ఎక్కువగా విచిత్రంగావుంటుంది చూసేవారికి. కదూ ? అది మీక్కూడా అప్పుడప్పుడూ ఇబ్బందిని కలిగిస్తోంది కదూ ?......"

ఆనంద్ తడబడ్డాడు.

"అబ్బె, బ్బె-అదేం లేదే..."

నవ్వారు రావుగారు!

"నేను వర్ణాంతర వివాహం చేసుకున్నాను. అందరినీ కాదని! దాంతో నా వాళ్ళంతా నాకు దూరమయ్యారు అయినా అప్పట్లో నేను దేనికీ లెక్క చెయ్యలేదు. ఎందుకంటే నా భార్య అన్నింటా నాకు అనుకూలంగా అండగా వుండేది. ఆవిడ వున్నన్నాళ్ళూ నాకేలోటూ లేదు. కానీ... కానీ... ఆవిడ కూడా పోయాక నేను... నేను... ఒంటరినై పోయాను. నా జీవితం అంధకారమై పోయింది. ఆ పరిస్థితుల్లో దిక్కు తోచక కొట్టు మిట్టాడాను కొన్నాళ్ళు! అప్పుడు నా జీవితానికో ఆశ-ఆలంబన తానే అయి ఇందిర నిల్చింది. దాని ఆట పాటల్లో నా దుఃఖాన్ని మర్చిపోవడానికి ప్రయత్నించేవాణ్ణి! నా ఆశలూ, ప్రాణాలూ ఆశయాలూ అన్నీ ఇందిరే అయింది! నాకు జీవితంలో వున్న ఏకైక ఆత్మ బంధువు ఇందిరే నాయనా!?

వయసు ముదురు తున్నకొద్దీ- ఒంట్లో ఓపిక సన్నగిల్లుతున్నకొద్దీ — నా అన్న వాళ్ళు కావాలనే కాంక్ష ఎక్కువవుతూ వుంటుంది మానవుడిలో. ఎంత డబ్బున్నా ఆస్తివున్నా ఆ ఆర్తిని మాత్రం తీర్చలేవు.

మనమంటే తపించిపోయే వ్యక్తి- మనమంటే అభిమానం చూపించే వ్యక్తి- కావాలని అనిపిస్తూనే వుంటుంది ఎప్పుడూ గూడా! మనకోసం ఒక కన్నీటిబొట్టు రాల్చే మనిషి కావాలనీ- దగ్గరుండాలనీ- మనసు కోరుకుంటూ వుంటుంది!

నా భార్యపోయినా, ఇటూ, అటూ ఎవరూ లేక ఒంటరిగానే వున్నా, ఈ మాత్రంగా నేను బతకగలుగుతున్నానంటే దానికికారణం ఇందిరే బాబూ! ఇందిరంటే నాకందుకే ప్రాణం!"

ఆనంద్ కూడా ఆ మాటలకిచలించాడు!

ఇందిరకి ఆపుకోలేని దుఃఖం వచ్చింది!

"నా ఈ ఆస్తంతా మీదే! నాకు కొడుకైనా కూతురైనా ఇందిరే. నాతరవాత ఇవన్నీ ..ఇవన్నీ, చూసుకోవాల్సింది మీరే! దీనిమీద మీకో అయిడియా అంటూ వుండాలని అంతా చూపించాను...."

ఆపారు మళ్ళీ కొంచెం తటపటాయిస్తూ. "మీరు ఏమీ అనుకోకపోతే ఒక కోరిక, కాదు, ప్రార్థన..."

వింతగా చూశాడు ఆనంద్.

"మీరు...మీ ఇష్టమొచ్చినన్నేళ్ళు

జరిగిన కథ 4: లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు ఇచ్చుటకు ఆమె అత్తమామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కల్గిస్తుంది. హనుమంతరావు గారు ఇందిరకి వేరే సంబంధాలు చూస్తుంటారు అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకుఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు.



అమెరికాలోవుండండి ..కానీ, కానీ, ఎప్పటికైనా ఇండియావచ్చి ఇక్కడే.. సెటిల్ అవుతే బావుంటుంది. అక్కడ మాత్రం మీరు సెటిల్ కావద్దు, బాబూ, నాకూతుర్ని, నేను అసలు చూడకుండా వుండలేను. నా చివరిరోజులు దాని దగ్గరే.. వెళ్ళి పోవాలని... నా ఆత్రుత మీరు అర్థం చేసుకుంటా రనుకుంటాను..." గొంతు గద్గదికమైంది ఆయనకి.

"ఐనో, ఐనో ...అబ్బే... అసలు నాకా ఉద్దేశ్యమే లేదండీ ..ఎప్పటికైనా ఇండియా వచ్చేవాళ్లమే! మా అమ్మా-నాన్నలకి గూడా నేనూ ఒక్కణ్ణే కదా? వాళ్లని కూడా ఓల్డేజిలో చూసుకోవల్సిన బాధ్యత నాదే కదా?" లేచాడు ఆనంద్.

సంతృప్తిగా నిట్టూర్చారు రావుగారు. ఆయన మనసులో మాటలు అల్లుడికి చెప్పాక ఆయన మనసు తేలికైంది. కానీ- ఇందిర కెందుకో ఆనంద్ అంత తొందరగా లేచి వెళ్ళిపోవడం నచ్చలేదు. ఇంకా కొన్ని ఆత్మీయంగా తన తండ్రితో మాట్లాడి వుండవల్సింది అనిపించింది! కానీ మౌనంగా వుండిపోయింది తను మాత్రం!

8

నెలరోజులు గడిచాయి. ఇందిరతో బాటు తమ స్వంతవూరికి బయల్దేరాడు ఆనంద్. ఆనంద్ ఇండియాలో వున్న కాలంలో సగం ఇక్కడా సగం అక్కడా వుండాలని ముందే నిర్ణయమైంది. ఇందిర కోరిక మీద మొదట ఇక్కడే వున్నారు. సారె చీరలతో కూతుర్ని అత్తవారింటికి పంపడానికి అన్నీ ఆయత్తపరిచారు రావుగారు. ఇంటెడు సామానూ అమర్చారు.

స్టీలు, వెండి, బంగారు వస్తువులు

ఆంధ్రసచిత్రవారపత్రిక

1978 దీపావళి కథల పోటీ

మొత్తం రు. 5000ల బహుమతులు

ఈసారికూడా దీపావళికి కథానికల పోటీ పెడుతున్నాము.... పోయినేడాదిలాగే యీ ఏడు కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఐదు కథలను ఆంధ్ర సచిత్ర వారపత్రిక దీపావళి సంచికలో ఆతరువాతి సంచికలో వేస్తాము. అటు తరువాత పాఠకుల బ్యాలట్ నిర్వహిస్తాము.

ముగింపు తేదీ **16-9-78** శనివారం

పోటీలో ఎన్నికైన ఐదు కథలకు ఒక్కొక్కదానికి రు. **600** లు చొప్పున బహుమతులు యిస్తాము. అటు తరువాత బ్యాలట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన మూడు కథలకు రు. **600**, రు. **500**, రు. **400** ల వంతున అదనపు బహుమతులు యివ్వడమే గాక మిగిలిన రెండు కథలకు రు. **250** ల చొప్పున కన్సొలేషన్ బహుమతులు అందజేస్తాము.

* "కథానిక" ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నాలుగు పేజీలు మించకుండా వుండాలి. 12 అరఠావులు దాటకుండా వ్రాస్తే చాలు. నిడివి ఎక్కువ అయిన కథలకు బహుమతి రాగల అవకాశాలు చాలా తక్కువ అని గమనించాలి.
* కథావస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించి వుండాలి.
* అనువాదం, అనుసరణ, అనుకరణ, కాపీకథలు పంపకూడదు. ప్రసారమైన, ప్రచురణఅయిన లేదా ఇతర పత్రికలకు పంపబడి పరిశీలనలో వున్న కథలు అసలే పంపకూడదు.
* పై అంశాల మేరకు హామీపత్రం ప్రతికథతో పాటు విధిగా వుండితీరాలి. కలంపేరు వాడినా అసలుపేరు, యింటిపేరు సహా పూర్తిగావిడిగా స్పష్టంగా పూర్తి చిరునామాతోపాటు అందిన కథలనే పరిశీలించ వీలవుతుంది.
* కథలతోపాటు రచయితల పేర్లు పడవు. బ్యాలట్ తరువాత వారి పరిచయంతోనే వేస్తాము.
* రచనలపై పేచీలువస్తే రచయితలే బాధ్యత వహించవలసి వుంటుంది.
* పోటీలో నెగ్గిన కథల రచయితలు తమఫొటో, జీవిత విశేషాలు మొదలైనవాటిని పంపి ప్రచురణకు అంగీకరించాలి.
* ముగింపు తేదీ దాటినతరువాత అందిన కథలను మామూలు ప్రచురణకు వీలువెంబడి పరిశీలిస్తాము. పోటీకి పంపిన కథలను ఎట్టి పరిస్థితులలోను త్రిప్పి పంపలేము.

సం॥

రాగద్వేషాలు

ఎన్నో! సోఫాసెట్, గాడ్రేజి కబర్డు, గాస్ స్టవ్, ఫ్రిజ్, మంచాలు, ఫోమ్‌పరుపులు, ఫాన్లు, ఎన్నెన్నో వస్తువులు...

అల్లుడికి అయిదారు సూట్లు, ఉంగరాలు, వాచీ కూతురికి పట్టుచీరెలు, నైలెక్సు చీరలు.. ఎన్నో లెక్కలేదు. రేడియో-ట్రాన్సిస్టర్, రికార్డుప్లేయర్, టేప్ రికార్డర్, అడిగినవీ, అడగనివీ, అన్నీకానుకలే! అన్నిటనీ తీసికెళ్ళలేక, కొన్ని తరువాత తీసికెళ్తామన్నారు వాళ్ళు! అల్లుడికి ఇంకా ఏవేవో ఇవ్వాలని అనుకున్నారు రావుగారు. కానీ, ఆనందే వద్దన్నాడు.

పారిస్ నించి తిరిగివచ్చాక, ఏమిచ్చినా తీసుకుంటానన్నాడు. ఇన్ని వస్తువులతో మహాలక్ష్మిలా అడుగుపెట్టిన కోడల్నిచూసి మురిసిపోయారు అత్తమామలు! రావుగారు కూడా వాళ్ళతోవచ్చి, రెండురోజులుండి వదలలేక వదిలి వెళ్ళారు కూతుర్ని!

ఇందిరకి అత్తగారిలు కన్నవారిల్లులాగానే వుంది. అత్తగారు, కన్నతల్లిలాగానే ఆదరించింది. మామగారు ఆప్యాయంగా మాట్లాడేవారు కోడలితో! అత్తగారు జడ దగ్గర్నించీ, తలంటి దగ్గర్నించీ అంతా ఆవిడే చేసేది ఇందిరకి.

ఇందిరకూడా తెలియని పనులు నేర్చుకుంటూ వచ్చిన పనులు అందుకుంటూ అత్తగారికి సహాయం వుంటోంది

అత్తగారింట్లో ఉన్నన్నాళ్ళూ పట్టు చీరలే కట్టేంది కాళ్ళకి పసుపు- కుంకుమ బొట్టు జడ చక్కగా అల్లుకుని తలనిండా పూలు పెట్టుకునేది కళ్ళకి కాటుక- చేతులనిండా గాజుల - కళకళలాడుతూ కన్నుల పండుగగా వుండేది అత్తమామలకి. పూజా పునస్కారాలన్నీ నేర్చుకుంది అత్తగారితో గుడికి వెళ్ళేది.

తెలుగు దేశంలో వుండడం ఆమెకి కొత్తగా వింతగా వుంది. చాలా ఆనందంగా వుండేది ఎటు వెళ్ళినా తెలుగు మాట్లాడే వాళ్ళే! గుడిలో, బజార్లో, షాపుల్లో ఎక్కడ చూసినా తెలుగు భాషే తియ్యగా వినబడుతోంది. తండ్రితో అంతకు ముందు తెలుగు దేశంలోని తీర్థయాత్రలకు వెళ్ళినా అంతగా గమనించలేదామె! కలకత్తాలో ఎక్కడా తెలుగు వినబడేది కాదు. అంతా బెంగాలి— లేకపోతే హిందీ— అదీ లేకపోతే ఇంగ్లీషు! ఇంట్లో మాత్రమే తెలుగు వినబడేది. ఇక్కడ ఎక్కడ చూసినా తెలుగే- చిన్నా- పెద్దా- బీదా- బిక్కీ- అంతా తెలుగే! వినసొంపుగా వుంటోంది. వింటుంటే ఏదో పరవశత్వం కలుగుతోంది! తెలుగుదనంలోని తీయదనం మనసార అనుభవిస్తోంది ఇందిర!

ఆ పల్లెటూరు వాతావరణం బాగా నచ్చింది ఇందిరకి. ఆడవాళ్ళు వరసలు పెట్టి పలకరించుకోవడాలు, ఒకరింట్లో అవసరానికి ఇంకో ఇంటి వాళ్ళు సహాయపడటం ఇందిరని అమితంగా ఆకర్షించింది. పెద్ద పెద్ద సిటీలో అటుపక్క ఇంట్లో ఏం జరిగినా, ఇటుపక్క వాళ్ళకి పట్టదు. ఎవరి జీవితం వారిది ఇక్కడ పిండి కొట్టుకోవడం, పసుపు దంపుకోవడం, కారం కొట్టడం, అప్పడాలు — వడియాలు పెట్టుకోవడం, అరిసెలు, కజ్జికాయలు, మినపసున్ని చెయ్యడం అన్నిటికీ అందరూ చేర్తారు! అన్నీ వింతగానే వున్నాయి ఇందిరకి. ఇంతింత కళ్ళు చేసుకుని అన్నిటినీ కుతూహలంతో చూస్తుండేది.

పూలజడలు వేసుకోవడం, గచ్చకాయలాటలు, చింతగింజలాడడం, తొక్కుడుబిళ్ళా ఆడడం, వేలంతా పేడతో అలకడం, పిడకలు చెయ్యడం, ముగ్గులు రకరకాలుగా వెయ్యడం, గొబ్బెమ్మలు పెట్టుకోవడం దానికి పేరంటాలు అన్నీ నచ్చాయి ఇందిరకి చుట్టు పక్కల ఆడపిల్లలతో స్నేహం కలిపేసింది ఇందిర.

ఇంత అందమైన పల్లెవాసపు పిల్లతో స్నేహం వాళ్ళకెంతో ఆనందంగా ఆహ్లాదకరంగా వుంది! వాళ్ళ ఆటపాటలన్నీ తనూ నేర్చుకుంది ఇందిర!

"చిదిమి దీపం పెట్టేటట్లుందమ్మా నీ కోడలు పార్వతమ్మా..."

"ఈ సామానంతా నీ కోడలు పట్టుకొచ్చిందేనా—? ఇల్లు చాలడం లేదే..."

"దీన్నేమంటారు? ఇదేమిటి? ఇది మనం మాట్లాడితే మళ్ళీ మాట్లాడుతుందిటగా—?"

"ఈ కుర్చీలు ఎంత మెత్తగావున్నాయో ఇది మంచంగా కూడా ఉపయోగపడుతుందిటగా—?"

"ఎట్లాగయినా పార్వతమ్మ అదృష్టవంతురాలు!" అని చుట్టుపక్కల ఆడవాళ్ళు పొగుడుతుంటే— ఇందిర తెచ్చిన సామాన్లన్నీ

పట్టి పట్టి చూస్తుంటే మెచ్చుకుంటుంటే ఆనంద్ తల్లి పార్వతమ్మ తెగ మురిసిపోయింది. ఆవిడ కూడా తన కోడలి గుణగణాలు వర్ణిస్తూ, విద్యాంగుడి గొప్పదనాన్ని మెచ్చుకుంటూ మాట్లాడేది వాళతో!

కోడల్ని మెచ్చుకుంటున్న అత్తగార్ని చూసి అంతా ఆశ్చర్యపోయారు. కొందరు ఈర్ష్య చెందారు కూడా! ఆ ఈర్ష్యని పట్టలేకనేమో ఒకావిడ అంది— "సయవరమ్మా— నీ కొడుకు అన్నేళ్ళుండి అమెరికాలో వున్నా మనదేశపు పిల్లనే మీరుకుదిర్చిన పిల్లనే చేసుకున్నాడు. తల్లి—తండ్రి అంటే మన్నన చూపుతున్నాడు. అదుగో చూడ లేదూ— ఆ అవధాని గారబ్బాయి? ఇంగ్లండు వెళ్ళి సంవత్సరం లోపే దొరసానిని కట్టుకొచ్చాట్ట! అది చూడలేకే ఆవిడ మంచమెక్కి కన్ను మూసిందిట కూడా!"

ఈ మాటలవి ఉలిక్కిపడ్డది ఇందిర! ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపింది. తన మనసులోని ఆందోళనేమిటో తనకే అర్థం కాలేదు.

ఆనంద్ ఆమె ముభావానికి కారణం ఎన్ని విధాలుగా అడిగినా చెప్పలేక పోయింది ఇందిర!

తండ్రి గుర్తుకి వచ్చి ఆ విధంగా వుందేమోననుకున్నాడు ఆనంద్.

"బస్తీ దొరసానికి పల్లె జీవితం విసుగొస్తోందా?" అన్నాడు

చురుగ్గా చూసింది ఇందిర

"లేదు ఇందూ ఊరికే అన్నాను. పద అట్లా షికారు వెళ్దాం" అన్నాడు.

"అసలు సంగతి మీకే విసుగ్గా వుంది కదూ?" రెడీ అయి వస్తూ అంది ఇందిర.

నిజంగానే ఆనంద్‌కి విసుగనిపిస్తోంది ఈ జీవితం! ఇందిర పగలు అసలు తన ఛాయలకే రాదు. ఇంకా కలకత్తాలోనే నయం. నయమేమిటి అక్కడే బావుంది! ఇక్కడ ఎవరో ఒకరు అమ్మలక్కలు వుంటూనే వుంటారు.

రోజూ కొత్త కోడల్ని చూడాలంటూ ఎవరో ఒకరు వస్తూనే వుంటారు. వచ్చిన వాళ్ళు ఒక పట్టాన కదలరు.

"ఏమిటింకా ఆలోచన వెళదాం పదండి" ఇందిరంది.

మౌనంగా నడుచుకుంటూ వెళ్ళారు.

చూడముచ్చటగా వుంది వాళ్ళ జంట. కొంతమంది వింతగా చూశారు.

పల్లెటూళ్ళలో భార్యాభర్తలు కలిసి షికారు వెళ్ళడం అరుదు. వెళ్ళే పెళ్ళిళ్ళకో, మరేదానికో కలిసి వెళ్తారు. పచ్చని చేలు కళ్ళకి ముచ్చట గొలుపుతున్నాయి. పైరగాలి చల్లగా, సేదదీరుస్తోంది. పంటకాలువ స్వచ్ఛంగావుంది. పక్షులు ఆకాశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. కాలువ పక్కన కూర్చున్నారు ఇద్దరూ.

"ఇందూ..." మెల్లిగా పిల్చాడు ఆనంద్ కాసేపయ్యాక, ఇందిర చెయ్యి తన చేతిలోకి తీసుకుంటూ!"

"ఊఁ..."

"నిన్ను వదిలి ఎట్లా వుండడం?"

ఉలిక్కి పడ్డది ఇందిర.

నదిమీద తేలియాడే నాలుగంతస్తుల హోటేలు!

ఈజిప్టులో నైలునది వుంది. దానిమీద 'నహాబుదర్యా'లో వుండే ఒక "హొటేలు"ను నిర్మించాలన్నుద్దేశం కలిగింది ఈజిప్టు పాలకులకు— జపాన్ దేశంలో వున్న ఒక అధునాతనమైన 'కంపెనీ' వారికి యీ బాధ్యతను అప్పగించారు — నీటిమీద తేలియాడుతున్నట్లు కనపడే యీ హొటేలు పూర్తైతే అందులో చాలాఅధునాతనమైన సౌకర్యాలుగల 64 గదులు వుంటాయి. మొత్తం నాలుగు అంతస్తులుంటాయి. దీని వైశాల్యం మొత్తంమీద 594 చ. మీ. లు వుంటుంది.

"ఇంకో పదిహేనురోజుల్లో నేనువెళ్ళాలి. ఆ ఊహకే నాకు చాలాబాధగావుంది. నిన్ను చూడనిదే ఎట్లా వుండగలను? అసలు నేను జీవించలేను.."

ఆ మాటకే ఇందిర కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"ఛ, అదేం మాట," అందిచటుక్కున. తన కన్నీళ్ళతడి కళ్ళపడకుండా వుండాలని కళ్ళుదించుకుంది.

ఇందిరకింకా పాస్ పోర్టురాలేదు.

రాగం, గీతం లాగా అల్లుకుపోయిన తమ అనురాగం, వియోగాన్ని సహించగలదా?

పూవు— తావి లాంటి తమ ప్రేమలత— వియోగాన్ని భరించగలదా? పాలు నీళ్ళలాగా కలిసిపోయిన తమ రెండు హృదయాలూ— విడివిడిగా ఎట్లావుండగలవు? తాత్కాలికమే అయినావియోగంసహించలేనిది. అందులోనూ నూతన దంపతులకి!

"మీరింకా కొన్నాళ్ళు వుండడానికి వీలు లేదా? నాకుపాస్‌పోర్టువచ్చేదాకా వుంటే— ఇద్దరం కలిసే వెళ్ళొచ్చు—" అంది ఇందిర ఆశగా అతడికేసే చూస్తూ!

"అదిఉద్యోగం ఇందూ... అయినా నీకు పాస్‌పోర్ట్ ఎప్పుడొస్తుందో ఏమో...? మనకి ఒక అయిడియా లేదు గదా?"

'నిజమే—' అంది ఇందిర.

"మా నాన్నతో చెప్పి తొందరగా తెప్పించే ఉపాయం ఆలోచిద్దాం—" ఈ మాట నాలుక చివరివరకూ వచ్చిందిఇందిరకి కానీ ఎందుకనో అనలేదా మాట! ఏదో వెలితిగా ఉందామెకి! మాటలు సాగలేదు.

"వెళ్దామా—" అన్నాడు ఆనంద్— ఆమెకి చెయ్యందిస్తూ!

లేచింది ఇందిర.

ఇంటి దారి పట్టారు.

దారి ఎవరి ఆలోచనలతో వారున్నారు.

చివరికి ఆనందే అన్నాడు— "చూడు— ఇందూ! జరగబోయేదాన్ని తల్చుకుని మనసు పాడుచేసుకోకు. ఎప్పటికైనా మనం కలిసి వుండే వాళ్ళమేగాని శాశ్వతంగా నువ్వా ఇక్కడుండబోవు. నేనూ పారిస్‌లోనే వుండబోను. మీ నాన్నగారు తల్చుకుంటే క్షణాల్లో తెప్పించలేరూ పాస్‌పోర్టు?"

ఇందిరేం మాట్లాడలేదు.

* * *

తెల్లవారింది. ఆరోజు శనివారం ఆకాశమంతా మేఘావృతమై వుంది సూర్యుడు మేఘాలకి భయపడినట్లు మేఘాల చాటు నించి బయటికి రావడంలేదు. ఇంట్లో అంతా చీకటిగా వుంది పగటి పూట గూడా దీపాలు వెలిగించు కోవాల్సి వస్తోంది.

"వానొచ్చేటట్లు వుంది!" ఎవరికి వారు అనుకుంటున్నారు ఇంట్లో.

వాతావరణం ఎట్లావున్నా జరగవలసిన పనులు ఆగవుగా? దాలిగుంటలో నిప్పెయ్యడం, పాలు పితకడం, మజ్జిగ



ధర్మ పథం

బులుసు వేంకట రమణయ్య

కాలం మారినా...

"ఇది కలికాలం. కాలం మారుతున్నకొద్దీ ధర్మం నశించి అన్యాయం, అధర్మం పెరుగుతున్నాయి" అని చాలామంది అంటూ ఉంటారు. "ఇది కాలమహిమ" అని అధర్మాన్నీ, అన్యాయాన్నీ కాలానికే అంటగడతారు. కాని, కాలం యెప్పుడూ ఒక్కలాగే ఉంది మార్పు కలిగినది మానవుల్లోనే! ధర్మం తప్పి అధర్మ మార్గంలోకి, న్యాయంతప్పి అన్యాయ మార్గంలోకి మానవుడే నడుస్తున్నాడు. కాని, దీనిని వారు ఒప్పుకోరు, "జనం న్యాయంగానే ప్రవర్తించాలనుకున్నా పరిస్థితులు అడ్డగింటున్నాయి. కాలం ప్రతికూలంగా ఉంటున్నది" అని సమర్థిస్తారు. ఇలాఅనడంవల్ల ఏమాత్రమూ ప్రయోజనంలేదు. కాలాన్నీ, పరిస్థితులను నిందించకుండా ఉత్తమ మార్గాన ప్రవర్తించడానికి ప్రయత్నించడం మన ధర్మం.

సూర్యాస్తమయం కాగానే చీకటి అలముకుంటుంది. ఏవస్తువూ మన కన్నులకు కనబడదు. ఏదీ కనబడలేదుగదా! అని మనం కాళ్ళుముడుచుకుని ఒక మూల కూర్చోలేము వెంటనే నిద్రపోము. చీకటి పడగానే దీపం వెలిగించుకుని మన పనులను మనం చేసుకుంటూనే ఉన్నాం. ఆ దీపపు వెలుగులో ఏ పనినీ మానివెయ్యలేదు. గాఢాంధకారంవ్యాపించివున్నా మినుకుమినుకుమంటున్న దీపం చేతిలోపట్టుకుని మైళ్ళ కొద్దీ దూరం ప్రయాణం చెయ్యడంలేదా? అయ్యో! అంధకారబంధురంగా ఉన్నదని నిస్పృహచెంది మన ప్రయాణాన్ని మానుకోలేదే! మనం మన పనులను అన్నిటినీ చేసుకుంటున్నట్లే ధర్మవిషయంలోనూ నడచుకోవచ్చు చీకటి మన పనులకు అడ్డురాని విధంగా కాలంగాని, పరిస్థితులుగాని మన ధర్మప్రవర్తనకు అడ్డురావు. ఇప్పుడున్నూ మహాశక్తి సంపన్నులూ, పరోపకారం కోసం స్వార్థం త్యాగంచేసే ఆదర్శపురుషులూ ఉండనే ఉన్నారు. సదుపదేశం చేసేయోగులూ ఉన్నారు. ఈ కాలంలోకూడా దైవభక్తికి కొరతలేదు. మనం కాలాన్ని అడ్డుపెట్టుకుని, ఏదో సాకు చెప్పి, మనమేధాశక్తిని సరియైనమార్గంలో ఉపయోగించకుండా కాలప్రవాహంలో కొట్టుకొని పోవడం మాత్రం భావ్యంకాదు. ఇతరజన్మలకంటే మానవజన్మ ఉత్తమమైనది. భగవంతుడు అన్నివిధాల సౌకర్యాలనూ కలిగించి మానవునికి మంచి బుద్ధిని ప్రసాదించాడు. కాలాన్నిబట్టి మానవుడు మారవలసిన అవసరం—అంటే ధర్మప్రవర్తనలో మారవలసిన అవసరం ఉండదు దీనిని మనం ముఖ్యంగా గమనించాలి.

రాగద్వేషాలు

చిలకడం, ఇల్లంతా శుభ్రపరుచుకోవడం, అన్నీ జరిగిపోతూనేవున్నాయి

ఆ చీకట్లోనే తడుముకుంటూ ఎవరి పనుల్లో వారున్నారు. ఇందిర కాఫీ పని చూసుకుంటోంది. అందరికీకాఫీలు అందించి, స్నానం చేసివచ్చింది. వంటకి కావల్సినవి, అత్తగారికి అందిస్తోంది కూరలు తరిగి పెట్టింది.

పార్వతమ్మకి కళ్ళు సరిగా కనబడడం లేదు దానికితోడు పొయ్యిసెగ! పొగ! గస్పవ్ ఆవిడ మడికి పనికిరాదు కళ్ళు మండుతున్నాయి పొగకి, పొయ్యి మండడంలేదు—అంతలో ఉవ్వెత్తున గాలి లేచింది. గాలికి అప్పుడే అంటుకున్న పొయ్యికాస్తా ఆరిపోయింది మనుషుల్నే కొట్టేస్తోంది గాలి, ఎడా పెడా!

"ఇవాళ పొలానికివెళ్ళకండి!" అరిచింది, ఆవిడ భర్తనుద్దేశించి!

"పోవే నీ చాదస్తం," అన్నాడాయన పొలానికెళ్ళడానికి ఆయత్తుడౌతూ!

అంతలో ఆనంద్ చేతిలో ట్రాన్సిస్టరుతో లోపలికొచ్చాడు, "నాన్నా పెద్ద గాలివాన రాబోతోందిట, మీరు ఇప్పుడు బయటికి వెళ్ళడమంత శ్రేయస్కరం కాదు." అంటూండగానే రేడియోనించి హెచ్చరిక వినబడుతోంది.

"కోస్తా, ఆంధ్ర ప్రజలకు హెచ్చరిక—తీవ్రమైన పెనుతుఫానురాబోతోంది గంటకు అరవై—కి. మి వేగంతో గాలి వీస్తుంది—కుంభవృష్టి కురుస్తుంది- ఆకాశమంతా దట్టపు మేఘాలతో నిండి వుంటుంది—ముఖ్యంగా—ప్రకాశం-గుంటూరు—కృష్ణా జిల్లా ప్రజలు అప్రమత్తులై వుండాలి."

"ఇదుగో వింటున్నారా, తుఫానొస్తోందిట—" గట్టిగా అరిచాడు ఆనంద్!

అందరి గుండెలూ దడదడలాడాయి!

చూస్తూండగానే తుప్పర — గాలి తీవ్రత హెచ్చాయి! వర్షం పెద్దదయింది. కుంభవృష్టి కురవసాగింది గాలి వేగం అంత కంతకూ తీవ్రమౌతోంది.

గుంజకు కట్టేసి వున్న గేదె ఆ గాలికీ—ఆ వానకీ బెదిరి గింజుకోసాగింది. అంత విసురులో అది గింజుకోవడంతో ఆ గుంజ విరిగి గేదెమీద పడింది.

"అయ్యో— అయ్యో" ఇది చూసిన పార్వతమ్మ బయటికి పరుగెత్తబోయింది. ఇందిర అత్తగార్ని పోనీయకుండా పట్టుకుంది. ఇందిర మామగారు వెళ్ళి పడ్డ గుంజ తీసి- గేదెని తీసికెళ్ళి పశువుల కొట్టంలో కట్టేసి వచ్చాడు. ఆ కాసేపటికే ముద్దయి వచ్చాడాయన! పార్వతమ్మ పొయ్యి వెలిగించడానికి తంటాలు పడుతోంది.

(ఇంకావుంది)

సీరియల్



మోహనరూప

మాదిరెడ్డి సులోచన

రూప కూర్చుని టక, టక మని కావల్సిన మందుల లిస్ట్ టైప్ చేస్తోంది శ్రీహరి వెడుతున్నాడు హైద్రాబాద్‌కు పోయిన నెలలో కాంపౌండరును పంపితే అన్నీ అవకతవకలే చేశాడు తనకు కావల్సిన కంపెనీ మందులు రిప్రజంటేటివ్స్ తేవటంలేదు

"అమ్మా!" ఆయా వచ్చింది ఆదుర్దాగా

"ఏమిటి దేవమ్మా ?"

"వాచ్‌మెన్‌కు జ్వరమట రాత్రి యెవరో కొంత ఇటుక మాయంచేశారమ్మా"

"ఆ విషయాలన్నీ నాకు చెప్పొద్దు కొత్త మేనేజర్‌తో చెప్పు" అన్నది విసుగ్గా దూరపు బంధువుల కుర్రాడు దామోదర్‌ను తెచ్చిపెట్టారు

"చెప్పానమ్మా విసుక్కున్నారు వాచ్‌మెన్ పని కూడా చెయ్యాలా అంటూ..."

"సరే వెళ్ళు తరువాత మాట్లాడుకుందాం..."

ఆయా వెళ్లిపోయింది నర్స్ వచ్చింది ఏమిటన్నట్టు విసుగ్గా చూచింది

"రెండు వారాలుగా బ్యాక్ రెస్ట్‌కోసం చెప్పాము యింతవరకు రాలేదు ఆరవ గదిలోని పేషెంటు తాలూకు మనుషులు చాలా గోల చేస్తున్నారు"

"నేను చెప్పానే దామోదర్‌ను యిలా పిలువు" అన్నది కోపంగా

"అతని స్నేహితుడు వచ్చాడట విజయపురి డామ్ చూపించడానికి వెళ్లాడు"

"ఆదివారం కాదే అసలు నాతో మాట కూడా అనలేదు"

"ఏమో! ఈ మందులతోపాటు అవి తెప్పిస్తే మంచిదేమో"

"ఓ.. కె." మీరు వెళ్లొచ్చు అన్నట్టు చూచింది

"అమ్మా!" ఫ్లోరింగ్ పని చేసే పోచయ్య వచ్చాడు చేతులు జోడించాడు

"నీకేం నొప్పి ?"

"నొప్పి కాదమ్మా పొట్టతిప్పలు ఇంద్రయ్య వుండంగా ఈ ముందటి బిల్డింగు చేయలేదా!"

"ఇప్పుడేమయింది ?" కాస్త విసుగ్గా, మరి కాస్త కోపంగా, ఇంద్రయ్య ప్రసక్తి వచ్చినందుకు, ముఖం చిట్లిస్తూ చూచింది

(గత సంచిక తరువాయి)

"కొత్త మేనేజరయ్య పని అయిపోతేగాని, అది చూచి డబ్బు ఇవ్వడట మేం కంట్రాక్టర్లమా లక్షాధికార్లమా! ఎన్ని తిరుగుళ్లు తిరిగినా పొట్టకోసం..."

"అడ్వాన్స్‌గా డబ్బు కావాలా ?"

"అవునమ్మా! మెటీరియల్ మందమయినా యిస్తే మిగిలినవాటికేదో తంటాలుపడతాము" అన్నాడు వినయంగా నిలబడి అతని వంక చూచింది డబ్బు చేర్చిపెట్టిన బాపతులా లేదు. నేల నునుపు చేస్తూ తన చేతుల ఎరుపు నునుపూ అన్నీ పోగొట్టుకున్నా- పీక్కుపోయిన ముఖంతో నిలబడ్డాడు

"ప్రస్తుతానికి ఈ అయిదువందలు వుంచు..." అని అయిదువందలు తీసి ఇచ్చింది

"దండమమ్మా" అయిదువందలు తీసుకుని వెడుతూ గొణుక్కున్నాడు పోచయ్య

"ఇంద్రయ్యకే విపరీత బుద్ధిపుట్టిందో పాడునోటి మనుషులు అయ్యమీద నింద వేసింగ్రో! బంగారం. బంగారంలాంటి మనిషి కష్టసుకాలు ఇసారిచ్చేటోడు.." పోచయ్య మాటలకు గతుక్కుమన్నది రూపాదేవి ఆ పాడునోరు తనదేగా!

"రూపాదేవిగారూ! కాస్త మేనేజర్‌కు గట్టిగా వార్నింగ్ ఇవ్వండి ఆ మూడో నెంబర్ పేషెంటు తాలూకు వాళ్లను కాఫీలకు, టిఫిన్లకు పీడిస్తున్నట్టు అనిపించింది. నాతో డైరెక్ట్‌గా అనలేదుగాని గొణుక్కుంటున్నారు" వందన వచ్చి చెప్పింది

రూప తల తిరిగిపోయింది ఇన్ని సమస్యలుంటాయని తెలియదు

"మంచిది ఆ విషయం చూస్తాను"

"అతని లేకిగుణం అతనితోనే పోతుందనుకోవటానికి వీలులేదు ఆయాలు, ఊడ్చేవారు కూడా కూర మిగిలిందా, కాఫీ యిస్తారా అంటూ పీడిస్తున్నారట" వందన మాటలకు మతిపోయింది జీతాలు తక్కువ యిస్తే రోగులను పీడించుకుని డబ్బు లాగుతారని అంటారు తను సరిపడా జీతాలు ఇస్తున్నా ఈ అత్యాశ ఎందుకో! వెడుతూ, వెడుతూ, ఓ ప్రొఫెసర్ పేషెంటు కూడా వార్నింగ్ యిచ్చాడు

"నీ ఫీజుకంటే నీ స్టాఫ్ మామూళ్లు క్లాసుగా వున్నాయె అమ్మాయి" అంటూ అతని మాట పట్టించుకోలేదు. పైవాడు ఒక్కడు నిజాయితీపరుడున్నా మిగిలినవారు భయపడతారు కాబోలు!

"రెండు దాటినా భోజనము చెయ్యకపోతే మీ ఆరోగ్యం పాడవుతుందమ్మా" తండ్రి గొంతు విని తల ఎత్తింది

"వస్తున్నాను నాన్నా." హడావుడిగా అన్నీ సర్దేసి లేచింది

జరిగిన కథ-10 స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్యామ్‌సన్, చక్రిలు విహార యాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ డి పి. ఎల్‌లో ఇంటర్‌వ్యూకి వెళ్ళగా, మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావంతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు కానుకలన్నా కోరలేదన్న కారణంగా తనకు, తన చెల్లెలు పూర్ణకు కుండమార్పిడి సంబంధం విఫలమవడం, ఉద్యోగ ప్రయత్నంలో మోసగింపబడడంవల్ల ఇంద్రమోహన్ నిరాశా నిస్పృహలకు లోనవుతాడు రూప తండ్రి విదేశాలకు వెళ్ళిన సమయంలో ఇంటి వ్యవహారాలు చూసే ఉద్యోగం చేస్తూ ఆమె నడవడి కనిపెట్టటానికి ఇంద్రమోహన్‌ను పంపుతాడు విశ్వం రూప దూరపు బంధువైన శోభన్, ఇంద్రమోహన్‌లతో చనువుగా ఉండటాన్ని క్లినిక్ ప్రారంభోత్సవానికి వచ్చిన విశ్వం గమనిస్తాడు దురలవాట్లకు లోనయిన విశ్వం ప్రవర్తనను గురించి రూప, ఇంద్రమోహన్‌ని ప్రశ్నిస్తుంది. ఇంద్రమోహన్‌కు తప్పిపోయిన సంబంధం తాలూకు అమ్మాయి, సావిత్రి, అబార్షన్ చేయించుకొనే నిమిత్తమై రూప నర్సింగ్‌హోమ్‌లో చేరుతుంది రూప, ఇంద్రమోహన్‌లు మరింత సన్నిహితులవుతారు. తనకు, శోభన్‌కు అక్రమ సంబంధం అంటకట్టాడని విశ్వాన్ని, డైరీ చూచి ఇంద్రమోహన్‌ని, వెళ్లగొడుతుంది రూప ఉన్న ఇల్లు కూడా అమ్మి రూపకు పెండ్లిపనులు జరుపుతుండే సమయంలో, ఇంద్రమోహన్‌కు బ్యాంకులో ఉద్యోగం వస్తుంది

'దామోదర్ లాభంలేదు నాన్నా'' అన్నది యాస్సురంటూ కుషన్‌కు చేరబడుతూ

''నాకదే అనిపిస్తుందమ్మా నిన్న రాత్రి కూరలో ఉప్పు ఎక్కువయిందని వంటావిడను పిలిచి నానామాటలు అన్నాడట 'అన్నపూర్ణా!' అంటూ పిలిచేవాడయ్య ఇంద్రయ్యగారు నా పేరు కాదంటే రోజూ అన్నం పెదుతున్నావ్ అందుకు అన్నపూర్ణా అంటాను అనేవాడట అంత మంచి కుర్రాడికి ఎందుకీ విపరీతబుద్ధి పుట్టిందో!'' అన్నాడు కారు నడుపుతూ ఆమెకు కోపం వచ్చింది ఆయన లేనిది యిక్కడ గడవదా! అతని విషయము ఎత్తవద్దని శాసించటానికి నోరువిప్పినా మాట రావటంలేదు అతన్ని అసహ్యించుకోబోయినా ఎక్కడో దాగిన అభిమానం హృదయపు పొరలు చీల్చుకుని బయటికి వస్తుంది

భోజనముచేసి అలసటవల్ల నిదురపోయింది

మోహన రూప

మూడింటికి రుక్మిణి వచ్చి కూతుర్ని లేపింది అరగంట కూడా పదుకోలేకపోయింది

''ఏదో ప్రమాదమయిన కేసు వచ్చిందటమ్మా''

ఆవులిస్తూ, గోళ్లతో తల కొట్టుకుని, ముడతలుబడిన కాటన్ చీర వదిలి, నైలెక్స్ చీర కట్టుకుని బయలుదేరింది

కడుపునొప్పి అని మెలికలు తిరిగిపోతుంది అపెండిసైటిస్ అని అర్థం అయింది ఆ అమ్మాయికి పదహారేళ్లుంటాయేమో! తన కార్లోనే హైద్రాబాద్ బయలుదేరింది మిగిలిన వాళ్లను బస్సులో రమ్మని, అమ్మాయి తల్లి, తండ్రులను మాత్రం ఎక్కమంది

''ఎక్కడికండీ?''



''ఈ అమ్మాయికి ఆపరేషన్ కావాలి మీరు బస్సులో వెడితే యింకా ఆలస్యం అవుతుంది'' అన్నది ఆదుర్దాగా వెళ్లెక్కారు అమ్మాయి మూల్గు ఎక్కువయింది

''మీరు ఆపరేషన్ చేయరా?''

''ఆపరేషన్ థియేటర్ ఇంకా తయారవలేదు అయితే ఎవరయినా రిటైర్డ్ సర్జన్‌ను అప్పాయింట్ చేయాలని చూస్తున్నాను.'' అప్పటికే కారు ఊరు దాటింది పని చాలా మందకొడిగా జరుగుతుంది తనకేం తెలియదు తండ్రి వ్యాపకాలు తండ్రి కున్నాయి తను జీతం తెచ్చుకుంటే బ్రతుకలేదా? బ్రతుకవచ్చుకాని ప్రత్యేకంగా నల్గురికి ఉపయోగపడుతూ బ్రతుకడంలో అర్థం వుంది

ఆ అమ్మాయిని ఉస్మానియాలో చేర్పించి, ఆపరేషన్ చేశాక వెనుతిరిగింది ఆమె తండ్రి కృతజ్ఞతాపూర్వకంగా వంద రూపాయలు ఆమె కారు సీటు మీద పెట్టాడు

''ఇది మీ ఫీజు, రుణం రెండు కాదు పెట్రోలు ఖర్చు మాత్రమే మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనేమో''

''అది కాదండీ...''

''మీరింకా చిన్నవారమ్మా కాదనకండి ఇలాంటి అనవసర ఖర్చులు నెత్తినవేసుకోకండి మీరు పీడించి అడగలేదు బాధ్యతగా భావించి యిస్తున్నాను''

''థాంక్స్..'' ఆమె వెనుకకుతిరిగి వచ్చేసింది రాత్రి తొమ్మిది అవుతుంది. దామోదర్ గదిలో నుండి రేడియో పెద్దగా మ్రోగుతుంది చికాకుగా చూచి లోపలికి వెళ్లింది అప్పటికే అందరూ వెళ్లిపోయారు రాత్రి డ్యూటీలో ఉన్న జానెట్ మాత్రం వుంది

''ఎనీ ట్రబుల్ జానెట్?''

''లేదు మేడమ్! అమ్మగారే మనిషిని పంపారు మీ పేషెంటు?''

''అవుటాఫ్ డేంజర్'' నవ్వి బల్లముందు కూర్చుని పోస్ట్ చూచింది ఇలాంటి తరుణంలో ఇంద్రమోహన్ టీతోపాటు తీయ, తీయని కబుర్లు చెప్పేవాడు. తన కారు శబ్దం వినిపించినా దామోదర్ దర్శనం లేదు. అతను పనిని ప్రేమించే వ్యక్తి! ప్రక్కవాడిని ప్రేమించే వ్యక్తి! నిట్టూర్చింది

''ఒకసారి దామోదర్‌ను రమ్మను నర్స్'' అన్నది టపా చూస్తూ

ఇప్పుడామెకు ఉత్తరాలకోసం ఆతృతగా ఎదురుచూచే అవసరంలేదు తల్లీ తండ్రి ఇద్దరూ దగ్గరే వున్నారు

ఆమె దృష్టి క్రిందున్న కవరుపై నిలిచిపోయింది నాల్గుమూలలా పసుపు ఎఱుపు వేలిముద్రలున్నాయి కాబట్టి శుభలేఖ అని గ్రహించింది అంత అందంగా, పొందికగా వ్రాయగలవారెవరో ఆమెకు తెలుసు ఆ పత్రిక తీసుకున్నది

చి. సౌ పూర్ణను... చి. వీరవెంకటేశ్వరరావుకిచ్చి ... ఆమె కళ్ల ముందు అన్నా చెల్లెళ్ల

చిరపికయ్యం, ఆప్యాయత చూస్తే తనకు తోబుట్టువులు లేరని విచారం కలిగేది పూర్ణకు డాక్టర్లంటే ఎంత మోజు! ఆరాధనాపూర్వకంగా చూచేది తనను ఆ ఆత్మీయత, స్నేహలత మరిచిపోగలదా!

"డాక్టరుగారూ! మీకు తెలుపు, వంగపండు రంగు, లేతాకుపచ్చరంగులు భలే సూటు అవుతాయి" అనేది కపటం లేకుండా ఆ అసూయకమయిన ముఖం కళ్ల ముందు కదిలింది గాఢంగా నిట్టూర్చింది

"ఏమండీ పిలిచారా!" నిప్పులమీద నిల్చుని అడిగినట్టు అడిగాడు దామోదర్

ఆమెకు అతడిని చూస్తే చిరాకేసింది క్రాపు నలగనివ్వడు దుస్తులు మాయకూడదు కండ కరగకూడదు

"మీరు సైట్ సీయింగ్ వెడుతూ చెప్పాల్సిన పని లేదా!"

"చెప్పకపోతే ఏం మునిగిపోయింది?"

ఆ తీక్షణమైన గొంతుకు, నిర్లక్ష్యమయిన పద్ధతికి చికాకు కల్గింది

"సరే వెళ్లండి..." అన్నది అతనికి తనేం చెప్పినా అపశబ్దంగానే వినిపిస్తుందని అర్థం అయింది. చెప్పేది ఏదో తండ్రిచేతే చెప్పించాలి

"ఇంతకాడికి డిస్టర్బ్ చేయటం దేనికో, వెధవ ఆంక్షలు! బోడి పెత్తనాలు!" గొణుక్కున్నాడు, దామోదర్

డ్రాయర్ లాగి ఉత్తరాలు అందులో వేస్తుంటే డైరీ కనిపించింది.

ప్రాణంలేని డైరీయే నా జీవితంలోని శాంతిని, సంతోషాన్ని దోచుకున్నది అనుకుని, అనుకోకుండా అది తీసుకుని డ్రాయరుకు తాళం వేసింది మెల్లగా ఇంట్లోకి వచ్చేసింది డైరీ మంచంమీద వేసి, స్నానం చేసేసరికి తండ్రి జీపు దిగాడు

అందరూ హాయిగా నవ్వుకుంటూ భోజనాలు చేశారు

"రూపా! నీకు ప్రసాద్ తెలుసా?"

"తెలుసు నాన్నా! నాకంటే సీనియర్, మనకు బంధువు అవుతాడని అన్నారు"

"ఆఁ అతని దగ్గరే చాలా సేపు గడిపానమ్మా అతను సర్జరీ పాసయ్యాడు"

"మనకు వాళ్ల లాభంలేదు నాన్నా ఎవరయినా రిటైర్డ్ వ్యక్తి కావాలి"

"అతను డాక్టరుగా కాక అల్లుడుగా వస్తే బావుంటుందని నా అభిప్రాయం..."

ఆమె మాట్లాడలేదు బల్లమీది గ్లాసును అటూ, ఇటూ తిప్పుతూ కూర్చుంది

"ఇరవై అయిదు వచ్చాయమ్మా! యింకా వయసు ముదిరాక చేసుకుంటే..." మధ్యలోనే ఆపింది తల్లి

"ఆలోచిద్దాం" లేచిందామె

"నిదానంగా ఆలోచించు తల్లీ మన కిష్టమయితేనె వెళ్లి అడుగుతాను" అన్నాడు శ్రీహరి

"వచ్చే నెలలో మీ నాన్నగారు పింఛను పుచ్చుకుంటారు రిటైర్ అయ్యాక చేయడానికి యెన్నో కార్యక్రమాలున్నాయి ఆయనకు మేం ఊరెళ్లితే నిశ్చింతగా వుండగలమా!" తల్లి అందుకుంది

ఆవేదనగా నుదురు రాచుకుంటూ తన గదిలోకి వచ్చింది ఇంద్రమోహన్ వెడుతూ అన్న మాటలు మరిచిపోతుందా తను!

"నిజమేనండీ! చాలా విలువయిన వస్తువును దొంగిలించుకుపోతున్నాను"

అతను దొంగిలించిన హృదయం తిరిగి పొందగలదా! ఆమె వేళ్లు డైరీని తిప్పుతున్నాయి

ఆమె ముఖం కోపంతో జేవురించింది క్రింద వేయబోతూ ఆగింది

"ఈ విధంగా వ్రాస్తే సంతోషిస్తాడు ఫూల్, ఈడియెట్! యెంత మూర్ఖంగా వ్రాశాను, వాడు వ్రాయమన్న రూపాదేవి దినచర్య దీనివల్ల సంకుచితుడయిన విశ్వం పీడా ఆమెకు వదులుతుందనుకున్నానుగాని, ఆమె శీలంపై యెంత నింద పడుతుంది! ఛీ ఛీ" అని మధ్యలో ఆపినట్టుంది

"డైరీ వ్రాసే అలవాటులేని నేను నా ఆవేదనను చల్లార్చుకోవాలని వ్రాస్తున్నాను విశ్వం రుణ విముక్తుడిని అయ్యే అవకాశం లేదు

మాస్కోలో లతామంగేష్కర్

మాస్కోలో భారత జాతీయ ప్రదర్శన సందర్భంగా ఆగస్టు 4 వ తేదీ నాడు లతామంగేష్కర్ గాన కచ్చేరీ జరిగింది ఈ గాన కచ్చేరీకి హాజరైన సోవియట్ ఉప ప్రధాని ఐ వి ఆర్కిపోవ్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ లత గాత్ర మాధుర్యానికి భారతీయులలాగే మాస్కో ప్రజానీకం సైతం పరవశిస్తారని అన్నారు ఆయన లతామంగేష్కర్‌కు పూల గుచ్ఛాన్ని బహూకరించారు భారత వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మోహన్‌ధారియా సోవియట్ దేశంలోని భారత రాయబారి శ్రీ ఐ కె గుజ్రాల్ ఈ గాన కచ్చేరీకి హాజరయినారు

లతామంగేష్కర్ కచ్చేరీ జరిగిన సభాంగణం శ్రోతలతో క్రిక్కిరిసిపోయింది ప్రాంగణం వెలుపల, ఆరుబయట ప్రదేశంలో సైతం క్రిక్కిరిసిన శ్రోతలు లతామంగేష్కర్ పాటలను స్వయంగా ఆమెను చూస్తూ విన్నందుకు ఆనందించారు

ఆమె భారతీయ చిత్రాలలోని గీతాలను, దేశభక్తి గీతాలను శ్రావ్యంగా పాడి శ్రోతలను ఆనందాబ్ధిలో ముంచారు సోవియట్ స్వర కర్త నోవికోవ్ గీతం ''ప్రపంచ ప్రజాతంత్ర యువత ప్రస్థానం 'ను హిందీలో భారతీయ కళాకారులు పాడి శ్రోతలను ముగ్ధులను చేశారు

లతామంగేష్కర్ కచ్చేరీ అయినతోడనే ఆమె అసంఖ్యాకంగా పుష్పగుచ్ఛాలను అందుకోవలసి వచ్చింది అసంఖ్యాకంగా ఆటోగ్రాఫులను యివ్వవలసివచ్చింది సోవియట్ శ్రోతల ముందు, ఆమె తొలి కచ్చేరీ అనుభూతులను గురించి తెలుపవలసినదిగా ఎ పి ఎన్ విలేఖరి అడిగినదానికి ఆమె సమాధానమిస్తూ ''నేను ఆనందంతో పులకించిపోయాను నాకు హృదయపూర్వకమైన సుస్వాగతం లభిస్తుందని నేను ఆశించాను కాని ఇంతటి భావుకులైన, సహృదయులైన ప్రజానీకాన్ని నేను కలుసుకుంటానని వూహించలేదు నన్ను అర్థంచేసుకుని, నా దేశ గీతాలను ప్రేమించే సహృదయులైన మిత్రులకోసం నేను పాడుతున్నానని భావించాను వారికోసం పాడడం నాకు నిజంగా ఆనందంగా వుంది మాస్కో కచ్చేరి నాకు అమితానందం కలుగజేసింది'' అని ఆమె అన్నారు ★

మోహన రూప

వాడి సంకుచిత తత్వం గురించి రూపాదేవికి యెలా చెప్పను ఏమని చెప్పను !''

''ప్రతి ఉత్తరం - పొడిగా ఉంటుందని నిందించాడు ఒక పవిత్రమూర్తిని గురించి ఏం వ్రాయను వీడికి ! చదువుకున్న స్త్రీలంతా చెడిపోయిన బాపతేనట ఈసారి ఖచ్చితంగా వ్రాస్తాను ఇన్ని అనుమానాలతో ఈ వివాహం చేసుకోవటంలో అర్థం లేదని . వాడిపై కోపంతో ఆమెపై ఎన్ని నిందలు వ్రాశాను ! ''

''మీకు తగిన ఏ ఫారిన్ రిటర్న్‌నో చేసుకోండి అని చెబుదామని రూపాదేవి దగ్గరకు వెళ్లాను ఆమె చిరునవ్వు చూస్తూనే సర్వం మరిచిపోయాను ''

''తెల్లని దుస్తుల్లో రూపాదేవి శాంతిదూతలా ఉంది ఆమెకు జడకంటే ముడే అందంగా ఉంటుంది ఆమెను చూస్తుంటే మళ్లీ జ్వరం తెచ్చుకుని రోగినయిపోదాం అని ఉంది ఆమె స్పర్శామాధుర్యం దొరుకుతుంది.. ''

ఆ తరువాత డైరీ నిండా ఆమెను గూర్చిన ప్రశంసలే ! పొగడ్తలే పరీక్షగా డైరీలో వ్రాత పరిశీలించింది తన గురించి వ్రాసిన అవాకులు, చవాకులు అంతా ఒకే రకం సిరాతో ఒకే రోజు వ్రాసినట్టుంది మిగతావన్నీ ఏ రోజు కా రోజు వ్రాసినట్టుంది

ఆమెకు అంతా అర్థం అయింది క్రింది పెదవు బిగబట్టి ఆలోచనలో పడిపోయింది

21

పెళ్లిపందిరి కల, కలలాడుతుంది ఇంద్రమోహన్, చందూ అందరిని ఆహ్వానించి కూర్చోబెడుతున్నారు రామలింగం, బంధువులతో వెళ్లి, పెళ్లికొడుకును, వియ్యాలవారిని ఆహ్వానించాడు

''అందుకే అన్నారమ్మా, మగపిల్లలున్న ఇల్లు చెడదు, మొదుగులున్న వనం చెడదు అని అంతా పిల్లల ఏర్పాటేనట .'' అమ్మలక్కలు అంటున్నారు

''చిదిమి దీపం పెట్టవచ్చు, పిల్లలు ! బొంగరాల్లా తిరుగుతున్నారు'' అన్నారు మరికొందరు

''ఇంద్రమోహన్ !'' చక్రం అరిచాడు ఎర్రఅంచు తెల్ల మాధవరం చీరలో మెరిసిపోతూ, ఇద్దరు ముత్తయిదువులమధ్య వస్తున్న చెల్లెలిని చూస్తున్న ఇంద్రమోహన్ పరుగెత్తుకు వెళ్లాడు. ఏమిట్రా అన్నట్టు చూచాడు

''నాన్న కన్యాదానం చేయాలని కూర్చున్నారు పెళ్లికొడుకు తండ్రి, ఆయన పింతండ్రి వస్తున్నారట యెదురు వెళ్లమని అంటున్నారు ''

''మంగళహారతి వద్దా ?'' చందు అడిగాడు వియ్యాలవారి రాజసం చూస్తే మండిపోతుంది ఉప్మాలో జీడిపప్పు లేదని, కాఫీ పల్చగా ఉందని ఒకటే గోల మనిషికో టవలు ఇవ్వలేదని, మేళాలతో పిలువలేదని అలక సాగించారు ఇంద్రమోహన్‌కు ప్రపంచం అర్థం అవుతుంది చందూకు ఇంకా అసహనము ఎక్కువ.

''రేపు మీ అన్న వివాహం కుదిరితే నువ్వా పోజులు పెడతావు లేవోయ్ '' చక్రం నవ్వాడు

ఇంద్రమోహన్ జీపులోనుండి దిగిన వ్యక్తిని, అతడిని అనుసరించి వచ్చే పెళ్లికొడుకు తండ్రిని చూచి క్షణం తెల్లబోయాడు ధైర్యం కూడదీసుకుని ముందుకు వెళ్లాడు

''నమస్తే తాతయ్యా... నమస్కారమండీ. కన్యాదానం సమయానికి మీరు వస్తారో రారో అని కంగారు పడుతున్నాను'' అన్నాడు

తాతయ్య ముఖం చిట్లించి ముందుకు నడిచాడు

''బాబాయ్ ! ఇతను పెళ్లికూతురు అన్న ముహూర్తాలు పెట్టుకునే రోజున నువ్వు సాగర్‌లో ఉన్నావ్ ''

తాతయ్య తుపాకి గుండు తిన్నంత ఉలిక్కిపడి ఇటు తిరిగాడు

''ఏమిట్రా అబ్బాయ్. ''

మళ్లీ ఓసారి చెప్పాడు ముసలాయన ముఖం ఎర్రగా మారిపోయింది అసలే ఓ ఛాయ యెక్కువ ఉందాయె. ఆయన రూపాదేవి తాతయ్యే

''అబ్బాయ్ ! నీకు పరువుగా బ్రతకాలని వుంటే ఈ పెళ్లి ఆపుచెయ్యి.'' అరిచాడు తాతయ్య //

''బాబాయ్ !'' ఆశ్చర్యంగా చూచాడు పెళ్లికొడుకు తండ్రి.

''అవున్రా ! వ్యభిచారిణి పొరుగయినా సహించమన్నారుకాని దొంగపొరుగు ప్రమాదం అన్నారు.'' తాతయ్య తీక్షణంగా ఇంద్రమోహన్ వంక చూచాడు

అతని ముఖం పాలిపోయింది ఏం మాట్లాడగలడు ? స్పృహలోకి వచ్చినట్టు తాతయ్య దగ్గరగా వెళ్లాడు

''తాతయ్యా ! నన్ను క్షమించు జరిగింది మీకు తెలియదు అది ఈ రూపంలో శాపంగా మారుతుందనుకుంటే నిజం ఆనాడే చెప్పేవాడిని. '

''ఏ నిజమయ్యా ! ఏ పరిస్థితిలో దొంగతనం చేశావో చెబుతావా !'' వెటకారంగా అడిగాడు.

''కాదండీ ! మీరు పూర్తిగా అపార్థం చేసుకున్నారు ''

''ఏందయ్యా నంగిమాటలు, దొంగచూపులు. మా బాబాయ్ ఊఁ అనందే కన్యాదానం జరుగదు, ఈ పెళ్లి జరుగదు.''

''అలాగే. తప్పు నాదేమయినా వుంటే శిక్షించండి. నేను దొంగతనం చేయలేదు

గానం



చేస్తుండగా ఎవరు చూశారు !'' చాలా దీనంగా అడిగాడు

''ఓహో ! చాలావరకు వచ్చిందే వ్యవహారం ! నా మనుమరాలు నిప్పయ్యా నిప్పు లది అబద్ధం ఆడుతుందా !''

''తాతయ్యా ! ఆ నిప్పవల్ల యింత ముప్పు వస్తుందనితెలిస్తే ఆనాడే నిజం చెప్పించేవాడిని ''

ఈ గోలకు అందరూ చుట్టూ పోగయ్యారు విషయం విన్నారు

''ఈ ఇంద్రమోహన్, పెళ్లికూతురి అన్న, మావాళ్ల దగ్గర జీతంకి వుండి దొంగతనం చేశాడట దొంగ చెల్లెల్ని చేసుకోవాల్సిన ఖర్మ మాకేం పట్టలేదు ''

''ఏమిట్రా కూశావ్ ! మా అన్న దొంగా!'' ఎందూ దెబ్బతిన్న బెబ్బులిలా ముందుకు ఉరికాడు చక్రం పట్టుకున్నాడు

సినిమాలో చూపినట్టుగా అందరూ ఇంద్రమోహన్‌ను దొంగ, దొంగ అనలేదు ఏదో వినరాని మాట వింటున్నట్లు చూస్తున్నారు రామలింగం కూడా పందిరి దగ్గర నుండి వచ్చాడు

''ఇంద్రా ! ఏమిట్రా ?''

ఏమని జవాబు చెప్తాడు కర్తవ్య విమూఢుడిలా చూశాడు

''యెక్కడో పొరపాటు పడ్డారండీ ! దొంగతనం సంగతి అటుంచండి, తనది తను చూసుకోలేదు ఇంతప్పటినుండి ఎరుగుదుము'' అన్నారు చుట్టుపక్కలవారు దూరంగా నిలబడ్డ శోభన్ కూడా కెమెరా భుజానికి వేసుకుని వచ్చాడు

''తాతయ్యా ! ఇంద్రుడిది తప్పయితే, వాడి చెల్లెలు ఏం చేసింది ! నా మాట వినండి '' విశ్వం వెళ్లాడు

''వాడు తీసిన డబ్బెంతో మేం ఇస్తాం. '' చక్రం వంతపాడాడు పెళ్లికుమారుని తండ్రి కాదంటే, కాదని మొండికేశాడు

''ఆ ఇంద్రుడు దొంగా !'' రామలింగం తల తిరిగిపోయింది

''ఇంద్రుడు, చంద్రుడు నీకు అనిపిస్తాడు మాకు తెలుసు '' తాతయ్యా కంఠం దృఢంగా ఉంది

''మావాడు దొంగతనం చేశాడని నిరూపించ వయ్యా ! ఏదో మనసులో పెట్టుకుని వాగుతున్నారు '' స్యామ్సన్ వచ్చాడు

''స్యామ్ ! నువ్వుండు తాతయ్యా ! ఏ పరిస్థితుల్లో చెయ్యని నేరం అంగీకరించానో, మీ మనవరాలు రూపాదేవి ముందే నిరూపిస్తాను నన్ను నమ్మండి ''

''ఉహూం ! మీరేం చేసినా మాకొద్దీ సంబంధం ! ఆడపిల్ల అనే జాలితో అమ్మాయి నిజం దాస్తుందని మీరు గ్రహించారు'' నిక్కచ్చిగా అన్నాడు ఆ పెద్దమనిషి

''ఏమండీ ! ఇది పెళ్లి అనుకుంటున్నారా పిల్లల ఆట అనుకుంటున్నారా ! ఆడపిల్ల పెండ్లికని ఇల్లు కూడా అమ్మారు '' ఊరివారు వాదించారు

''వాళ్ల ఇల్లే అమ్ముకున్నారు ఈ అన్న గుణంలో ఏ కొంత ఆ పిల్ల కబ్బినా మేం పరువే అమ్ముకోవాలి. వాడికి మినిష్టర్లతో దోస్తీ...''

''ఏయ్ ! ముసలి ! నువ్వూ మీ మినిష్టర్లు గంగలో దూకండి మా అన్నను ఒక్క మాటన్నా మర్యాద దక్కదు'' చందు గింజుకుంటున్నాడు

''భగవంతుడా !'' కుమిలిపోతూ చేతులు జోడించాడు రామలింగం, గోడ ఆసరాగా చేసుకుని నిలబడ్డాడు

''మళ్లీ జన్మంటూ ఉంటే, మధ్య తరగతి ఆడపిల్లతండ్రిగామాత్రంపుట్టించకు .''ఏడ్చాడు

''నాన్నా ! మీరూరుకోండి. '' ఇంద్రమోహన్ కంగారుగా తండ్రిని తీసుకువెళ్లి, వరండాలో కుర్చీలో కూర్చోబెట్టాడు అమాయకంగా, ఎప్పుడూ నవ్వుతూ, చీకూ చింతా లేకుండా తిరిగే తండ్రికి ఇదో పెద్ద దెబ్బ !

''నాన్నా ! మీరేం కంగారుపడకండి ఈ అంతర్నాటకం త్వరలోనే ముగుస్తుంది'' పెదవి కొరుకుతూ

''పూర్ణ పూర్ణ తల్లి..'' ఆయన ఆవేదన అశ్రురూపంలో బయటపడింది

''పూర్ణకేం పరవాలేదు మీరు బాగుంటే నాకు ధైర్యంగా వుంటుంది నాన్నా'' అన్నాడు తండ్రికి ధైర్యం చెప్పి పందిరివైపు చూశాడు తల వంచుకుని క్రింది పెదవి కొరుకుతూ కూర్చుంది పూర్ణ చుట్టూ వున్నవాళ్ల మాటలు అతడిని చూడగానే ఆగిపోయాయి జయమ్మ పందిరి గుంజ కానుకుని నిలబడింది ఆమె బలవంతంగా కన్నీరు ఆపుకుందని ఆమె వాలకం చెబుతుంది పలకరిస్తే, ఓదారుస్తూ ఒక్క మాటంటే కన్నీరు జల, జల రాలే ప్రమాదం వుందని మాట్లాడక మళ్లీ పెద్దలున్న చోటికి వచ్చాడు అప్పటికే కొందరు బంధువులు టూరిస్ట్ బస్ ఎక్కారు కొందరు ఊరివారు, స్యామ్ వెళ్లి పొగరుగా చాలెంజ్ చేస్తున్నారు

''వివాహం కాకుండా మీరీ ఊరు దాటలేరు ''

''ఏమిటయ్యా జబర్దస్తీ ! ఏం చేస్తారేం?'' అటువైపు బంధువు అడిగాడు

''మళ్లీ యిలాంటి అవక, తవక జరుగకుండా బుద్ధి చెబుతాను'' అన్నాడు స్యామ్

''మనసులో ఏదో వుంచుకుని, దొంగతనాలు అంటగట్టే మీకు గట్టిగా బుద్ధిచెబుతాం. '' అంటున్నాడు చందు

అప్పుడే రూపాదేవి ఫియట్ వచ్చి ఇంటి ముందు ఆగింది చారల పేపర్ చుట్టిన పొట్లాం పట్టుకుని దిగింది

''ఏమిటిదంతా ?'' అందరిని అడిగినట్లే అడిగింది ఎవరు జవాబు చెప్పలేదు

''తాతయ్యా ! మీరెప్పుడు వచ్చారు ?'' తాతయ్య దగ్గరకు వెళ్లింది అతను మనుమరాలు వీపు నిమిరాడు

''నువ్వెలా వచ్చావమ్మా ఈ నీతిమాలినవాళ్ల పెళ్లికి ?'' ఆయన తనేదో ఘనకార్యం చేసినట్టు జరిగిన విషయాలు చెప్పాడు ఆమె రక్తం గడ్డ కట్టుకుపోయినట్టు అయింది ఇంద్రమోహన్ వంక చూసింది అతను ఆమెనే తీక్షణంగా చూస్తున్నాడు ఇద్దరి చూపులు కొద్ది కాలంపాటు కలుసుకుని విడిపోయాయి. రూపాదేవి వెంటనే తాతయ్యవైపు తిరిగింది.

''తాతయ్యా ! అతను దొంగ కాదు నేనే పొరపాటు పడ్డాను ఆ విషయము నీకు చెబుదామంటే నువ్వు రాలేదు నా పొరపాటు అంగీకరించాలనే ఈ రోజు వచ్చాను'' అన్నది ప్రాధేయపడుతూ

''తమరేనాండీ మావాడిపై ఇంత పెద్ద నేరం మోపింది '' స్యామ్సన్ తీక్షణంగా రూపను అడుగుతుంటే, విశ్వం, చక్రం ముఖాలు చాటు చేసుకున్నారు

''స్యామ్ .'' ఇంద్రమోహన్ స్నేహితుడిని వెనక్కులాగాడు

''రూపా ! నువ్వు నిజంగా అంటున్నావా, ఒక అమాయకురాలు ''

''లేదు తాతయ్యా ! నీమీద ప్రమాణం చేసి చెబుతున్నాను పొరపాటు, తొందరపాటు నావి తొందరపడటానికి ఆస్కారం ఇచ్చింది, ఆయనే'' అన్నది

మరి కాసేపు చర్చలు జరిగాక, పెళ్లికొడుకును పందిట్లోకి తెచ్చారు అందరి ముఖాలలో ఆందోళన తగ్గింది అంతవరకు పెదవు రక్తం వచ్చేలా కొరుకుతున్న పూర్ణ చటుక్కున లేచింది

''అన్నయ్యా !''

''ఏమిటమ్మా !'' కంగారుగా వెళ్లాడు

''నాకీ పెళ్లి ఇష్టం లేదన్నయ్యా'' అన్నది దృఢంగా

''పూర్ణా !'' రామలింగం కూడా లేచివచ్చాడు

''అవును నాన్నా ! ఇందరి దయాభిక్షతో జరిగిన పెళ్లి, పెళ్లి కాదు, ఉరితాడు బిగింపు శాశ్వతంగా ఖైదు '' ఆమె కన్నీరు కార్చింది

''ఓహో !'' మగ పెళ్లివారు తమ అభిమానం దెబ్బతిన్నదని చిందులు వేయసాగారు పూర్ణ చలించలేదు ఈ తరం యువతిగా ధైర్యంగానే నిల్చుంది

[ఇంకా వుంది]

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దినపత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.



సంక్షిప్త చిత్ర వార్తలు

★ ఐంఖ్యుక నిర్మాత డాక్టర్ ఎన్. టి. రామారావు ఐదు పాత్రలు ధరించే "విరాటపర్వం" వర్ణ చిత్రం తొలి పాట రికార్డింగ్ జులై 27 న జెమినీలో జరిగింది. వేటూరి గీతాన్ని పెండ్యాల సంగీతంలో బాలమురళీకృష్ణ గానం చేశారు "శ్రీరామ పట్టాభిషేకం" సెప్టెంబర్ 7 న విడుదలవుతుంది.

★ కృష్ణ, శోభన్‌బాబులతో డి. రామానాయుడు దర్శకత్వంలో ఆయన జ్యేష్ఠపుత్రుడు సురేష్‌బాబు ఒక స్కోప్ – కలర్ చిత్రాన్ని సురేష్ పిక్చర్స్ పతాకంలో నిర్మిస్తారు.

★ ధనకోటేశ్వరరావు స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో విజయమారుతీ ప్రొడక్షన్స్ "తీర్థయాత్ర" వర్ణ చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 25 న తాడిపత్రి గ్రామంలో పెన్నానది తీరాన శ్రీ కృష్ణదేవరాయలు నిర్మించిన శివాలయంలో ప్రారంభింపబడుతుంది. 12 రోజుల పాటు జరిగే తొలి షెడ్యూల్‌లో మురళీమోహన్, బాలయ్య, ధూళిపాళ, ప్రభ, జమున, పండరీబాయి, మాడా పాల్గొంటారు.

★ తిరుపతిలో ఆగస్టు 9 న డాక్టర్ ఎన్. టి. ఆర్. ప్రారంభోత్సవం చేసిన వి. ఎం. సి. డిస్ట్రిబ్యూటర్స్ వారు "శ్రీరామ పట్టాభిషేకం, సింహబలుడు, లాయర్ విశ్వనాథ్, శ్రీ భాస్కర చిత్ర వారి 4 వ చిత్రం, ప్రాణం ఖరీదు, తుఫాన్ మెయిల్, ఏది పాపం – ఏది పుణ్యం, పలిచీమలు, బంగారు గుడి" వగైరా చిత్రాలకు పంపిణీదారులు.

★ కన్నడంలో విజయవంతమైన ఒక చిత్రాన్ని "కామం కాటేసింది" పేరున వి. ఎం. పిక్చర్స్ పతాకంలో ఎ. ధర్మలింగం నిర్మించిన చిత్రం ఇటీవల పాత్రికేయులకు ప్రత్యేకంగా ప్రదర్శింపబడింది. సీతారాం, రమేష్, సతీశ్ ఆనంద్, మాస్టర్ వినోద్, శ్రీలలిత, కృష్ణవేణి, అరుళ్‌భారతి పాల్గొన్న ఈ చిత్రానికి కె. సి. పాండుక్ కథకుడు, దర్శకుడు. కోమల కృష్ణారావు సంభాషణల కర్త. జి. కె. వెంకటేశ్, పూర్ణచంద్రరావు సంగీత దర్శకులు. గీతాలు : శ్రీశ్రీ.

★ పద్మాలయా పతాకంలో జి. హనుమంతరావు స్కోప్ – కలర్‌లో నిర్మించే "ఛత్రపతి శివాజీ" తెలుగు వెర్షన్‌లో కృష్ణ, తమిళ వెర్షన్‌లో శివాజీగణేశన్ ప్రధాన పాత్రధారులు. మహారథి రచయిత. 1979 జూన్‌లో షూటింగ్ ప్రారంభం.

★ డాక్టర్ ఎ. ఎన్. ఆర్. జన్మదినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 20న నెల్లూరులోని అక్కినేని నాగేశ్వరరావు కల్చరల్ అసోసియేషన్ వారు రాష్ట్రస్థాయిలో జరిపే పాటల పోటీలకు పలువురు సంగీత దర్శకులు న్యాయ నిర్ణేతలుగా ఉంటారు.

★ హేమమాలిని, మనోజ్ కుమార్, రాజేంద్ర కుమార్, శత్రుఘ్నసిన్హా, ప్రేమ్‌నాథ్, సచిన్ ప్రభృతులు పాల్గొన్న "షిర్డీకే సాయిబాబా" హిందీ చిత్రాన్ని ఆంధ్రలో విడుదల చేసిన సాయిచరణ్ ఫిలిమ్స్‌వారే తెలుగు భాషలో కూడా రాంచరణ్ ఫిలిమ్స్ ద్వారా పంపిణీ చేయడానికి నిశ్చయించారు. రచన : శ్రీశ్రీ. సంగీతం : ఆదినారాయణరావు, పాండురంగదీక్షిత్.

★ "అవళ్ ఒరు పచ్చైఘ్ కొళందై" తమిళ చిత్రం ఆధారంగా మారుతీ విజయా కంబైన్స్ పతాకంలో బి. సి. సుబ్బారాయుడు సమర్పించే "అందాల బొమ్మ" చిత్రంలో నరసింహరాజు, నాగేష్, అంజాద్‌కుమార్, శాంతి, నాయికగా ఓ నూతన నటి పాల్గొంటారు. మాటలు : అప్పలాచార్య. సంగీతం : ఉపేంద్ర. సహకార దర్శకుడు : ఎల్. రాధాకృష్ణమూర్తి. సహాయ నిర్మాత : బి. నాగేశ్వరరావు. నిర్మాతలు : పి. పి. అబ్దుల్లా, ఎల్ వి రమణ. దర్శకుడు : రాజశేఖర్.

థియేటరు ముందు నిరసన

"బాలగావ్ కాషి అంగై" అనే మరాఠీ చిత్రం విడుదలైన రోజున బొంబాయి లిబర్టీ, ప్లాజా, లక్ష్మి థియేటర్ల ముందు కొందరు తీవ్ర నిరసనను తెలిపారు. ఆ చిత్రంలో అభ్యంతరకరమైన సన్నివేశాలేవీ లేవుగాని, ఆ చిత్ర నిర్మాత ఒక చిట్‌ఫండ్ నిర్వాహకుడట. చందాలు చెల్లించిన సభ్యులకు చాలాకాలంగా పైకం చెల్లించలేదట. అందుకని ఆ నిరసన.



వియ్యాలవారి కయ్యాలు

హరిప్రసాదరావు (నాగభూషణం) ఉయ్యాల బల్లమీద కూర్చొని ఊగుతూ, ఖాతా పుస్తకాలు తిరగేస్తున్నాడు. "పట్నం చిట్టయ్య ఖాతా — అసలు మూడొందలు, వడ్డీ నూటఎనభై ... అటుకుల భైరవమూర్తి అసలు నాలుగువందలు, వడ్డీ పది నెలలకు నాలుగొందలు ... మంచిగంధం రామారావు అసలు వెయ్యిరూపాయలు, వడ్డీ ఆరు నెలలకు ఆరువందలు ... ఎంతాశ! ఎంత దారుణంగా వడ్డీలు వసూలు చేస్తోంది?'' అని గొణుక్కుంటూన్నవాడల్లా భార్య దుర్గమ్మ (సూర్యకాంతం) రాకతో వులిక్కిపడ్డాడు. ఉయ్యాల ఆగిపోయింది.

"వడ్డీ లెక్కలు సరిగ్గా చూస్తున్నారా — లేదా ?''

"చూస్తున్నానే! నువ్వు న్యాయంగా వసూలు చేస్తున్న ధర్మవడ్డీలు చూసి ఆనందిస్తున్నాను.''

"ఏం? వెటకారంగా మాట్లాడుతున్నారు?''

"దూకుడొద్దే, దుర్గా! నీతో వెటకారమాడే ధైర్యంకూడానటే నాకు ? ఈ ఇంటికి ఇల్లరికం వచ్చిన మర్నాడే ధైర్యాన్ని, మగతనాన్ని మూట కట్టి, జమ్మిచెట్టుకి వేలాడదీశాను గదే!''

"సరి సరి ... సోమయ్య ఖాతాలో వంద రూపాయలు జమకట్టు. పది తక్కువిచ్చాడు.''

ఇంతలో వంటమనిషి వచ్చి, "అమ్మాయిగారు గదిలో లేరమ్మా!'' అనేసరికి తుళ్ళిపడిన దుర్గమ్మ "ఏమండీ! అమ్మాయి గదిలో లేదట!'' అని తెల్లమొహం వేసింది.

"ఏమో నాకేం తెలుసు? తెల్లారగానే ఈ అకౌంటు పుస్తకాలు ముందేసుకొని కూర్చున్నాను,'' అన్నాడు హరిప్రసాదరావు.

"లెక్కలొకటి అప్పజెప్పాను కదా అని ప్రతిదానికీ యిదొక వంక దొరికింది మీకు. మనకున్నది ఒక్కగానొక్క కూతురు. దాని అప్పటా ముప్పటా చూడడమేమైనా వున్నదా? ఎప్పుడు, ఎక్కడ, ఎలా వుంటుందో చూస్కోవద్దా? ఈ ఉయ్యాల బల్లొకటి దొరికింది ఎప్పుడూ హాయిగా ఊగుతూ కూర్చోడానికి,'' అంటూ చిందులుతొక్కసాగింది దుర్గమ్మ.

కృష్ణ, జయప్రద, నాయకా నాయికలుగా నటిస్తూన్న విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్ కలర్ — స్కోప్ చిత్రం "వియ్యాలవారి కయ్యాలు''కు కట్టా సుబ్బారావు దర్శకుడు. జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, నూలి రంగయ్య నిర్మాతలు. రావుగోపాలరావు, మాడా, సత్యేంద్రకుమార్, సారథి, సి. హెచ్. కృష్ణమూర్తి, పి. ఎల్. నారాయణ, ఎస్. వరలక్ష్మి, ఛాయాదేవి, జయమాలిని, జూనియర్ భానుమతి యితర పాత్రధారులు. జంధ్యాల సంభాషణలకర్త. సత్యం సంగీత దర్శకుడు.

క్షణం విరామంలేని దర్శకుడు దాసరి

"మూడు చిత్రాలు పూర్తయ్యే స్టేజ్‌లో ఉన్నాయి. మూడు చిత్రాలు కొత్తగా ప్రారంభం కానున్నాయి. రోజుకు 24 గంటలు చాలడంలేదు నాకు. రెట్టింపుగా ఆలోచించవలసివస్తోంది నేను. ఐ యామ్ ఫోర్స్‌డ్ టు థింక్ ట్వైస్!'' అన్నారు దాసరి నారాయణరావు నవ్వుతూ. పూర్తయ్యే స్టేజ్‌లో ఉన్నవి "కటకటాల రుద్రయ్య, శివరంజని, స్వర్గ్ — నరక్''. ఎ. ఎన్. ఆర్, జయచిత్ర, లత, మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, మోహన్‌బాబు, మాడా, జానకి, రమాప్రభతో అనూరాధాదేవి నిర్మించే లక్ష్మీ ఫిలిమ్ కంబైన్స్ సినిమాస్కోప్ వర్ణచిత్రం జూలై 31న అన్నపూర్ణ స్టూడియోలో ప్రారంభమైంది. మురళీమోహన్, చంద్రమోహన్, మోహన్‌బాబు, కాంతారావు, ప్రభ, జయలక్ష్మి, జి. నిర్మల మున్నగువారితో జగదీశ్ చంద్రప్రసాద్ నిర్మించే లలితా మూవీస్ "కోరికలే గుర్రాలయితే'' చిత్రానికి ఆగస్ట్ 16న పాటల రికార్డింగ్, 24న షూటింగ్ ప్రారంభం. నూతన తారాగణంతో, అన్నారావు నిర్వహణలో ఎం. కె. మావుళ్ళయ్య నిర్మించే శ్రీ లక్ష్మీనరసింహ ఇంటర్నేషనల్ ప్రయోగాత్మక వర్ణచిత్రం "సీతాకోకచిలుక'' త్వరలో ప్రారంభం కానుంది. ఎ. ఎన్. ఆర్. (ద్విపాత్రాభినయం), జయసుధ, ప్రభ, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, రమాప్రభ పాల్గొనే దేవర్ ఫిలిమ్స్ "రాముడు కాదు కృష్ణుడు'' అక్టోబర్ 5న ప్రారంభమవుతుంది.

జి. వి. జి





'ముగ్గురు మూర్ఖురాళ్ళు'లో ఒక దృశ్యం

పేజీ

పునాదిరాళ్ళు

సర్పంచ్ (గోకిన రామారావు) తన విహార మందిరానికి పిలిపించిన రాధ (కవిత) వంక తీక్షణంగా చూశాడు. "నా పేరు రఘురామయ్య. ఈ ఊరికి తల్లీ, తండ్రీ, దైవాన్నీ నేనే. తప్పు చేస్తే, ఏ తల్లీ ఊరుకోదు ఏ తండ్రీ క్షమించదు. ఏ దైవం శిక్షించకుండా మానదు."

"నే చేసిన తప్పేమిటండీ?"

"నేను నమ్మంటే రాకపోవడమే."

"అంటే – ఒక ప్రక్క చావుబతుకుల మధ్య ఓ ప్రాణం కొట్టుమిట్టాడుతుంటే వెళ్ళి కాపాడడం తప్పా? మీకు తలనొప్పిస్తే మందులిచ్చి పంపించడం తప్పా?"

"అయితే, ఈ గ్రామానికెందుకొచ్చావ్?"

"మీ మాట వినడానికి కాదు. మీరు చెప్పేది చేయడానికి కాదు. మీ మోచేతి నీళ్ళు తాగడానికి కాదు. మీ కింది బానిసగా బతకడానికి అంతకన్నా కాదు."

"సెబాస్! నా మొట్టమొదటి పరీక్షలో నెగ్గావ్. ఇంత ధైర్యం గల మనిషిని నేను పుట్టిందగ్గర్నించి ఇంతవరకు చూడలేదు. నాక్కావలసింది కూడా నీలాంటి మనిషే. అప్పుడే నా ఊరు బాగుపడుతుంది, నా కోరికా తీరుతుంది. నీ జీవితానికి ఏ లోటూ లేకుండా నేను చూస్తాను. కాని, నా మాట మాత్రం వింటూండాలి. నే చెప్పినట్టు చేస్తూ ఉండాలి. ఆదే ఏ తల్లయినా, తండ్రయినా, దైవమైనా కోరుకునేది."

"అయితే, ఒక్కటి మాత్రం మీరు మరచి పోయారు. మీరు తల్లీ, తండ్రీ, దైవం ఈ గ్రామానికే; నాకు మాత్రం కాదు."

షేక్ ఫజలుల్లాహక్ ఆర్వో కలర్‌లో నిర్మించే ధర్మ విజయా పిక్చర్స్ "పునాదిరాళ్ళు"కు దర్శకత్వం నెఱపుతూ, పాటలు కూడా రాసిన రాజకుమార్ గూడపాటి ఈ చిత్రం గురించి వివరిస్తూ, "అధికారం, హోదాను అడ్డుపెట్టుకొని నరరూపరాక్షసులుగా తయారైన పలుకుబడి దారులు – మంచిని, మానవత్వాన్ని పెంచే అమాయక ప్రజలపై చేసే హింసాకాండలకు అడ్డుగోడలు కట్టే విద్యార్థులైన నవయువకులే దేశానికి పునాదిరాళ్ళు – అని స్పష్టీకరిస్తుంది మా చిత్రం" అన్నారు.

ముగ్గురు మూర్ఖురాళ్ళు

డాక్టరు : అమ్మా, నేను ఎం. బి. బి. ఎస్. చదివింది వైద్యం చెయ్యడానికేగాని, వకీలు పని చేయడానికి కాదమ్మా!

చిన్న : అదికాదు డాక్టర్‌గారూ! మా నాన్నకు వైద్యం చెయ్యాలి.

డాక్టరు : ఏమిటి 'మీ నాన్న' అని ప్రత్యేకంగా చెబుతున్నావు? నేను మీ మామకేగాని, మీ నాన్నకు వైద్యం చెయ్యనని చెప్పానా?

బుల్లి : అదికాదు డాక్టర్‌గారూ! మా అత్త...

డాక్టరు : ఇందాక మా నాన్న ... ఇప్పుడు మా అత్త ... అసలేమిటి సంగతి?

పెద్ద : మా అత్త, మా నాన్నకు విషం పెట్టిందని మా అమ్మ చెప్పింది.

డాక్టరు : అలాగా? మీ నాన్నను తీసుకొని వస్తే, మందిస్తాను.

చిన్న : మా అత్త ఒప్పుకోదు.

డాక్టరు : అయితే, నేనే మీ ఇంటికి వస్తాను.

బుల్లి : దానికీ మా అత్త ఒప్పుకోదు.

డాక్టరు : మీ నాన్నను తీసుకొని రారు. నేనూ మీ ఇంటికి రాకూడదు వెనుక ఒకావిడ అందట – కొడుకు చావకుండా కోడలు ముండమొయ్యాలని. అలా వుంది మీ వాలకం.

పెద్ద : కాదు, డాక్టర్‌గారూ! మీరు ఆడవేషం వేసుకొనివస్తే, మా స్నేహితురాలని మా యింటికి తీసుకొనిపోతాం. మీరు వేషం వేస్తే, ఎంతో అందంగా వుంటారు

డాక్టరు : ఐసీ!

చిన్న : మీరు అచ్చంగా మా అభిమాన నటి కనకవల్లిలాగా వుంటారు.

డాక్టర్ : అయితే సరే...

అని ఉప్పొంగిపోతూ అలాగే కొయ్యబారి పోయాడు డాక్టర్ పాత్రలో నాగేష్. రచయిత, దర్శక నిర్మాత మహేష్ "కట్" అనేసరికి పెద్ద, చిన్న, బుల్లి పాత్రలు ధరించిన రమాప్రభ, విజయలలిత, జయమాలినితో పాటు సెట్‌లో వున్నవారంతా విరగబడి నవ్వారు. లావణ్య పిక్చర్స్ "ముగ్గురు మూర్ఖురాళ్ళు" చిత్రం విడుదలకు సిద్ధంగా వుంది.



'రాధా మాధవ్'లో సత్యనారాయణ

'నాలాగ ఎందరో'లో సుజాత, నారాయణరావు



* జి. వి. జి. పేజీ *

శ్రీరామరక్ష

గోపి (ఎ. ఎన్. ఆర్), రాధ (వాణిశ్రీ)ని దేవుని విగ్రహం దగ్గరికి లాక్కొచ్చాడు.

"రాధా, చూడు! నీకు నామీద నమ్మకం లేకపోవచ్చు. కాని, దేవునిమీదైనా నమ్మకం వుందా?"

"నీలాంటివాళ్ళను చూసింతర్వాత ఆ నమ్మకం కూడా పోయింది."

"కాని, నామీద నాకు నమ్మకముంది. ఆ నమ్మకంతోనే ఆనాడు ఏ దేవుని ఎదుట ప్రమాణం చేశానో – ఆ దేవుని ఎదుటే మళ్ళీ ప్రమాణంచేసి చెబుతున్నాను. నువ్వు కళ్ళతో చూసిందంతా నిజం కాదు; ఆ పెళ్ళి నేను చేసుకుందీ కాదు ... నేను ఏనాటికైనా నిన్నే పెళ్ళి చేసుకుంటాను ... రాధా! ఎందుకు నవ్వుతున్నావ్?"

"ఏడవలేక, గోపీ! నేను కన్నెపిల్లనేగాని, చిన్నపిల్లను కాను ... చిన్నపిల్లనుచేసి ఆ కన్నెపిల్లను చెరిచావు. ఆ ప్రయత్నం నాదగ్గర కూడా చెయ్యకు!" అంటూ వెళ్ళిపోయిన రాధ వంకే స్థాణువులా చూస్తూ నిలుచుండిపోయాడు గోపి.

తాతినేని రామారావు దర్శకత్వంలో 'మన' సత్యం నిర్మించిన అజయ్ ఆర్ట్స్ వారి "శ్రీరామరక్ష" వర్ణ చిత్రం త్వరలో విడుదల కానుంది.

మూడు పువ్వులు - ఆరు కాయలు

"జూలై 17న ప్రారంభమైన మా చిత్రం షూటింగ్ ఒకే షెడ్యూల్‌లో అనుకున్న ప్రకారమే పూర్తవుతోంది" అని తెలియజేశారు ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ అధినేతలలో ఒకరైన మిద్దె చంద్రకుమార్. ఆయనతోపాటు విజయకుమార్, జీవన్‌కుమార్, వెంకటరమణకుమార్‌లు ఈ చిత్ర నిర్మాతలు. విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలతోపాటు ద్విపాత్రలు నిర్వహిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ హీరో. సత్యనారాయణ, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, రాజబాబు, రమాప్రభ, హలం, పండరీబాయి ఇతర ముఖ్య పాత్రధారులు. మోదుకూరి జాన్సన్ సంభాషణల కర్త. సి. నారాయణరెడ్డి గీతాలకు సత్యం బాణీలు కూర్చారు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. నిర్వహణ : ఆర్. పద్మనాభం.

'ఎ' సర్టిఫికేట్ చిత్రం చూసిన బాలిక

బొంబాయి మెట్రో థియేటర్‌లో "పెద్దలకు మాత్రమే" సర్టిఫికేట్ పొందిన "సత్యం శివం సుందరం" చిత్రం తొలి ప్రదర్శనను బేబీ పద్మిని అనే బాలిక తిలకించింది. ఈ అమ్మాయి ఆ చిత్రంలో చిన్న జీనత్‌అమన్‌గా నటించింది... ఇంతవరకు జితేంద్రతో తప్ప తతిమ్మా అందరు హీరోల సరసన జీనత్ నటించింది. అలాగే మనోజ్‌కుమార్‌కు యింతవరకు కిశోర్‌కుమార్ ప్లేబాక్ పాడలేదు.



'రామచిలక'లో వాణిశ్రీ


ఈ 8 కారణాలకోసం...
అవతలనుండి
పొందించు మూత,
ఎక్కువ వండే స్థలావకాశం
అతి సులభముగా
ఉపయోగించుటకు మరియు
సురక్షితానికై పొందపరచబడింది
సాటిలేని సేఫ్టీ వాల్వ్,
మూడువిధాలుగా
రక్షించుతుంది
ఎక్కువ దార్ఢ్యం మరియు
దప్పంగానున్న అడుగు ఎక్కువ
కాలం వాడటానికి హామి
Prestige
ఐ. ఎస్. ఐ. మార్కు :
గుణవిశేషాలకు హామి
ఆహారంయొక్క
సత్వాంశములనూ, వాటి
సువాసననూ కాపాడుతుంది
దేశం నలుమూలల్లోనూ
సర్వీస్ కేంద్రాలు
4 లీటర్లనుండి 12 లీటర్ల వరకు
వివిధ సైజులు
భారతపు ప్రథమ ప్రెషర్ కుకర్
నేడు కూడా విపులంగా
ఉపయోగింపబడుతున్నది
Prestige
ప్రెస్టీజ్
టి టి. (ప్రైవేట్) లి.
బెంగళూరు–560 016

MCA/TT/50-Tel



'ఏది పాపం? ఏది పుణ్యం?'లో మాధవి

జి. వి. జి. పేజీ

కమలహాసన్ పేరుతో కథ !

కమలహాసన్ రచించినట్లు ఇటీవల కొన్ని తమిళ పత్రికల్లో కొన్ని కథలు పడ్డాయి. విచారించగా తేలిందేమిటంటే ఆ పేరున రాస్తున్నది శ్రీమతి మాలిని అనే మహిళ. కారణ మడిగితే "మగువల పేర్లతో ఎందరో మగవాళ్ళు కథలు రాస్తున్నప్పుడు నేను పురుషుని పేరుతో కథలు రాస్తే ఏం?" అందటామె.

కమలహాసన్ – జయచిత్ర పాల్గొన్న "వయసు పిలిచింది" తమిళ వెర్షన్ "ఇళమై ఊంజలాడుగిరదు" జూన్ 29న విళ్ళుపురం శాంతి థియేటర్‌లో ప్రదర్శింపబడుతున్న సమయంలో ఒక తమాషా జరిగింది. వాళ్ళిద్దరూ పాల్గొన్న 'ఉమ్మర్‌ఖయ్యాం' నృత్య నాటిక సీన్‌లో ప్రేక్షకులలోంచి దాదాపు ఇరవై మంది యువకులు లేచి, వెండితెర ముందు ప్లాట్‌ఫామ్‌పై ఆనందోత్సాహంతో నృత్యం చేశారట.

మెహమూద్ జోక్

"హీరో హీరోయిన్‌లు అమాంతంగా పెళ్ళాడేసుకొని, షూటింగ్ షెడ్యూల్స్‌ను అప్‌సెట్ చేసేస్తున్నారు. అందుకు నా సలహా ఏమిటంటే – వినోద్‌మెహ్రాను దుర్గాఖోటేతో, ధర్మేంద్రను లలితాపవర్‌తో నాయికా నాయకులుగా పిక్చర్లు తీసేస్తే, ఏ తొందరా వుండదు," అన్నాడట హాస్యనటుడు మెహమూద్ ఒక సందర్భంలో.

హిందీ నటుల అలవాట్లు

ఋషికపూర్ బుధవారాలనాడు మద్యం సేవించడు. విశేషమేమైనా ఉందా – అని అడిగితే, "అలాంటిదేమీ లేదు; కొందరు ప్రతి రోజూ ఏదో ఒక పాడు అలవాటును మానేస్తారటకదా? సాధారణంగా బుధవారాలనాడు ఎవ్వరూ ఎలాంటి నియమాలూ పాటించరు. అందుకే ఆ రోజును ఎన్నుకున్నాను" అంటాడు. తద్విరుద్ధంగా విలన్ పాత్రలు ధరించే అమ్జద్‌ఖాన్‌కు మద్యం అలవాటు లేదుగాని, విపరీతంగా టీ తాగుతూంటాడు. గంటకు 5 గ్లాసుల (కప్పులు కాదు) టీ తాగుతాడు. టీలో యాలకుల పొడి ఉండాలి. సుష్టుగా భోంచేస్తాడు. ఒకసారి నాలుగు ప్లేట్ల బిర్యానీని అమాంతంగా స్వాహా చేసేశాడట.



మా ఇంటి దేవత

మందారం (నాగశ్రీ) ఇచ్చిన ఉత్తరాన్ని అమితోత్సాహంతో చదవసాగింది శోభ (పద్మప్రియ).

"ఎన్నో మధురభావాలు మనసంతా నిండి ఉన్నాయి. కాని, మాటల దగ్గరికి వచ్చేసరికి అక్షరాలే కరువవుతున్నాయి..." అని చదివాక తెల్లబోయింది.


"యేటండీ, మీలో మీరే ముచ్చటపడి పోతున్నారు! ఏం రాశారేటి అయ్యగారు?"

"నిలువునా గొయ్యి తీసి నిన్ను పాతేయ మన్నారు. ఏమే! ఉత్తరం ఇచ్చానని అబద్ధమాడి, నా ఉత్తరాన్నే నాకు తీసుకొస్తావా?"

"అమ్మా! మనుత్తరమేనా యిది? అయితే, అయ్యగారు రాసిన ఉత్తరం ఆ కొండముచ్చోడు పట్టుకుపోయాడు. అదేనండి – మురళిబాబుగారి నౌఖరు."

శోభ అమాంతంగా కొయ్యబారిపోయింది.

పద్మనాభం స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించిన చిరంజీవి చిత్రవారి "మా ఇంటి దేవత"లో కృష్ణ, హరనాథ్, జమున, కాంతకుమారి, పద్మనాభం, గెస్ట్‌లుగా రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.





'మనవూరి పాండవులు'లో భాస్కర్, ప్రసాద్‌బాబు, మురళీమోహన్, చిరంజీవి, భానుచందర్

సినిమా విశేషాలు

నెగ్గాడు అందగాడు

సినిమా పేరు కాదు సుమా! అందగాడు అని ప్రేక్షకులచేత, పరిశ్రమచేత ముక్తకంఠంతో అనిపించుకున్న, అగ్రశ్రేణి కథానాయక నటుడు జులై 26న, బుధవారం రోజున నెగ్గాడు.

నెగ్గడం అలా...యిలా కాదు, ఫస్టుక్లాసులో ఉత్తీర్ణుడయ్యాడు. రెండు సంవత్సరాల నుంచి పట్టిన దిష్టి జులై 26తో పరిహారం అయ్యింది.

తెలుగు చలనచిత్ర రంగంలో "అజాత శత్రువు ... అందరికీ మిత్రుడు," అని కీర్తింప బడుతున్న సమత అధినేత చటర్జీగారి మంచితనానికి ప్రేక్షకులు తమ హృదయంలో స్థానం వుందని, జులై 26న నిరూపించారు.

"మల్లెపూవు" వర్ణ చిత్రం, అందరినీ ఆకర్షిస్తూ, ఆకట్టుకుంటూ వుండడానికి బలీయమైన కారణం ఒకటుంది. "అందరి సమిష్టి కృషి"

మంచి చిత్రాలను అప్పుడు, యిప్పుడు, ఎప్పుడు ఆదరిస్తాము అని ప్రేక్షకులు నిర్మాతలకు కనువిప్పు కలిగించారు ... "మల్లెపూవు" చిత్రానికి విజయాన్ని అందించి.

← 'కుమార రాజా'లో మోహన్‌బాబు, సత్యనారాయణ, గిరిబాబు

శోభన్ చిత్రాలు

విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, ప్రముఖ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి, జనప్రియ దర్శకుడు శ్రీ రాఘవేంద్రరావు కలిపి రూపొందించిన మనోహర చిత్ర కావ్యంగా "రాధాకృష్ణ" వర్ణ చిత్రాన్ని పేర్కొనాలి.

నవలా నాయక పోషణలో "అందెవేసిన చేయి" అని "జీవనతరంగాలు...బలిపీఠం" ద్వారా నిరూపించిన శోభన్‌బాబు "రాధాకృష్ణ" చిత్రంలో మరింత గొప్పగా నటించారని తెలియవచ్చింది. ఈ నవలా చిత్రంలో జయప్రద నాయిక కావడం... మరొక అదనపు ఆకర్షణే మరి.

కొత్త చిత్రాలు

మన అందాల నటుడికి మంచి ప్రారంభమైంది. ఇక రథం ఆగదు. స్టార్ట్ టు ఫినిష్‌గా రేసు పందెంలో నెగ్గగల కాలం ... శోభన్‌బాబును వరించింది. "రాధాకృష్ణ" చిత్రం నూరురోజుల వైభవాన్ని చవి చూస్తుంది.

సురేష్ అధినేత శ్రీ రామానాయుడు, కౌముదీ పిక్చర్స్ అధినేత శ్రీ ఎస్. ఎస్. రెడ్డి నిర్మిస్తున్న స్కోప్ వర్ణ చిత్రాలు...శోభన్‌బాబుకు వన్నె తెచ్చే చిత్రాలుగా వుండగలవు.

అదే బాపినీడు ప్రత్యేకత !

"విజయ", "నీలిమ" పత్రికల సంపాదకుడు శ్రీ బాపినీడు చక్కటి అయిడియాలున్న పత్రికాధిపతి మాత్రమే కాదు, చక్కటి అభిరుచి వున్న చిత్ర నిర్మాత కూడా. ఎందుకంటారేమో! "బొమ్మరిల్లు" చిత్రం పబ్లిసిటీ ఒక్కటి చాలు వారి వెరైటీ టేస్టును గూర్చి చెప్పడానికి. మరో క్రొత్త విధానాన్ని పాటించారు బాపినీడు "బొమ్మరిల్లు" శతదినోత్సవ సందర్భంలో. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, వార్ని ఎవరైతే చిత్ర పరిశ్రమకు పరిచయం చేసారో వారిచేతనే బహుమతి ప్రదానం చేయించారు. ఇది వెరైటీయేగదా! సాధారణంగా శతదినోత్సవ సభలంటే వుపన్యాసాలుంటాయి, వుత్ప్రేక్షలుంటాయి, ఉపోద్ఘాతాలుంటాయి. కానీ "బొమ్మరిల్లు" చిత్ర శతదినోత్సవ సభలో ఉపన్యాస ప్రసంగాలు లేవు, అధ్యక్షోపన్యాసం తప్ప. "బొమ్మరిల్లు" శతదినోత్సవ సభకు ప్రజా దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు అధ్యక్షత వహించి, నిర్మాతను, నటీనటులను, సాంకేతిక నిపుణులను తగు రీతిలో అభినందించారు. "బొమ్మరిల్లు" చిత్ర దర్శకుడు శ్రీ రాజాచంద్రను మనసారా ఆశీర్వదించారు. స్కోప్ కాకపోయినా, కలర్ లేకపోయినా, భారీ తారాగణం వుండకపోయినా, చక్కటి కథతో, అతి చక్కని చిత్రీకరణతో నలుపు — తెలుపులో నిర్మింపబడినప్పటికీ చిత్రం విజయవంతమవుతుందని "బొమ్మరిల్లు" నిరూపించింది అన్నారు వుద్వేగంతో శ్రీ దాసరి. శ్రీ యం. వి. యల్. స్వాగతంతో ప్రారంభమైన ఈ సభకు పరిశ్రమ ప్రముఖులు, పాత్రికేయులు విచ్చేసారు. లక్ష్మీ ఫిలింస్ శ్రీ రాఘవేంద్రరావు, "బొమ్మరిల్లు" చిత్ర నిర్మాత శ్రీ మాగంటి రవీంద్రనాథచౌదరి తండ్రిగారు శ్రీ సీతారామరాజు, శ్రీ దాసరి నారాయణరావు, నటీనటులు, సాంకేతిక నిపుణులు సభావేదిక నలంకరించారు. ప్రతి విషయంలో వెరైటీ చూపిస్తూ వస్తున్న విజయబాపినీడుగార్ని "వెరైటీ బాపినీడు" అంటే అభ్యంతరం వుండదనుకుంటా.

అక్టోబరు నుంచి కొత్త చిత్రం

శ్రీ దాసరి వద్ద శిశ్రూష చేసి, గురువు మెచ్చిన శిష్యుడు అనిపించుకున్న రాజాచంద్రకు మూడు చిత్రాల దర్శకత్వం వచ్చినట్టు వార్త.

వినిపిస్తున్న మూడుగాక, శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అక్టోబరులో ప్రారంభించనున్న లఘు బడ్జెట్ చిత్రానికి రాజాచంద్ర దర్శకత్వం వహిస్తారు.

ఎంత ఎదిగినా... మాతృ సంస్థపట్ల కృతజ్ఞత కలిగివుండాలని, ఆ గుణం రాజాచంద్రకు వుంటుందని ఆశిద్దాం.

శ్రీ మురళీమోహన్ కథానాయకుడుగా నటించనున్న శ్యాంప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌కు జంధ్యాల, చక్రవర్తి సంభాషణాన్ని, సంగీతాన్ని సమకూర్చగలరని తెలిసింది.

సినిమా

అగ్రశ్రేణి సంస్థలకు దాసరి దర్శకత్వం

''విజయా పిక్చర్స్, దేవర్ ఫిలింస్, సహతా ప్రొడక్షన్స్, విజయమాధవీ పిక్చర్స్, ప్రసాద్ ప్రొడక్షన్స్, లక్ష్మి ఫిలిం కంబైన్స్'' వంటి ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలకు, ''ప్రజా దర్శకుడు'' శ్రీ దాసరి దర్శకుడు కావడం... ప్రేక్షకులలో ఆయనకున్న ఆదరణను, ఫాలోయింగును సూచిస్తున్నది.

తెలుగు నిర్మాతలేగాక, హిందీ చిత్ర నిర్మాతలు కూడా దాసరిగారిని వధువుగా ఎంపిక చెయ్యడం... గమనార్హం.

ఈ కలం యింతటి వైభవ దర్శకుడ్ని చూడలేదేమో! ఇంత వైభవాన్ని అనుభవించినా, దాసరిగారిలో వినయం... విధేయత... వినమ్రత ఆవగింజయినా తగ్గలేదు. అదే ఆయనకు ''శ్రీరామరక్ష''.



'కొత్త కోడలు'లో చంద్రమోహన్, రోజారమణి

ఆనాడు "స్వర్గం - నరకం", ఈనాడు "సీతాకోకచిలుక"

ఆనాడు ''స్వర్గం—నరకం'' క్రొత్తవాళ్లతో నిర్మింపబడి క్రొత్త ఒరవడికి నాందీ పలికింది. విజయ శంఖం పూరించింది. ఆ చిత్ర దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు. ఆ చిత్ర నిర్మాత శ్రీ యం. కె. మావుళ్లయ్య. ఈనాడు ఆ మావుళ్లయ్యగారే ఈ దాసరి నారాయణరావుగారి దర్శకత్వంలో క్రొత్తవాళ్లతో ''సీతాకోకచిలుక'' అనే ప్రయోగాత్మక చిత్రాన్ని తలపెట్టారు. ''స్వర్గం - నరకం'' చిత్రానికి ఇంటర్వ్యూలు జరిపినట్టే, ''సీతాకోకచిలుక'' చిత్రానికి కూడా జరుపుతున్నట్టు ప్రజాదర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు చెప్పారు.

శ్రీ లక్ష్మీనరసింహా ఇంటర్నేషనల్ పతాకంపై, శ్రీ దాసరి నారాయణరావు సమర్పణలో శ్రీ మావుళ్లయ్య నిర్మించే ఈ వర్ణచిత్రానికి కె. యస్. మణి (కెమెరా), సత్యం (సంగీతం), భాస్కరరాజు (కళ), బాలు (కూర్పు), అన్నారావు (నిర్మాణ నిర్వహణ) సాంకేతికవర్గం.

దాసరి దర్శకత్వంలో ఫటాఫట్

శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో లోగడ ''స్వర్గం—నరకం'' చిత్రంలో నటించింది ఫటాఫట్ జయలక్ష్మి. కొన్నేండ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు శ్రీ లలితా మూవీస్ రంగుల్లో నిర్మిస్తున్న ''కోరికలే గుర్రాలైతే'' చిత్రంలో ఫటాఫట్ ఒక నాయికగా నటిస్తోంది. ఈ చిత్రం శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఆగస్టు 24 నుండి షూటింగ్ జరుపుకుంటుంది. తిరుపతిలో షూటింగ్ జరుపుకునే ఈ వర్ణచిత్రానికి శ్రీ జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మాత.

ఏ. వి. యం లో ఎన్టీఆర్ చిత్రం ప్రారంభం

డాక్టర్ ఎన్. టి. ఆర్. హీరోగా శ్రీ భాస్కర చిత్ర నిర్మిస్తున్న భారీ వర్ణచిత్రం జులై 31వ తేదీ ఏ. వి. యం. స్టూడియోలో ప్రారంభమైంది. కళాభినేత్రి కథానాయికగా నటించే ఈ చిత్రానికి మాటలను గొల్లపూడి, సంగీతాన్ని మాష్టర్ వేణు, కళను గోఖలే, కెమెరాను రెహమాన్, నిర్మాణ నిర్వహణను ఎ. బి. యల్. ప్రసాద్ సమకూరుస్తున్నారు. దేవిక, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, మిక్కిలినేని, పుష్పకుమారి తదితర పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రం షూటింగ్ అన్నపూర్ణ ఫిలింస్ శ్రీ కృష్ణప్రసాద్ (క్లాప్), ఎన్. టి. ఆర్. గారి కుమార్తె పురందరేశ్వరి (స్విచ్ ఆన్) చేతుల మీదుగా ప్రారంభమైంది. శ్రీ ఏ. పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నపూర్ణా విడుదల.

ముఖ్యమంత్రి ప్రారంభించిన అక్కినేని ... దాసరి చిత్రం

లక్ష్మి ఫిలిం కంబైన్స్ స్కోప్‌లో ప్రారంభించిన వర్ణచిత్రానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి స్విచ్ ఆన్ చేశారు. తొలి షెడ్యూలు అన్నపూర్ణా స్టుడియోస్‌లో 15 రోజులు జరిగింది.

డా. నాగేశ్వరరావు కొత్తతరహా పాత్రను పోషిస్తున్న యీ స్కోప్ వర్ణచిత్రానికి జి. కె. వెంకటేష్ సంగీతాన్ని, కె. ఎస్. మణి ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు.

శ్రీ దాసరి కథ, సంభాషణం, చిత్రానువాదం, దర్శకత్వం నిర్వహిస్తున్న యీ స్కోప్ వర్ణచిత్రంలో జయచిత్ర, లత, మురళీమోహన్, మోహన్‌బాబు, కె.వి. చలం, మాడా, ప్రభాకరరెడ్డి, మరియు అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు.

శ్రీమతి ఎస్. ఆర్. అనురాధాదేవి నిర్మిస్తున్న, శ్రీ విజయకుమార్ నిర్మాణత వహిస్తున్న యీ చిత్రంలో ''రెడీ''గా అక్కినేని నటించడం... గమనార్హం.

మల్లెపూవు హీరోతో మల్లెమాల చిత్రం ప్రారంభం

మల్లెమాల సుందరరామిరెడ్డిగారు కౌముదీ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న భారీ వర్ణచిత్రం ''రామబాణం'', ''మల్లెపూవు'' హీరో శ్రీ శోభన్ బాబుతో జులై 30న వాహినీలో ప్రారంభమైంది. శ్రీ కె. ఎస్. ఆర్. దాస్ స్విచ్ ఆన్, శ్రీ టి. వి. కె. శాస్త్రి క్లాప్ చేయగా, మొదటి దృశ్యాన్ని శోభన్‌బాబుతో చిత్రీకరించారు కెమెరామెన్ పి. యస్. ప్రకాష్. శోభన్‌బాబు, జయప్రద, కృష్ణంరాజు, లత, సత్యనారాయణ, జమున, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, నాగేష్ ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ సెంటిమెంటల్ సస్పెన్స్ చిత్రానికి కథను భీశెట్టి, జయంపు కృష్ణ; మాట, పాటలను మల్లెమాల; సంగీతాన్ని సత్యం, ఛాయను పి. యస్. ప్రకాష్ సమకూరుస్తున్నారు. అనుభవశాలి ఈశ్వరరెడ్డి దర్శకత్వంలో రూపొందింపబడుతున్న ఈ రంగుల చిత్రం విజయ విడుదల.

కష్టాన్ని నవ్వుగా భావించే దంపతుల కథ

పూర్ణోదయ ఆర్ట్ క్రియేషన్స్ రంగుల్లో నిర్మిస్తున్న కుటుంబగాథా చిత్రానికి గమ్మత్తయిన పేరు పెట్టారు. ''తాయారమ్మ...బంగారయ్య''.

ఎన్ని కష్టాలొచ్చినా, వాటిని దిగమ్రింగి, నవ్వుతూ జీవనాన్ని సాగించే పుణ్యదంపతుల కథే ''తాయారమ్మ...బంగారయ్య''.

శ్రీ ఏడిద నాగేశ్వరరావు, శ్రీ ఏ. శ్రీరాములు నిర్మిస్తున్న యీ చిత్రానికి భాస్కరరావు ఛాయను, చక్రవర్తి సంగీతాన్ని, జంధ్యాల రచన్ను నిర్వహిస్తున్నారు.

తాయారమ్మగా ''షావుకారు'' జానకి, బంగారయ్యగా సత్యనారాయణ నటిస్తున్న యీ వర్ణచిత్రంలో చంద్రమోహన్, రంగనాథ్, రాజబాబు, అల్లు రామలింగయ్య, మాడా, శరత్ బాబు, జి ఎస్. ఆర్. మూర్తి, సంగీత, మాధవి, ఛాయాదేవి, జయ ప్రధాన పాత్రధారులు.

ఈ చిత్రానికి కథ, చిత్రానువాదం, దర్శకత్వాన్ని శ్రీ కొమ్మినేని నిర్వహిస్తున్నారు.



దర్శకత్వం: ఎస్.డి.లాల్


సమర్పణ: వై. నాయుడమ్మ

నిర్మాతలు: వై. లక్ష్మయ్య చౌదరి, సి.యస్.రాజు

సినిమాస్కోప్
ఈస్ట్‌మన్ కలర్

NAVRANG

ఆంధ్ర: పూర్ణా పిక్చర్స్. సీడెడ్: నవభారత్ ఫిలింస్. నైజాం: ఉషా ఫిలింస్. కర్నాటక: ఆరాధన కంబైన్స్. ఒరిస్సా: సాయిలక్ష్మీ ఫిలింస్



'కటకటాల రుద్రయ్య'లో జయసుధ, రామకృష్ణ

సినిమా

చిట్టెమ్మకు 'కళాజ్యోతి' బిరుదు ప్రదానం

''చిట్టెమ్మ''గా విశేష ప్రజాదరణ పొందిన కుమారి జయచిత్రను ఇటీవల గూడూరు కాళిదాస కళానికేతన్ వారు ''కళాజ్యోతి'' బిరుదు ప్రదానంతో సత్కరించారు. శ్రీ గౌస్‌భాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కార సభకు ప్రముఖ నిర్మాత, సహజకవి శ్రీ యం. యస్. రెడ్డి విచ్చేసి, సన్మానపత్రంతో, సరళవాక్కులతో జయచిత్రను సత్కరించి ఆశీర్వదించారు. ఈజీ నటనతో ఎదుటివాళ్లకు ఈర్ష్య కలిగించేవిధంగా నటించ గలిగిన సామర్థ్యం వున్న కుమారి జయచిత్రకు ''కళాజ్యోతి'' బిరుదు అర్హమైనదే.

జనావళికి చిల్లరకొట్టు చిట్టెమ్మ చిత్ర నిర్మాత కృతజ్ఞతలు

''చిల్లరకొట్టు చిట్టెమ్మ'' చిత్రం 225 వ దినోత్సవం ఇటీవల మద్రాస్‌లో జరిగింది. ఈ సభకు శ్రీ పి. పుల్లయ్య, శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ ఏ. యన్. ఆర్. కర్తలుగా వ్యవహరించి, చిత్ర దర్శకుడు శ్రీ దాసరిని, నటీనటులను, సాంకేతిక నిపుణులను, నిర్మాత అభిరుచిని పరిపరివిధాల ప్రశంసించారు. ఆ చిత్ర నిర్మాత శ్రీ ఆర్. యస్. రాజు పోరూరు వాస్తవ్యులు. సాధుస్వభావులు. కథాబలం వున్న చిత్రాలనే నిర్మించాలనే పట్టుదలగలవారు. అందుకు ఎన్ని కష్టాలనైనా, నష్టాలనైనా ఎదుర్కోవడానికి శంకించనివారు. ''ప్రేక్షకుల ఆశీస్సులే మా పెట్టుబడికి శ్రీరామరక్ష. వారి ఆదరాభిమానాలే మా భవిష్యత్తుకు బంగారు బాట'' అంటారు శ్రీ ఆర్. యస్. రాజు. ''చిట్టెమ్మ'' చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షక మహాశయులందరికీ పత్రికాముఖంగా తన కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు రాజుగారు.

తర్వాతి చిత్రం గూర్చి ప్రశ్నించినపుడు, సరైన కథ దొరకలేదని, అందుకే ఈ జాప్యమని, కథనుబట్టి అది భారీ చిత్రమో, బడ్జెట్ చిత్రమో నిర్ణయించడం జరుగుతుందని శ్రీ ఆర్. యస్. రాజు చెప్పారు. ''సూపర్‌స్టార్''తో చిత్రం తీయాలనే తలంపు శ్రీ రాజుకు వున్నట్టు తెలుస్తూంది. విజయ విహారం చేస్తున్న ఆ సూపర్‌స్టార్ యుగపురుషుడంటే మీ కర్థమవుతుందనుకుంటాను.

– జనప్రియ ★

ఇప్పుడు! చురుకైన జీవనంకోసం శక్తినిచ్చే యింధనాన్ని సేవించండి.



బూస్ట్

మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు

రైలు మోస్తరుగానే మీకు కూడా ప్రతీ రోజు ఉత్సాహంగా ప్రారంభించేందుకు ఇంధనం కావాలి. అందుచేతనే ప్రతీ ఉదయం మీరు బూస్ట్ సేవించాలి.

మీరు చకచకా పనులు చేసుకొనడంలో మీకు తోడ్పడే శక్తిదాయకమైన ఇంధనం. ముఖ్యంగా పనిలోను, ఆటల్లోను అదనంగా శక్తిని పెంపొందించే మీ పిల్లలకు ఇది కావాలి.

వారికి బూస్ట్ యివ్వండి. ఇది మాల్ట్ చాకొలెట్ మిల్క్ డ్రింకు. పౌష్టికాహారం గురించి సంపూర్ణంగా తెలిసిన 'హార్లిక్స్' ఉత్పత్తిదారులు తయారు చేసింది.

సంపన్నమయిన క్రీముతో కూడిన బూస్ట్ మీకు మరింతగా శక్తినిస్తుంది. ఎందుచేతనంటే ఇది సంపూర్ణమయిన మీగడ పాలతోను, గోధుమతోను, బార్లీ మాల్ట్‌తోను, కోకోతోను తయారయింది

బూస్ట్‌లో మీ పిల్లల పెరుగుదలకుగాను, ఇటువంటి మరే ఇతర చాకొలెట్ డ్రింకులోను లేనంత ఎక్కువగా పౌష్టిక పదార్థాలు ఉన్నాయి

అంతేకాదు బూస్ట్‌కి, మీ కుటుంబమంతా కూడా యిష్టపడే క్రీమ్ మాల్ట్ చాకొలెట్ రుచి సువాసన ఉన్నాయి. బూస్ట్, మీ రోజుని ప్రారంభించేందుకు ఖచ్చితమైన మార్గం-ప్రతీ రోజు

రెండు సైజులలో లభిస్తుంది

'హార్లిక్స్' ఉత్పత్తిదారులనుంచి.

3 4575-TEL-

ఈనాటి వనితాలోకం!

ఇదేనా ? స్త్రీకుండే విలువ ?!

సాహిత్యం సమాజానికి దర్పణంవంటిది.

గురజాడ వారి "పుత్తడి బొమ్మ పూర్ణమ్మ" ఆనాటి బాల్యవివాహం, కన్యాశుల్కం వంటి దురాచారాల దుమ్ము దులుపుతుంది. "దేశమంటే మట్టి కాదోయ్" అంటూ నేటికీ ప్రబోధిస్తున్న గీతిక, ఇతర దేశభక్తి గీతాలు ఆనాటి స్వాతంత్ర్య సమరోత్సాహాన్ని సూచిస్తూ నేటి యువతను సైతం ఉత్తేజితులను చేస్తాయి.

రచనలు ముందు తరాలవారికి కూడా సందేశం అందించేటట్లుగా రూపొందించబడాలి. కనీసం సమకాలీన సామాజిక వ్యవస్థలోని లోటుపాట్లను చూపలేనప్పుడు సాహిత్యపు విలువలేని ఆ రచన వ్యర్థం.

నేడు పుంఖానుపుంఖాలుగా వెలువడుతున్న నవలలు, కథలు, నాటికలు గేయాలు మనస్సుగుణని భాషాసాహిత్యపు శాఖోపశాఖలలో కమలకందుగ చేసే ఫలపుష్పాలు, పాఠకుల అభిరుచులకు తగినట్లు వైవిధ్యం గల ఇతివృత్తాలతో వెలువడుతున్నాయి. కాని తన దేశాన్నిగాని, తన జాతిని గాని న్యూనత పరచే రచనలు మొక్కకు పట్టిన చీడ వంటివి. అట్టి రచనలు సర్వత్రా, సర్వదా గర్హనీయాలు.

ఈ మధ్య వెలువడిన కొన్ని కథలలో భారతస్త్రీకి దిద్దిన రూపం చదువరులను బాధించక మానదు.

తన కిష్టంలేని పెళ్ళికావడం వల్లో, భర్త నిరాదరణవల్లో, అనారోగ్యస్థితివల్లో అసంతృప్తిచెంది, తన అభిరుచులకు తగిన వ్యక్తితో, తనభర్త కళ్ళుకప్పి, సంబంధం ఏర్పరచుకోవడం ఇతివృత్తంగా కలిగిన కథలు చాలా చదివాను. వీటిలోని స్త్రీలు వ్రైలితలలు నేర్పున్న నాగరికత కోసం ప్రాకులాడే సొసైటీ లేడీసు కారు, అనాగరికంగా బ్రతికే అడవిజాతి స్త్రీలు కారు, సభ్య సమాజంలోని సామాన్య మధ్యతరగతి స్త్రీలు. నైతిక విలువలకు ప్రాధాన్యతనిచ్చి ప్రాకులాడే భారతదేశంలో అటువంటి స్త్రీలు అరుదు అని నానమ్మకం.

మాయ మాటలకు మోసపోయిన వారున్నారు మరే ఆధారంలేక పతనమైన వారున్నారు. కాని, ఆధారం, భద్రత కలిగి పిల్లాపాపలతో సుఖంగాఉండే ఏ సంసారస్త్రీ అంతగా దిగజారదు. అత్యల్ప సంఖ్యలో ఉండే సొసైటీ లేడీసు దాన్ని ఫాషనుగా తలుస్తారు. కాని భారతస్త్రీ అన్నప్పుడు ఈ సొసైటీ లేడీలను కాదు మనం ఉదహరించేది సామాన్య సగటు స్త్రీని.

అనారోగ్యం వంటి పైనుదహరించిన కారణాలవల్ల ఒకభర్త ఆ విధంగా దిగజారవచ్చు కానీ ఒకస్త్రీ అలా పతనమవ్వడం సాధారణ విషయం కాదు. ఆమె సంఘానికి భయపడుతుంది, నైతిక విలువలకు ప్రాధాన్యతనిస్తుంది, పాపభీతి కలిగి ఉంటుంది.


అత్తవారి దౌష్ట్యాలను, భర్త, పిల్లల నుండి నిరాదరణను సైతం సహించి ఆమె జీవిస్తుంది. కానిశృంఖలాలను తెంచుకుని బరితెగించే సాహసం ఆమెకు లేదు. ఎంత అసంతృప్తి ఐనా ఆమెను ఇట్టి చర్యకు ప్రోత్సహించదు. ఏ నాడు ఆ ఆకర్షణకు లొంగుతుందో ఆ నాడుఆమె భారతస్త్రీ అనిపించుకోడానికి అనర్హురాలు.

రచయితలు అందించేసందేశం ధైర్యంగా "అలాగే దిగజారమని ఐతే" అది చాలా గర్హనీయం.

నూటికో కోటికో ఒక్కరుగా ఉండి, భారతస్త్రీ ప్రతిష్ఠకే కళంకం తెచ్చే, అట్టి స్త్రీ పాత్రలను ప్రదర్శించి భావితరాల వారికి, భారతస్త్రీని పతనమైన వ్యక్తిగా చూపడం, స్త్రీజాతిని న్యూనత పరచడం భావ్యంకాదు. ఇటువంటి రచనలను పత్రికలు, ప్రకాశకులు ప్రోత్సహించరాదు.


ఇలాంటి రచనలు చదివితేబాధ కలుగుతుంది, "ఇదేనా స్త్రీకుండే విలువ !" అనిపిస్తుంది.

— ఏ గిరిజ



మీరు గృహిణిగా ఎంత శక్తి ఉత్సాహములుగలవారు?

(ఈ పట్టీకి ఎదురుగా గుర్తుపెట్టి చూచుకోండి)



ఉదయము గం॥ 7 లు మీరు లేస్తూనే అలసటగా ఉన్నారా? మీ పిల్లల్ని ప్రొద్దున్నే ఉండే ఉత్సాహములో నవ్వుతూ పలకరించలేక పోతున్నారా? మీ పరిస్థితిని పట్టీమీద గుర్తుపెట్టండి.

ఉదయము గం॥ 9లు మీ పిల్లల్ని స్కూలుకి పంపించేసి వేరే యింటి పనిని మొదలు? పెట్టేరు. చికాకుగా ఉందా? పని మధ్యలో విశ్రాంతి తీసుకోవలసి వస్తోందా?

ఉయము గం॥ 11 లు బట్టలు ఉతకడము అటుంది. వంట తయారతోంది, ఇంకా రోజంతా ఉండవలసిన శక్తి తగ్గిపోయినట్టు అనిపిస్తోందా?

రాత్రి గం॥ 7 లు పిల్లలు గోల చేస్తున్నారు. మీ శ్రీవారు పనిచేసి యింటికి వచ్చేరు. మీరు ఆదర్శపత్నిగా తల్లిగా మీ పనులను నిర్వహిస్తున్నారా? ఎలా ఉన్నారో గుర్తు పెట్టండి.



ఈ క్రింది అంశములు మీరు ఎలా ఉన్నారో చూచుకొనుటకు, మీ పరిస్థితిని మెరుగు చేసుకొనుటకు తోడ్పడతాయి.

1. రోజులో ఎప్పుడైనా మీరు సగటు కంటె తక్కువగా ఉన్నారని గుర్తుచూస్తే మీరు విటమిను లోపముతో బాధపడుతున్నారనుటకు అవకాశములు ఉన్నాయి. అలసట, చికాకు, అశ్రద్ధ ఇవి అన్నీ విటమిను లోపముయొక్క చిహ్నములే. అశ్రద్ధ చేస్తే యింకా ఎక్కువ కావచ్చును.
2. ఈ చిహ్నములు కనిపిస్తున్న ప్రథమ దశలోనే విటమిన్లు మరియు ఖనిజ లవణములు సరియైన పరిమాణములలో ఉండేలా చూచుకొని బాగుచేసుకొనే అవకాశము ఉంది.
3 మీకు డాక్టర్లు ఏ విటమిన్లు మరియు ఖనిజ లవణములు సిఫార్సు చేస్తారో అవి విటమినెట్స్ ఫోర్టెలో ఉన్నాయి.
4. విటమినెట్స్ ఫోర్టెలో మీ దేహమునకు ప్రతి రోజు అవసరమైన 11 విటమిన్లు 5 ఖనిజ లవణములు ఉన్నాయి.
5. ఒక విటమినెట్స్ ఫోర్టెను ప్రతి రోజూ వేసుకోండి, మీరు రోజంతా శక్తి ఉత్సాహములతో ఉంటారు.

ROCHE


విటమినెట్స్ ఫోర్టె

ట్రేడ్ మార్కు

రోజంతా శక్తి ఉత్సాహములతో ఉండండి ఒక్క విటమినెట్స్ ఫోర్టె వేసుకోండి



RP. 2371A



మాయాజాలం మతికట్టు



ఇంద్రజాల ప్రదర్శనలు యివ్వడం విషయంలో కొన్ని ప్రక్రియలు ప్రదర్శించే సమయంలో అయిటమ్ రక్తికట్టేలా ఆడియన్స్‌ని పూర్తి క్ష్యయిమాక్సులోకి తీసుకువెళ్ళి, వెంటనే క్షణం కూడా ఆలస్యం చేయకుండా మరో అయిటమ్‌ని ప్రదర్శించడం కానీ, లేదా వేరే కబుర్లలో పెట్టడం కానీ, లేదా కర్టెన్ వేసేయడం చింతైనా అవసరం.

మధ్యాహ్నం 1 గంటయింది. క్రిష్ణా ఎక్స్‌ప్రెస్ విజయవాడ స్టేషన్‌లో ఆగింది

రోటరీ డిస్ట్రిక్టు కాన్ఫరెన్సు యీసారి విజయవాడ రోటరీ ఆడిటోరియంలో ఏర్పాటుచేశారు

విజయవాడలో తెలుసున్న మిత్రులు, శ్రేయోభిలాషుల సంఖ్య అనంతం. విజయవాడలో ఏ కాలనీలో చూచినా నా బంధువులే. పైగా కొంతమంది మిత్రులు వాళ్ళని ఆహ్వానించకుండా విజయవాడలో అడుగుపెట్టి ప్రోగ్రామ్ యిస్తే తక్షణం మెజిషియన్లుగా మారి మీదపడి నన్నే మాయం చేస్తామని శపథం కూడా చేశారు

సరే కొద్ది క్షణాల్లో మా కారు రోటరీ గెస్టుహౌస్ ముందు ఆగింది.

సాయంకాలం 4 గంటలవరకు విశ్రాంతి తీసుకుని, పిలవకపోతే శపించబోయే మిత్రుల జాబితా తీసి సాయంకాలం ప్రోగ్రామ్‌కి రమ్మని ఆహ్వానిస్తూ అందరికీ ఫోన్‌కాల్సు కొట్టాను.

సాయంత్రం 6 గంటలయింది. విజయవాడ రోటరీ ఆడిటోరియం డెలిగేట్లతోనూ, ఆహ్వానితులతోనూ, మాంచి కోలాహలంగా వుంది.

సభానంతరం వినోద కార్యక్రమంగా నావంతు వచ్చింది.

'బాఫ్లింగ్ వైన్ గ్లాస్'

క్లబ్‌వారు నా గురించి నాల్గు పరిచయ వాక్యాలు చెప్పడం అయ్యాక

"డియర్ రొటేరియన్స్, గెస్ట్స్ అండ్ కబ్స్, నౌ యు ఆర్ గోయింగ్ టు సీ ది వరల్డ్స్ గ్రేటెస్టు మిస్టరీస్ బై ప్రొఫెసర్ కామేష్" అని అనౌన్సుమెంటు...

వెంటనే తెర తెరుచుకోడం......

మరుక్షణం స్టేజిమీద ఓ పెద్దబాంబు చప్పుడు ... దట్టమైన పొగ ... పొగ మధ్యంలో నేను ఫుల్ మెజిషియన్ డ్రస్‌లో అవతరించే సరికి ఒక్కసారిగా హాలంతా నిశ్శబ్దమయింది.

వెంటనే ప్రేక్షకులందరికి ఓ నమస్కారం కొట్టి, ఒక్కసారి స్టేజిమీంచి అమాంతం ఆడియన్స్ మీదకు ఉరికి ముందు సీట్లో ఫుల్‌సూట్‌లో కూరున్నాయన నెత్తిమీద టోపీ తటాలున అందుకుని, స్టేజిమీదకి గంతువేసి, గాలిలోంచి లెక్కలేనన్ని కాలుతున్న సిగరెట్లను సృష్టించి, టోపీలో పడేయడం మొదలెట్టేసరికి, టోపీలోంచి ఓ పొగలు రావడం చూచి టోపీ తగులబడి పోతోందన్న కంగారుతో స్టేజిమీదకి రాబోతున్న సమయంలో ఒక్కసారిగా టోపీలో కాలుతున్న సిగరెట్లను ప్రేక్షకుల మీదకి వెదజల్లేసరికి, కాలుతున్న సిగరెట్లన్నీ గులాబీ పూలుగా మారి మీదపడడంతో అంతా నిర్ఘాంతపోయారు.

తర్వాత, క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా తర్వాత అయిటమ్ ప్రదర్శించే నిమిత్తమై నా అసిస్టెంటు తెచ్చిన వైన్‌గ్లాసు క్షణంలో అందుకుని, అందరికీ కనిపించేలా పట్టుకుని వైన్ గ్లాసులోకి చూస్తూ "హాట్" అన్నాను.

అంతే! ఇంకేముంది!! ఆశ్చర్యం!!! క్షణంలో వైన్‌గ్లాసులో బ్రాందీ అదృశ్యం!


తిరిగి, అబ్రకడబ... అబ్రకడబ... ...గిలిగిలిగిలిగిలిలిలి... కమాన్...అంటూ మతికట్టు పలుకులు పలికాను.

అంతే! మరుక్షణం వైన్‌గ్లాస్‌నిండా బ్రాందే!!

ప్రేక్షకులలో క్షణం నిశ్శబ్దం!

మరుక్షణం హాలంతా చప్పట్లతో దద్దరిల్లిపోడం, వాళ్ళు చప్పట్ల హడావిడిలో వున్న అదే క్షణంలో నా అసిస్టెంటు నైస్‌గా కర్టెన్ వేసేయడం అన్నీ ఒకేసారి జరిగాయి.

ప్రేక్షకులంతా ఆగకుండా చప్పట్లు కొట్టుకుంటున్న ఆ సమయంలో తెరవెనుక నేను, అంతవరకు వైన్‌గ్లాసులో బ్రాందీ సృష్టింపబడడం, అదృశ్యం కావడానికి కారణమైన రబ్బరు బంతిని నైస్‌గా అసిస్టెంటుకి అందించాను.



రహస్యం : ఈ అయిటమ్ మీరూ ప్రదర్శించ దలచుకుంటే రంధ్రమున్న వైన్‌గ్లాస్ గొట్టాన్ని 2-వ చిత్రంలో చూపిన విధంగా బ్రాందీ లేక మీకిష్టమైన పానీయంతో నింపిన రబ్బరు బంతిలో వుంచి 1 వ చిత్రంలో చూసిన విధంగా రబ్బరు బంతి కనిపించకుండా వుండేలా పట్టుకుని ప్రదర్శించాలి.

2. ఇప్పుడు ఖాళీ వైన్‌గ్లాస్‌లో బ్రాందీని సృష్టించదలచినప్పుడు రబ్బరు బంతిమీద ఒత్తిడి కలిగించాలి.

ఒకవేళ బ్రాందీని అదృశ్యం చేయదలచినప్పుడు బంతిమీద ఒత్తిడిని సడలించడమే.

గమనిక : ఈ అయిటమ్‌లో గిలిగిలిగిలి గిలిలిలిలి... అంటూ మతికట్టు పలుకులు పలికిన వెంటనే బ్రాందీని సృష్టించడమో అదృశ్యంచేయడమో క్షణంలో జరగాలి. ఒకవేళ గిలిగిలిగిలిగిలిలిలి... అంటూ మతికట్టు పలుకులు పలికిన తర్వాత కూడా బ్రాందీ సృష్టింపబడడం లేదా అదృశ్యం చేయడంలో ఆలస్యం అయిందనుకోండి... మతికట్టు మాట అటుంచి ప్రేక్షకులు అమాంతం మనమీద పడి మూతి కుట్టే ప్రమాదం వుంటుందేమో!

— భావరాజు కామేష్.


హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

"50 సంవత్సరాల హైదరాబాద్"

వెనకటికి ఎవరో నేనూ కవినే కాళిదాసూ కవే. పర్వతంలోను, పరమాణువులోను పదార్థత్వం అనే సమానధర్మం ఉన్నదిగదా—అన్నాడట. అలాగే నాకూ, శ్రీ మందుముల నరసింగరావుకు సమానధర్మం ఒకటి వుంది. హిందూస్తాన్ సమాచారసంస్థ రజతోత్సవసందర్భంలో 1975లో ప్రముఖ తెలుగు పత్రికారచయితగా నన్ను, ప్రముఖ ఉరుదూ పత్రికా రచయితగా శ్రీ మందుముల నరసింగరావును, ప్రముఖహిందీ పత్రికా రచయితగా శ్రీ చతుర్వేదీని సన్మానించింది. ఇది మా బాదరాయణ సంబంధం. శ్రీ నరసింగరావు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అన్నట్టు కేవలం పత్రికారచయితకాదు ఆయన సంఘసంస్కర్త. రాజనీతి విశారదుడు. తానే రైయత్ పత్రికగా, పత్రికే తానుగా అయిన కార్యశూరుడు, ఒక సంస్థ. ఆయన 1976 డిశంబరు 12న కీర్తిశేషులయ్యారు. అంతకుముందే నేకరించి, ప్రకటింపదలచిన "50 సంవత్సరాల హైదరాబాద్" అనే 430 పుటల ఉద్గ్రంథాన్ని ఆగస్టు 8వ తేదీన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయంలో ఆవిష్కరించినప్పుడు, శ్రీ నరసింగరావుతో కలిసి పనిచేసిన ఆ శీతివర్ష వృద్ధులయిన ప్రముఖులు సభను అలంకరించడం ఎన్నో సంతోషంగా వుండినది. సభకు మా జీహోం శాఖామంత్రి శ్రీ దిగంబరరావు బిందూ అధ్యక్షత వహించారు. ఆ శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం.ఎల్. నరసింహారావు ఉపోద్ఘాతంతర్వాత ప్రముఖసర్వోదయ నాయకులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు శ్రీ పల్లెర్ల హనుమంతరావు వచ్చిన స్వాగతంచెప్పారు. ఈ గ్రంథంలో శ్రీ నరసింగరావు 1900 నుంచి 70 సంవత్సరాల చరిత్రను పొందుపరచదలచారని. కాని, 1946 వరకు వ్రాయడంతోనే తనువు చాలించడంవల్ల "50 సంవత్సరాల హైదరాబాద్" అని పేరు పెట్టామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ, పన్నెండు ప్రకరణాల ఈ గ్రంథాన్ని స్థాలీపులాకన్యాయంగా చూచనని, ఇది కేవలం హైదరాబాద్ చరిత్రేకాక, ఆనాటి యావదాంధ్రదేశచరిత్ర అనీ అన్నారు. శ్రీ నరసింగరావును సప్రూజయకర్‌లతో పోల్చడం తక్కువ అనిపిస్తుందని రాజాజీతో పోల్చడం ఉచితమని అన్నారు. "శ్రీ నరసింగరావును అజాతశత్రువనవచ్చు. అందరూ ఆయనకు ఇష్టులు. జీవితంలోని సమస్యలను ఎదుర్కొని ముందుకు పోయినవ్యక్తి గొప్పరచయిత. తన రచనలలో సమాజాన్ని ప్రతిబింబింపజేస్తూ, మార్గదర్శకుడయ్యేవాడే గొప్ప రచయిత. అలాంటి రచనలే శాశ్వతంగా నిలుస్తాయి. శ్రీ నరసింగరావు నైతిక మూలధనంతో ఉద్యమంలోవుండి సమస్యలను పరిష్కరించుకుంటూ పోయిన మహావ్యక్తి" అన్నారు.


ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు డాక్టర్ బిరుదురాజురామరాజు ప్రసంగిస్తూ, ఈ గ్రంథం 50 సంవత్సరాల ఆర్థిక సాంఘిక రాజకీయచరిత్ర అని, నరసింగరావు ఈ గ్రంథంలో తనతో పరిచయమున్నవారినందరినీ స్మరించారని అన్నారు. శ్రీ పుచ్చలపల్లి రహమాన్ ప్రసంగిస్తూ "ఇది 50 సంవత్సరాల చరిత్రకాదు. 500 సం॥ల చరిత్ర. స్మారక సంఘంవారు దీనిని ప్రచురించడం హర్షదాయకం. దీనిని ఉరుదులోను, ఆంగ్లంలోను అనువదిస్తే విశేషప్రయోజనం వుంటుంది" అన్నారు. సుప్రసిద్ధ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ" అంతవరకు వైజ్ఞానిక సంస్థగా వున్న ఆంధ్రమహాసభ ఆరవ వార్షికసమావేశంలో ఆయన అధ్యక్షతన రాజకీయ సంస్థ అయింది. ఆనాడు అంధకార యుగం, అంధకారంలో ఏచిన్న దీపమయినా వెలుగుతుంది. అలాంటిదీపం వెలిగించిన వాడాయన, అభ్యుదయవాదే. ప్రతి విషయాన్ని మనం సబ్జెక్టివ్‌గాకాక, ఆబ్జెక్టివ్‌గా అంచనా వేయాలి" అన్నారు, ప్రముఖ కార్మిక నాయకుడు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ, శ్రీ నరసింగరావు బూర్గుల మంత్రివర్గంలో చేరినా, పిదప పత్రిక ఆగిపోయినా, రైయత్ నరసింగరావనే అనేవారని రైయత్ పత్రికతో ఆయనకు అవినాభావసంబంధం వుండేదని అన్నారు. 1989కి హైదరాబాద్‌నగరానికి 400 సం॥లు నిండుతాయని, 400 ఏళ్ళ హైదరాబాద్ చరిత్ర వ్రాయాలని సూచించారు. శ్రీ దిగంబర్‌రావుబిందూ, తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ నరసింగరావు బహుముఖ వ్యక్తిత్వాన్ని వివరించారు. శ్రీ ఎం. ఎల్ నరసింహారావు కృతజ్ఞతావందనాలతో దాదాపు శతాబ్దపు మధురస్మృతులతో ఆవిష్కరణోత్సవం సమాప్తముయింది.



ఉపశ్రుతి :—

"ఏమిటిసార్ మీకు ఇటీవల చాల సన్మానాలు జరుగుతున్నాయి." అన్నాను ఒక రచయితతో. "ఏముంది? చప్పట్లు, దుప్పట్లు." అన్నారు ఆయన. "మరితప్పెట్లులేవా?" అన్నాడు పక్కన వున్నశ్రోత. "కీర్తిశేషులయ్యేకాలంలో తప్పెట్లు, నిప్పట్లు తప్పవు గదా ఎలాగూ" అన్నారుమరొకాయన దారిని పోయేదానయ్య.

జీవన్‌టోన్ 20వ శతాబ్దపు ఆరోగ్య టానిక్



అలసట, రక్తహీనస్థితి, నిరుత్సాహం, నిద్రలేమి, బరువు తగ్గటం, ఆకలి లేకపోవుట. కృశించుచున్నట్లనిపించుట. నివారించుటకు ఆదర్శటానిక్. ఈ టానిక్ పిల్లలకు, పెద్దలకు, వయస్సు మీరినవారికి, స్త్రీలకు, పురుషులకు చాలా ఉపయోగకరమైనది. 3 లేక 4 కిలోగ్రాముల జీవన్‌టోన్ మాత్రమే మీకు తగినంత బరువును, ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని ఇవ్వగలదు. ఎదిగే పిల్లలకు ఇది అతి శ్రేష్ఠమైనది.

దీనిలో జంతుసంబంధమైన క్రొవ్వు కలిసిందని, అందువలనే ఇంత త్వరితముగా బరువు, ఆకారము ఎక్కువ అవటాన్ని తోస్తుందని కొందరికి అనుమానం కలుగవచ్చు. అట్టివారికి ఈ టానిక్‌లో కాయగూరల క్రొవ్వు, అరుదైన మూలికలు తప్ప వేరేమీ చేరియుండలేదని హామీ ఇస్తున్నాం. కావలసినంత బరువు వచ్చిన తర్వాత జీవన్‌టోన్ వాడకం మానివేయవచ్చు.

450 గ్రాములు రు. 15-50 (పన్నులు అదనం)

సెల్ఫో ఆయిల్-పౌడరు (పురుషులకు మాత్రమే) రెండూ చేరి రూ. **24/-**

స్కిన్‌క్రీము : మొటిమలను మాన్పి మీ ముఖానికి అధికకాంతిని, అందాన్ని ఇస్తుంది. రెండు బొమ్మలు— రూ. **15/-**

TRADE MARK

Regd. No. 218726

లెడాసిన్ : స్త్రీల రోగములకు దివ్యౌషధము నెలసరి మాత్రలు— రూ. **20/-** (పన్నులు అదనం.)

ఆంధ్రప్రదేశ్‌లో మా స్టాకిస్టులు : మె. ఆయుర్వేద రసాయనశాల, వరంగల్ ★ ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజన్సీ, మచిలీపట్నం ★ గుడివాడ హనుమంతరావు & సన్సు, తెనాలి ★ సంపత్ & కో, హైదరాబాద్ ★ జైరాము మెడికల్స్, హైదరాబాద్ ★ అయుర్వేదిక్ మెడికల్ హాల్, హైదరాబాద్ ★ వసంతా మెడికల్ స్టోర్సు, ★ హైదరాబాద్ ★ మహేష్ మెడికల్ హాల్, హైదరాబాద్ ★ విష్ణు మెడికల్ హాల్, హైదరాబాద్ ★ జనతా మెడికల్ స్టోర్సు, ఇచ్ఛాపురం ★ పి. ధర్మనారాయణమూర్తి & సన్సు, పర్లాకిమిడి ★ తంగుడు నారాయణమూర్తి, రాజిబుగ్గ ★ టి. యస్. ఎన్. మూర్తి, పెద్దపల్లి ★ పద్మిని మెడికల్ స్టోర్సు, శ్రీకాకుళం డిస్ట్రిక్, పార్వతీపురం ★ సూర్య డ్రగ్ హౌస్, పాలకొండ ★ పట్నాల సత్యనారాయణ & సన్సు, పాలకొండ స్ట్రీట్, శ్రీకాకుళం ★ బట్నాల లింగప్రసాద్‌రావు, విజయనగరం ★ నీలం & కో, ఎ. వి. ఎన్. కాలేజ్ రోడ్డు, విశాఖపట్నం ★ డా. కె. ఎ. శాస్త్రి, సూర్యబాగ్ జంక్షన్, విశాఖపట్నం. ★ ఈశ్వరదాస్ & కో. రాజమండ్రి ★ ఆంజనేయ మెడికల్స్, గుంటూరు-1 ★ శ్రీ సత్యనారాయణ ఏజన్సీ, గుంటూరు-3 ★ లక్ష్మీనారాయణ & కో, కాకినాడ ★ సూర్య మెడికల్ స్టోర్స్, విజయవాడ-1 ★ శ్రీ ధనలక్ష్మి మెడికల్ స్టోర్సు, విజయవాడ-3 ★ మామిడి అప్పలరాజు, అనకాపల్లి ★ హయగ్రీవ్ షాపు, మదనపల్లి కె. ఎస్. రావు & సన్సు, నెల్లూరు ★ కమర్షియల్ మార్కెట్, సూర్యారావుపేట ★ జ్యోతి మెడికల్‌హాల్, సికింద్రాబాదు ★ డి. కె. పరేక్ & కో, సికింద్రాబాద్ ★ శారదా స్టోర్సు, సికింద్రాబాదు ★ డా. ఎ. మల్లేశ్వరరావు, ఆర్. ఎం. పి., సంగం ఆయుర్వేద ఆలయం రావలి ★ రామకృష్ణ మెడికల్ & జనరల్ ఏజన్సీ, రేపల్లె ★ కళ్యాణదాసు ఆయుర్వేదిక్ వైద్యశాల, మండి స్ట్రీట్, తాడేపల్లిగూడెం, సోనిసెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్సు, కందుకూరు ★ తిరుగొండ మెడికల్స్, తిరుపతి ★ సోమనాథ శాస్త్రి, అనంతపూర్ ★ శ్యామల మెడికల్ స్టోర్సు, పులివెందుల ★ కె. ఆర్. భాస్కరయ్య & సన్సు, హిందుపూర్, ★ బాలాజీ మెడికల్ సెంటర్, హిందుపూర్ ★ కమలపూర్ నాగయ్య సెట్టి సన్సు, ఆదోని, ★ ఆయుర్వేద మెడిసిన్, ఆయుర్వేద ఇన్‌గ్రేడియన్స్ ఎస్. వి. రోడ్, వరంగల్-2 ★ రూప్ మెడికల్ స్టోర్సు, అనంతపూర్ ★ అనంతపూర్ కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్, అనంతపూరు ★ నరేంద్రుల శంకరయ్య & సన్సు, కొత్తగూడెం దుర్గా మెడికల్ స్టోర్సు, బస్సుస్టాండు ఎదుట, ఇందిరా బస్ కాంప్లెక్సు, మచిలీపట్నం ★ శ్రీ సంజీవేశ్వర మెడికల్ స్టోర్సు, ధర్మవరం. ★ శ్రీ బాలాజీ మెడికల్‌స్టోర్సు, ధర్మవరం ★ ఈశ్వరదాస్ & కంపెనీ, శ్రీ సీతారామ మెడికల్ హౌస్, రాజమండ్రి-2 ★ గోపాల్ మెడికల్‌స్టోర్సు, గుంటూరు ★ బోడ వెంకటరావు, జంగారెడ్డిగూడెం, ★ ధనలక్ష్మి మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్డు, భీమవరం. ★ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్స్ రాయదుర్గ ★ కృష్ణా మెడికల్స్, ఇచ్ఛాపురం ★ వెంకటేశ్వరమెడికల్ స్టోర్సు, గరంటాల.

జీవన్‌టోన్ ప్రొడక్ట్సు

పోస్టుబాక్సు నెం. 880, 17/1, కేంబ్రిడ్జి రోడ్డు, ***అల్సూరు - బెంగుళూరు 560008.***

లైసెన్సు నెం. ఎ. ఎ. ఎస్. 59/75, రిజిష్టర్డు నెం. 218726.

డాక్టర్ సలహాలు

—డా॥ కె. వెంకటేశ్వరరావు

డి. ఎస్. పి. ఆర్ — మెఱుపాక

నాకు బ్లడ్ ప్రెషర్ వ్యాధి వున్నది. మాది వైద్య సౌకర్యము లేని పల్లెటూరు. దీనికి చేయ దాడని పనులు తీసుకోవలసిన మందులు వ్రాయవలసినదిగా కోరుతున్నాను.

బ్లడ్‌ప్రెషర్ ఉన్నవారు, తరచూ తమ ప్రెషర్‌ని వైద్యుల చేత పరీక్షింప చేసుకొని — ఒక పుస్తకంలో గుర్తుంచుకొంటూ ఉండాలి.

ఎక్కువ వ్యాయామం; ఆందోళన ఉద్రేకం కలిగించే పనులు మొదలయినవి చేయకూడదు.

ఆహారంలో ఉప్పు చాలా మటుకు తగ్గించాలి అవసరమైతే మానెయ్యాలి. ఇకపోతే ఎన్నో రకాల మందులు ఈ రోగ నివారణకై ఉన్నాయి. వీటి వాడకంలో వైద్య పర్యవేక్షణ చాలా అవసరం.

ఎసిడ్రెక్స్; అడెల్ఫేన్; అడెల్ఫేన్ — ఎసిడ్రెక్స్; మొదలయిన మాత్రలను వైద్యులు రోగ లక్షణాలనుబట్టి — నేరుగా పరీక్షించి నిర్ణయించవలసి ఉంటుంది.

పి. ఎస్ ఎల్ — మూల్పూరు

నా వయస్సు 16 సం.లు. నాకు ఒక సంవత్సరము నుండి ఫిట్సు వస్తున్నాయి. ఇవి ఒక టైము కాకుండా ఎప్పుడైనా వస్తున్నాయి. డాక్టరు 'ఎప్టాయిన్' మాత్రలు ఇచ్చి మూడు పూట్ల వేసుకోమన్నారు. అవి వాడినా వస్తూనే వున్నాయి. ఇలా ఈ మాత్రలు వాడటమేనా లేక వేరేమైనా వైద్యము వున్నదా ?

ఫిట్లు వచ్చినవారు మాత్రలు వాడుతూ మధ్య మధ్యలో న్యూరాలజిస్టులకి చూపించుకోవాల్సి ఉంటుంది. రోగి పరిస్థితిని బట్టి — మందులను మార్చటమో లేక మోతాదులో మార్పులు చేయటమో చేయవలసి ఉంటుంది.

ఒక్కోసారి మందులు వాడినా మానసిక ఆందోళన, అలసట, మొదలయిన కారణాల వల్ల అవి నిరుపయోగం అవటానికి అవకాశం ఉన్నది. మాత్రలను క్రమం తప్పకుండా వైద్యులు సూచించిన పద్ధతిలోను, మోతాదులోను వాడితే తప్పక ఫిట్లు తగ్గే అవకాశం ఉన్నది.

బి.బి. కాగజ్‌నగర్

5 సం.ల క్రితం నాకు లారీ యాక్సిడెంట్ అయినది. అప్పటినుండి తల గిర్రున తిరిగి ఫిట్స్ వచ్చుచున్నవి. ఈ ఫిట్స్‌రాకుండా మందు తెల్పమని ప్రార్థన.

ఫిట్సు వస్తూవున్నవారు ముందుగా న్యూరాలజిస్టుల వద్ద పరీక్షచేయించుకోవాలి. వారు ఏరకమైన "ఎపిలెప్సీ" (ఫిట్లు) అనేదాన్ని నిర్ణయిస్తారు. మామూలుగా గ్రాండ్ మాల్ ఎపిలెప్సీకి ఎప్టాయిన్, డైలాన్ టిన్ సోడియం, ఫినోబార్బిటోన్ మొదలయిన మందులను వైద్యులు సూచించటం జరుగుతుంది. రోగాన్ని బట్టి పై మందుల వాడకాన్ని నిర్ణయించవలసి ఉంటుంది. అదేవిధంగా రోగిలో ఏర్పడే మార్పులను అనుసరించి మందుల వల్ల కలిగిన ఫలితాలననుసరించి మందులను మార్చడమో లేక వాటి మోతాదులలో హెచ్చుతగ్గులు చేయడమో నిర్ణయించవలసి ఉంటుంది. రోగిని చూడకుండా మందులను సూచించడం సాధ్యంకాదు.

టి. వి. ఎల్. ఎస్. పి — విశాఖపట్నం

నా వయస్సు 31 సంవత్సరములు. నేను నెల రోజుల క్రితం స్పృహతప్పి పడిపోయినాను. బ్లడ్‌ప్రెషర్ నార్మల్‌గా వున్నది. నేను 'డయాబెటిక్' రోగినని డాక్టరు చెప్పినారు. మూత్రములో షుగర్ వున్నది. అప్పుడప్పుడూ తలంతా నొక్కేసినట్లు వుంటుంది. దీనికి స్పృహ కోల్పోవుటకు కారణం, నివారణోపాయము తెల్ప ప్రార్థన.


"డయాబెటిస్ మెలిటస్" అనే "చక్కెర" రోగం ఉన్న వారి రక్తంలోని షుగర్ (బ్లడ్ షుగర్) పరిమితి తగ్గినా, హెచ్చినా కూడా తల తిరుగుడు స్పృహ తప్పటం మొదలయినవి ఏర్పడతాయి. అదే కారణం వలననే తలలో భారం, నెప్పి మొదలయిన ఇతర లక్షణాలు ఏర్పడే అవకాశం ఉన్నది.

డయాబెటిస్‌కు గాను, మాత్రలు, ఇన్సులిన్ ఇంజక్షన్లు వైద్య సలహా ప్రకారం, ప్రతిరోజూ మూత్ర పరీక్ష అనంతరం— దాని ఫలితాన్ని బట్టి వేసుకోవటమే ఉత్తమమైన పద్ధతి. రక్తంలోని షుగర్ మామూలు స్థితిలో ఉంటే పై లక్షణాలు రావు.

కె. ఎస్ ఎల్.— చినఓగిరాల

మా అమ్మమ్మగారికి 4 నెలల నుండి భోజనము చేసిన తరువాత కడుపు ఉబ్బరించి తెరలు తెరలుగా నొప్పి వస్తున్నది. ఒక పూట మాత్రమే భోజనము చేసినా అరగటం లేదు.

రోగి మీ అమ్మమ్మగారు అంటున్నారు. కనుక వయసు వూహించుకోవలసి వస్తున్నది. ఆ పెద్ద వయస్సులో ఇలాంటి లక్షణాలు ఉన్న వారికి 'కేన్సర్' ఉన్నదా లేదా అని తీర్మానించాలి. ఒకవేళ ఉన్నా గూడా అనవసరంగా వైద్యంచేయించి ఆమెను బాధ పెట్టడం మినహా, ఇతర్త్రా మళ్ళీ మామూలుగా ఎలా వుండగిలరు? నా అభిప్రాయం ప్రకారం, తాత్కాలిక ఉపశమనం మాత్రం సరిపోతుంది. అంతగా కావాలనుకుంటే బేరియం మీల్ ఎక్సరే-చెస్ట్ ఎక్సరే తీయించి వైద్యులకు చూపించి వారి సలహా ప్రకారం చెయ్యండి.



ఇప్పుడు మళ్ళీ ఉధృత స్థాయిలో
ఆప్‌కాబ్
లఘు పారిశ్రామిక రంగంలో
కూడా ప్రవేశించింది
వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలు,
విద్యుత్ పరికరాలు, రసాయనికాలు,
యంత్రాల తయారీ, ఎలక్ట్రానిక్స్‌కు చెందిన
పరిశ్రమలలో దేనికైనాసరే మాతోకలసి
సహకరించండి. ఆర్థికవసతిని పొందండి.
పరిశ్రమను స్థాపించండి.
ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ లి.(ఆప్‌కాబ్)
(షెడ్యూల్డ్ బ్యాంకు)
మీ క్షేమాన్ని కాంక్షించే బ్యాంక్
ట్రూప్ బజార్, హైదరాబాద్-500 001.
మేనేజింగ్ డైరెక్టర్
ఎన్.కె. మురళీధరరావు ఐ.ఏ.ఎస్.



యోగ్యతా పత్రాలు

సామంచి రామం

"116 రూ. లు బహుమతి— మచిలీపట్నం— గుంటూరు ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తూండగా నా ఎస్. ఎస్. సి. పుస్తకము, డిగ్రీ, యింకా యితరమైన కాగితాలు ఉన్న చేతిసంచి పోయింది. ఆ డిగ్రీ, ఆ కాగితాలు నా జీవితానికి చాల ముఖ్యమైనవి. అవి ఎవరికైన దొరికినచో యీ క్రింది యడ్రసుకు తెకొచ్చి అందచేసిన ఖర్చులు కాకుండ పైన 116 రూ. లు బహుమతి కూడ ఈయబడుతుంది.—"

"ఏరా! యిలా ప్రకటన వేద్దాం పత్రికలో! ఏమంటావ్?" అంటూ అడిగాడు సుబ్బారావు దిగాలుగా కూర్చున్న మిత్రుడు రామారావుని!

రామారావేం మాట్లాడలేదు. ఏం మాట్లాడ్డానికి అతనికి మనసేం బాగాలేదు! అసలా మనసు బాగా ఉండక పోవడం అన్నది యివాళేం కొత్త కాదు! కాలేజిలో చదువు పూర్తి చేసికొని పస్టు క్లాసులో డిగ్రి తీసికొని— రూమ్ము విరమకుని విశాల ప్రపంచంలో—యింకా చెప్పాలంటే—ఉద్యోగాన్వేషణ ప్రపంచంలో—అడుగు పెట్టినప్పటి వరకే అతని మనసు బాగా వుంది! అంత వరకు ఆ మనసుకు ఏ బాధా, ఏ బాధ్యతా లేకపోయాయి— ఏ చీకూ చింతా అసలె లేక పోయాయి!

అంతవరకు ఊహా ప్రపంచంలో కలలు కన్న ఆ మనసు అప్పటి నుంచి వాస్తవ లోకంలోకి రాసాగింది. పత్రికలో ప్రకటన కనపడ్డం తడవు— అందులో అడిగిన అర్హతలన్నీ సరిగ్గా తనకే అతికినట్టు సరిపోవడం— అంతా అదృష్టం అనుకొంటూ ప్రతీ ఉద్యోగానికి అప్లికేషన్ను సకల లాంఛనాలతో పంపడం జరిగింది. ప్రతిసారి

అర్హ్నాయి కాగితం తనకే వస్తుందని ఆశతో ఎదురు చూడ్డం — చివరకు ఆ ఆశ అడియాసలు కావడం జరుగుతోంది! ఇలా ఆశ, నిరాశలమధ్య రామారావు ఓమూడేళ్ళు గడిపేశాడు. అతడు పెట్టని దరఖాస్తులేదు. వెళని యింటర్వ్యూ అంటూ లేదు! కాని యెన్నిసార్లు యెంతెంత దూరం ప్రయాణం చేసినాతిరిగియథాస్థానంలోనేఉండిపోయాడు! అందుకే యిప్పుడు అతని మనసు బాగాలేదు! అంతేకాదు! దీనికితోడు యిప్పుడు యీ ఉద్యోగ ప్రయత్నాల కాధారభూతమైన అర్హతల ప్రామాణిక పత్రాలు — అదే సర్టిఫికేట్లు—పోయాయి — కాదు — కాదు పోగొట్టుకున్నాడు!— అందుకనే యిప్పుడు మరీ దిగులుగా ఉన్నాడు! అవును మరి దిగులు గాక మరేముంటుంది? ఇకపై దరఖాస్తు పెట్టడం ఎలాగ? ఈ ఆలోచనలో ఉన్న రామారావుకు సుబ్బారావు మాటలు వినపడలేదు!

"ఏరా ?- మాట్లాడవేరా ? ఎలాఉంది నా ప్లాను ?"—మళ్ళీ అడిగాడు సుబ్బారావు!

"ఆ — ఏమన్నావు ?..." అంటూ తడబడ్డాడు రామారావు.

"అదేరా! నీ సర్టిఫికేట్ల గురించి పత్రికలో ప్రకటన యిదిగో యిల చూడు!" అంటూ తాను వ్రాసుకొచ్చిన ప్రకటన చూపించాడు!

సుబ్బారావు చేతికిచ్చిన కాగితాన్ని అందుకున్న రామారావు అందులో వ్రాసిన ప్రకటనను మరొక్కసారి చదువుకున్నాడు! మధ్యలో ఒకసారి సుబ్బారావుకేసి తలెత్తి చూశాడు ఏదో అనుమానం వచ్చినట్లు! ఆశతో నోరు తెరచుకొని ఏమిట్రా అంటూ అడగబోయాడు సుబ్బారావు. కాని ఇంతలో రామారావు నిర్లిప్తతగా, ఆ కాగితాన్ని పక్కకు పడేశాడు! చప్పగా కూలిపోవడం యీసారి సుబ్బారావు వంతయింది!

"ఏరా? ఏమంటావు? పత్రికలో వేయద్దంటావా? లేకపోతే నీ సర్టిఫికేట్లు పోయాయని పది మందికీ తెలిసేదెలాగ? దొరికిన వాళ్ళు నీకు తెచ్చి యిచ్చేదెలాగ?"

"అది కాదురా!" అంటూ ఏమో చెప్పబోయాడు రామారావు.

"ఏది కాదురా! మూడు రోజుల నుంచీ చూస్తున్నాను. సర్టిఫికేట్లు పోయినదగ్గర్నుంచి తిండీ తిప్పలు మానేసి యిలా పిచ్చిపట్టినవాడిలా తయారయావు! బాగానే ఉంది! ఇలా కాళ్ళు చేతులు ముడిచి పెట్టుకొని కళ్ళుమూసు క్కూర్చుంటే దొరుకుతాయా సర్టిఫికేట్లు? ఇలాంటివి పోయినప్పుడు ప్రతివాళ్ళు చేసే పనే యిది! పత్రికలో ప్రకటన వేస్తారు! దాంతో ఆ ప్రకటన చదివి ఆ దొరికిన వ్యక్తి—"

"అది సరేరా! నెత్తిమీద రూపాయ పెట్టి వేలం వేస్తే అర్ధరూపాయ కన్నా చెల్లుబాటుకాని స్థితిలో ఉన్నానే— నేను 116 రూ ॥లు- బహుమతి యెక్కడ యివ్వగల్ను? నా?" అంటూ అతి దీనంగ అడిగాడు రామారావు!

"అందుకని— అతి ముఖ్యమైన ఆ సర్టిఫికేట్లు పోగొట్టుకొంటావా? ఒరేయ్! డూప్లికేట్లు సంపాదించవచ్చునని అనుకుంటున్నావేం? ఆ తతంగానికయే ఖర్చు యీ 116 రూ.లు కాదు గదా— యింకో 116 రూ.లు అయినా చాలదు! అంతేనా! పైగా అవి చేతికి రావాలంటే యెన్నేళ్ళు పడుతుందో మనం చెప్పలేం! అందుకనే ప్రతివాళ్ళూ యిలా పత్రికల్లో ప్రకటనలు వేసి—పోయిన వాటి కోసమే ప్రయత్నం చేస్తారు! లేకపోతే వాళ్ళేం తెలివితక్కువ వాళ్ళనుకున్నావా? అందుకని ముందు ప్రకటన వేయిద్దాం! సర్టిఫికేట్లు దొరకాలే గాని దొరికితే అప్పోసప్పో చేసి వాటిని దక్కించుకుందాం! ఏమంటావ్ ?"

"ఏం చెప్పడానికి తోచడంలేదురా! మా సంగతి నీకు తెలుసు కదా! ఇంట్లో తిండికి గడవడమే గగనమైపోతోంది. ఫస్టుక్లాసులో డిగ్రీ పుచ్చుకోగానే మా కష్టాలన్నీ గడిచి గట్టెక్కిపోయాయని మా అమ్మ, చెల్లి యెంతో సంబరపడి పోయారు. కాని అప్పటి నుంచే అసలు కష్టాలు ప్రారంభమయాయని తెలుసుకోవడానికి మూడేళ్ళు పట్టింది! అమ్మ అక్కడా అక్కడా పని చేసి సంపాదించు కొస్తున్న పదిపరకా యీ దరఖాస్తులకు యింటర్వ్యూలకు సమర్పించుకుంటున్నాను! కాని యింతవరకూ ఏ ఉద్యోగమూ "

"అందుకని ఉద్యోగం దొరకటంలేదని — సర్టిఫికేట్లు వదిలేసుకుంటావుట్రా ?"


"సుబ్బారావ్! సర్టిఫికెట్లు ఉండక్కర్లేదే! కాదనను రా! కాని యీ పరిస్థితిలో పోయిన ఆ సర్టిఫికెట్ల కోసం నేను ఒక్క పైసా కూడ ఖర్చుపెట్టే స్థితిలో లేనురా! పాపం! చెల్లాయికి ఓణీ కూడ కొనకుండా ఎందుకు లేరా! ఈ ప్రకటనకు ఈ బహుమతికి నెనెక్కణ్నించి తేను ?"

"సరే! నీ యిష్టం నే చెప్పాల్సింది చెప్పాను! కనీసం ఆ సర్టిఫికెట్లున్నా లేకపోతే నీకు ఉద్యోగం యెలా వస్తుంది? యిక! ఆలోచించుకో! మళ్ళీ రేపు కలుస్తా!" అంటూ వెళ్ళిపోయాడు సుబ్బారావు.

ఆలోచనలో పడ్డాడు రామారావు

* * *

"ఇదిగో బాబాయ్! యీ మందు పచ్చిమిరప తోటకి— యిది వంగతోటకి— ఇదిగో యీ కరపత్రంలో యెప్పుడెప్పుడు ఎలా వాడాలో అన్నీ వివరంగా ఉన్నాయి. పట్నం పోయి అగ్రికల్చరల్ ఆఫీసులో తె స





యోగ్యతా పత్రాలు

కొచ్చాను..." అంటూ తాను తెచ్చిన మందుల్ని, కాగితాల్ని, రామారావు తన దూరపు చుట్టం అయిన సత్యం బాబాయికి వేనిగట్టుమీద కూర్చుని చూపించాడు.

"అయన్నీ నాకేటి తెలుస్తాయిరా! నా కేమన్నా సదువొచ్చా పాడా? సదుకున్నోడివి నువ్వే యివరంగా చూసి సెప్తే వుంటే నేను ఆ సెకారం సేస్తాను. నా మాటిని నువ్వుకూడ ఓ సెయ్యేస్తానంటేనేగా యీ యెకరన్నర నేను కౌలుకి తీసికొన్నాను– నాతోపాటే నువ్వూ సెమటోడ్చి పన్జేస్తావున్నావు– అందుకే మిరపతోట–వంగతోట యిరగబూస్తున్నాయి..." అన్నాడు సత్యం!

"అవునే బాబాయ్! కాయకష్టాన్ని మించిన పని లేదని నువ్వు చెప్తుంటే యిన్నాళ్ళు వినకుండా చెడిపోయాను... యిప్పటికేనా నా అదృష్టం బాగుండి నీ ధర్మమా అని యీ రెండు మూడు నెలల్లోనే ఎంతో కొంత సంపాదించుకోగల్గుతున్నాను– ఏమిటో?– ఉద్యోగం చేయలేకపోతున్నానని– ఉద్యోగం లేదని ఊరికే దిగులు పడడమే తప్ప– ఉద్యోగంలో మాత్రం యింతకన్నా ఎక్కువ సంపాదించేవాడినా?" అంటూ రామారావు మందులన్నీ సర్ది చేలో మొక్కలమీద చల్లేందుకు యేర్పాటు చేయసాగాడు!

"ఒరేయ్! అబ్బాయా! మర్చేపోయ్యానా! యిదిగో– నీకేదో ఉత్తరం వచ్చిందంట!– మీ సెల్లి యిక్కడకు అట్టుకొచ్చిందిరా యింత కితమే!–" అంటూ ఓ కవరు అందించాడు సత్యం!

పొరపాటున ఏ యింటర్వ్యూలోనైనా సెలక్టయితే యిన్నాళ్ళకి అప్పాయింట్మెంట్ ఆర్డరు వచ్చిందేమోనన్న భ్రమ కలిగింది ఒక్కసారి రామారావుకి! కాస తీరా చూస్తే అది ఇన్లాండ్ కవరు. ఎడ్రసు తెలుగులోనే వుంది. ఆత్రంగా చించి చూశాడు ఎవరు రాశారా అని.

"యాడినించిరా బాబూ?" అన్నాడు సత్యం!

"చూస్తున్నాను బాబాయ్!... ఆ!... ఎవరో నిరంజన్ట–"

"నీకు యెరిక లేదా?"

"అదే చూస్తున్నా! ఈ పేరుగలవాళ్ళెవ్వరూ నాకు తెలియదు మరి–"

"ఏం రాశాడెం?"

"చదువుతున్నాను– విను" అంటూ ఉత్తరం చదవసాగాడు.

"రామారావుగార్కి,

ఈ ఉత్తరం చూసి మీరెంత గాభరా పడతారో నాకు తెలుసు! అసలు నేనీ ఉత్తరం రాయక్కర్లేకుండానే మీరే తగిన యేర్పాట్లు చేస్తారని ఆశించాను. ఇక అసలు విషయానికి – వస్తాను. సుమారు మూడు నెలల క్రితం మీరు బందరు–గుంటూరు ఆర్టీసీ బస్సులో మరిపోయిన మీ తాలూకు సర్టిఫికెట్లు నా చేతికి లభించాయి. అవి పోయినట్లు కనుగొనగానే మీరు పత్రికా ప్రకటన చేస్తారని, కనీసం

వారఫలం

మహేష్

1 9 1978 శుక్రవారం మొదలు
7 9 1978 గురువారం వరకు

మేషం: సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు-దైవకార్యాలు నెరవేరతాయి. సాహిత్యకళారంగల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిధునం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి, మిత్రులకు సహాయం చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ముస్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం:- మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో పోటీవారిపోటీ తగ్గుతుంది. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం:- మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య:- మిత్రులకు వస్తువులు పోవచ్చును. శ్రమ కలుగుతుంది. వృత్తిలో చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల:- వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో ప్రయాసకు గురికాగలరు. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో తిరిగి అనుకూలమైన మార్పులు వస్తాయి. స్త్రీలకు-ఆరోగ్యంబాగుండదు. విలాసవస్తువులు కొంటారు.

వృశ్చికం:- వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థివ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు-దైవ కార్యాలు నెరవేరతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి.

ధనుస్సు:- వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అనుకూలమైన వార్తలనువింటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు-ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాలవిషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

మకరం:- చేతికిరావలసిన అవకాశాలుజారిపోవచ్చును. ఆందోళన కలుగుతుంది. వృత్తిలో చికాకులు యేర్పడతాయి. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కుంభం:- మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారంమధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది అనవసరమైన వ్యయం చేస్తారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు-ఆరోగ్యంబాగుండదు. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం:- మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు ప్రయాణాలోవసలుచేస్తారు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలురాగలవు. స్త్రీలకు-కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

నూటపదహార్లైనా బహుమతి ప్రకటిస్తారని యెంతగానో ఎదురు చూశాను. ఏందు చేతో మీరు అలా చేయలేదు— ఆ సర్టిఫికేట్లు మీ జీవితానికి ఎంత అమూల్యమైనవో నేను వేరుగా చెప్పనక్కర్లేదు! కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ జాబు అందుకున్న రెండు రోజుల్లోగా ఇక్రింది చిరునామాకు మీరు స్వయముగా వచ్చి నూట పదహారు రూపాయలు చెల్లించి వాటిని విడుదల చేయించుకోవ గలరు. ఆలస్యమైనకొద్దీ అపరాధ రుసుము కూడా చెల్లించవలసి వస్తుంది ఇకజాప్యముచేయరని తలుస్తూ సెలవు తీసికొంటాను.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
నిరంజన్.

ఉత్తరం చదవడం పూర్తిచేసి బాబాయ్ కేసి చూస్తూ "అదీ సంగతి బాబాయ్!— అర్థమయిందా?..." అంటూ ఆ ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాడు.

"పోన్లే నాయనా! పోయిన సర్టిఫికేట్లు దొరుకుతున్నాయి. పోయి యెంటనే తెచ్చుకో!" అన్నాడు సత్యం బాబాయి.

రామారావు నిర్లిప్తతగా ఒక్క నవ్వు నవ్వాడు.

"అదొక్కటా అబ్బాయీ! అట్లా నవ్వి పారేస్తున్నావ్! ఆరెవరో అంత ఇదిగా రాస్తూ ఉంటే."

"అందుక్కాదు బాబాయ్! నా ఫ్రెండు సుబ్బారావు సరిగ్గా ఇలాగే నూటపదహార్లు బహుమతిపత్రికల్లో ప్రకటన వేయమన్నాడు! ఆ డబ్బు ఇవ్వలేకనే గా ప్రకటన వేయలేదు."

"అప్పటి సంగతి యేరు పరిస్థితి యేరు! ఇప్పుడు నీ చేతిలో పైసలుంటున్నాయిగా! పోయి తెచ్చుకో! ఏంటి? ఇంటున్నావా?" అంటూ రెట్టించాడు.

"సర్లే! ఆలోచిస్తా!" అంటూ పనిలోకి వెళ్ళిపోయాడు రామారావు.

* * *

ఆ రాత్రి భోజనం చేస్తుండగా తల్లితో చెప్పాడు రామారావు సర్టిఫికేట్ల గురించి.

"పోన్లే నాయనా! ఇప్పటికేనా దొరికాయి! ఇంకేం ఆలోచించక వెంటనే ఆ డబ్బు ఇచ్చేసి తెచ్చుకో! రేపు ఏ ఉద్యోగమన్నా-"

యోగ్యతా పత్రాలు

"ఏమ్మా! యిప్పుడు చేస్తున్నది ఉద్యోగం కాదా ?"

"ఇది ఉద్యోగ మెట్లా అవుతుందిరా ? ఏదో యింతచెక్క కౌలుకి తీసికొని కూరలు పండించడం ఉద్యోగ మవుతుందా ?"

"అంతేలే! అమ్మా! అంతేలే" అంటూ భోజనం ముగించాడు.

ఏమాలోచించుకున్నాడో యేమో ఆరాత్రి దీపం ముందు కూర్చుని కాగితం కలం తీసి రాయడం ప్రారంభించాడు రామారావు!

శ్రీ నిరంజన్ గార్కి,

నమస్కారములు. అధికమైన శ్రమ తీసికొని అత్యంత ప్రేమతో మీరు వ్రాసిన లేఖ అందినది. మీరు వ్రాసినట్లుగా లేఖ చూడగానే గాభరా పడలేదు. కారణం విశదంగా వివరిస్తాను.

నాసర్టిఫికెట్లు పోయినప్పుడు నేనెంతగానో బాధపడిన విషయము అసత్యంకాదు. ఎందు చేతనంటే చదివిన చదువుకు ప్రామాణిక పత్రం అదేకదామరి! అది చూపించనిదే నేను డిగ్రీ పొందానన్నా యెవరూ నమ్మరు! మనిషిలోని శక్తికాదు ఈనాడు మనకు కావల్సింది. ఆ శక్తి కొలిచామనుకుంటూ యిస్తున్న కొలబద్దలనే యీ డిగ్రీలు!— అవిలేకపోతే ఉద్యోగాలురావు! అఫ్‌కోర్స్! అవిఉన్నా ఉద్యోగాలు రాకపోవచ్చుననుకోండి! నాలాంటివాడి విషయంలో —కాని యీనాడు ఉద్యోగాలు రావాలంటే డిగ్రీలు ప్రధానమై పోయాయి. అందుకే ఆ డిగ్రీ ఆ సర్టిఫికేట్లు నాజీవితానికి అత్యంత ముఖ్యమైనవన్న విషయం—మీరు వ్రాసినట్లుగానే—తలచుకొని అవి పోయినపుడు యెంతగానో బాధపడ్డాను. మిత్రులు యెంతో బలవంతం చేశారు— పేపర్లో ప్రకటన వేయమని— చూడండి— ప్రకటన వేయాలంటే పైసలు కావాలి! ఆపైన దొరికినవారు తిరిగి తీసికొచ్చియిస్తే వారికి బహుమతి యివ్వాలి! అఫ్‌కోర్స్— యిప్పుడు— అదే బహుమతిని మీరుడిమాండు చేస్తున్నారనుకోండి— అంతే కాదా! అయితే ఏపూటకాపూట తిండికి గడవడమే గగనమై పోతున్నమాయింట్లో— మాఅమ్మా—చెల్లి, తమ్ముడు— వీళ్ళని పస్తులు పడుకోబెట్టి ఆపైకంతో ప్రకటన వేయించటం సబబే నంటారా? వాళ్ళనోళ్ళుకొట్టి వాళ్ళని ఆకలితో మలమల మాడమని— ఆ సర్టిఫికేట్లుకోసం అంతంత బహుమతి యివ్వడం న్యాయ మంటారా? అందుకే ఆ ప్రయత్నం విరమించుకొన్నాను. పైగా యింకొక్క ముఖ్యమైన రహస్యం. నాకు అప్పుడే— అంటే ఆ సర్టిఫికేట్లు పోయాకనే— అర్థమయింది! ఏమిటదంటారా? చెప్తాను! చెప్పాలనే ఈ జాబు వ్రాస్తున్నాను! మీ ఉత్తరం బట్టి చూస్తే మీరూ నాలాగే చదువుకొని ఏ ఉద్యోగమూ రాక— ఏదో అనుకోకుండా దొరికిన నా సర్టిఫికేట్లను— అవకాశంగా తీసికొని ఏంతో కొంత సొమ్ము సంపాదించు కోవాలనుకుంటున్నట్లు — నాకు అర్థమవు తోంది! అందుకే ఆ రహస్యాన్ని— నేను

> **కలవని తీరాలు**
>
> అల్లంత దూరాన
> అందాల తీరాన
> కేలుచాచి ఆకసం ఒంగింది
> కౌగిలిలో అవని ఒరిగింది
> ఆ కలయిక చూసి నే ననుకున్నా
> అది జన్మజన్మల బంధమేమోనని
> విడదీయరాని సంబంధమేమోనని
> దవ్వులనుండి ఆ అనుబంధాన్నిచూసి
> దగ్గరకెళ్ళి అభినందించాలనుకున్నా
> నడిచాను దగ్గరగా ...
> ఇంకా...ఇంకా...దగ్గరగా...
> కానీ, ఏదీ ఆ కౌగిలి ?
> ఎక్కడ ఆ కలయిక ? !
> అప్పుడు తెలుసుకున్నానేను
> నింగీ నేలా నింతో దూరమని !
> అవెప్పటికీ ఒకటి కాలేవని ! !
>
> —ఎస్. లత

గ్రహించిన రహస్యాన్ని మీకు కూడా తెలియ జేస్తాను! చదివి అర్థం చేసికొని ఆచరణలో పెడితే బాగుపడతారేమో! రహస్యమంటే ఏమిటో అని కళ్ళు, మరింత పెద్దవి చేసికొని మరీ చదువుతున్నట్టున్నారు ఏమీ లేదు! ఆడిగ్రీ—ఆసర్టిఫికేట్లు నాదగ్గరున్నంత కాలం కళ్ళకు గవర్నమెంటు ఉద్యోగాలు— కంపెనీల్లో ఖాళీలు — బ్యాంకుల్లో క్లర్కు పోస్టులు— యివే తప్ప యింకేం కనబడేవి కావు! డిగ్రీ సంపాదించినది ఉద్యోగం కోసమే అనుకొంటూ —మూడేళ్ళు అదే భ్రమతో కాలయాపన చేస్తూ యెంతసొమ్మో వ్యర్థా చేశాను! ఏం చేసినా నాల్గు రాళ్ళు సంపాదించడానికేగా! ఆ నాల్గురాళ్ళు పొట్ట పోషించుకోవడానికేగా! అందుకని పొట్ట పోషించుకోవడానికి ఉద్యోగమే ఉండాలి అనే దురభిప్రాయం— ఆ సర్టిఫికేట్లు పోయాక నాలోనుంచి తొలగిపోయింది. కారణం ఏం లేదు! సర్టిఫికేట్లు పోయాయి కాబట్టి యిక ఉద్యోగపు ఆశలేదు. అందుకని వేరే మార్గం ఆలోచించాలి! అదే చేశాను! మా సత్యం బాబాయి తోడుగా ఉంటానంటే ఎకరన్నర చేను కౌలుకు తీసికొని — కూరగాయలు పండిస్తున్నాను- నేను చదివిన చదువును ఉపయోగిస్తూ పంటనుజాగ్రత్తగా కాపాడుకుంటూ కాయ కష్టం చేస్తునాను.

ఈ రెండు మూడు నెలల్లోనూ ఖర్చులు పోను నెలకు నాలుగువందలదాకా మిగిలాయి. అర్థమయిందా! బాబూ! ఆ సర్టిఫికేట్లు దగ్గరున్నంతకాలం యింకే పనన్నా చేద్దామంటే అదేదో న్యూనతగాను, గౌరవ హీనంగాను ఫీలయేవాడ్ని! ఇంత చదువు చదివి డిగ్రీ తీసికొన్నవాడ్ని దర్జాగా కుర్చీలో కూర్చుని ఉద్యోగం చేయాలి కాని ఇలా కాయకష్టం చేయడం గౌరవనష్టం అనే భ్రమలో ఉండేవాడ్ని అందుకని చివరగా నేను చెప్పదలచిందేమంటే ఆ సర్టిఫికేట్లు నా జీవితానికి విలువైనవే కాని వాటి విలువతో నిమిత్తం లేకుండానే నా జీవన గమనం సాగిపోతుంటే యిక వాటితో నాకేంపని ? అయినా చదువుకునేది డిగ్రీలు పుచ్చుకునేది కేవలం ఉద్యోగాల కోసమేనని భావన నాలో యిప్పుడు పూర్తిగా పోయింది. ఇలాగే యీనాడు ప్రతివారిలోనూ ఆ భావన పోతే మంచిదని నేను భావిస్తున్నాను.

కాబట్టి నా సర్టిఫికేట్ల కోసం నేను రాదల్చుకోలేదు. మీరు తీసికొచ్చి యిస్తే— అదే మూడు నెలల క్రితం జరిగిఉంటే కనీసం ఖర్చులన్నా అప్పుచేసి యిచ్చేవాడ్ని. యిప్పుడవి కూడ యివ్వదల్చుకోలేదు. మిమ్మల్ని నిరాశ పర్చినందుకు మన్నించండి.

సెలవు

రామారావు.

ఇంత సుదీర్ఘమైన లేఖ వ్రాసి మర్నాడు నిరంజన్ యిచ్చిన ఎడ్రసుకు పోస్టుచేసి రొమ్ము విరుచు కున్నట్టుగా విజయ గర్వంతో చేలోకి అడుగు పెట్టాడు రామారావు. అతడు యిప్పుడు స్వేచ్ఛాజీవి.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

హెచ్. ఎస్. ఎస్. — అనంతపురం.

ప్రతి ఒక్కరూ సినిమాలో జయమాలినిని చూపించినవెంటనే కేకలు వేస్తారు ఎందుకని?

★ ఆ చూపెట్టిన వ్యక్తి అడదని! స్త్రీని సిగ్గు విడిచి ఆడిపించినా, పాడిపించినా ప్రేక్షక లోకం ఆనందాతిరేకంతో కేకలు వేస్తారు కాదోలు!

పి. ఎస్. ఆర్. — విజయవాడ.

నటసామ్రాట్లకు, నటరత్నలకు డాక్టరేట్లు ఎందుకిస్తున్నట్లు?

★ ఆంధ్రవిశ్వవిద్యాలయం వారి "పెద్ద లభి మాన సంఘం" కనుక!

వి ఎస్. వి. ఆర్ వి కె వి జె విన్నె. చిత్తూరు.

అదర్శాలను ఆచరించే ధైర్యం లేనివాళ్లు, వాటిని గురించి యితరులకు నీతులు చెప్పడం దేనికి?

★ నేననేదీ అదే. మనం నమ్మిన వాటిని ఆచరణలో పెట్టి తరవాత కబుర్లు చెప్పాలని!

అందాన్ని మాత్రమే చూసి ప్రేమించే ప్రేమను ఏమనాలి?

★ వయసుతోపాటు క్షీణించిపోయే అందం-ప్రేమకు ప్రాతిపదిక అయితే-అది క్షీణిస్తూ వస్తుంది. కళ్లతో కంటే హృదయంతో చూడగల వాళ్లే ఎక్కువ సంతోషంగా వుండగలరు.

వెంకట్ ఉరవకొండ.

దీపానికి మాడే రెక్కలపురుగులకీ, శాపానికి మాడే మానవ జీవికి ఏమిటి తేడా?

★ దీపం ఆరిపోతేనే రెక్కలు కాలుతాయి. అలాగే శాపం జోలికి పోతేనే కదా మానవజీవి మాడేది? దుష్టులకి దూరంగా ఉండమన్నట్టు-శాపానికి దూరంగా వుంటే సమస్యే లేదేమో-లేకపోతే శపించేవాడి దండం కమండలం లాక్కోవాల్సి!

డి. వి. బి. ఆర్. కుర్నూల్.

ఇప్పుడొస్తున్న తెలుగుచిత్రాలపై అభిప్రాయం?

★ ఒక్క టిక్కెట్టుకి నాలుగైదు హిందీ ఇంగ్లీషు సినిమాలు చూడవచ్చు. లేదా మిగిలినభాషల కార్బను కాపీలూ చూడవచ్చు.

కె ఏ. ఆర్. ఎస్. ఎన్. ఆదిలాబాదు.

గయ్యాళి స్త్రీని ఆదిశక్తి మహంకాళి అంటారు గయ్యాళి పురుషుణ్ని?

★ గరళ కంఠుడనండి. చాలు.

ఎస్. వి ఆర్. ఎమ్. జగదల్‌పూర్.

తెలుగు వారిని "ఇటాలియన్ ఆఫ్ ది. ఈస్ట్" అని పిలిచారు ఎందువలన?

★ తెలుగువారిని కాదు మహాశయా! తెలుగు భాషని అలా అన్నారు. వినసొంపైన భాష తెలుగు కూడా ఇటాలియన్ భాషలాగేనని వారి అభిప్రాయం.

కె. వి ఆర్. కె. పాలకొల్లు.

నాకు తెలియక అడుగుతాను-డాక్టరుకి యాక్టరుకి తేడా ఏమిటి?

★ యాక్టరు రోగి రోగాన్నికాదు ప్రేక్షకుని రోగాన్ని కుదురుస్తాడు! డాక్టర్ రోగన్ని కుదురుస్తాడు.

యు. ఆర్. బి. జమిదింటకుర్రు

నేనెన్ని ప్రశ్నలడిగినా జవాబు చెప్పరు. మీకు సమాధానాలు తెలియక చిత్తు బుట్టలో పారేస్తున్నారు నా ఉత్తరాన్ని. దీనికి సమాధానం చెప్పండి ఎవరైనా దొంగతనం చేస్తే శిక్షిస్తారు కాని కన్నెపిల్ల హృదయాన్ని దొంగిలిస్తే దానికి శిక్ష ఏమిటి?

★ దొరికిపోతే-పెళ్ళి!

వి ఎస్. ఆర్. అప్పురెడ్డిపల్లి.

మీరు ఆడదాని జీవితాన్ని అడిటాకుతో పోలుస్తారెందుకు?

★ నేను 1951 నుంచి రాస్తున్నానుగాని-ఎప్పుడూ ఇలా ఒక్కసందర్భంలో కూడా పోల్చి రాయలేదు వద్దు!

బి. వై. నందిగామ.

మంచికి మరోపేరు ఏమిటి?

★ చేతకాని తనం-అని లోకాభిప్రాయం!

కె. ఎస్. ఆర్. సరుబుజ్జిలు.

యుగాలు అంతరించడానికి ప్రతిసారీ స్త్రీలే ప్రధాన కారకులయ్యారట. కలియుగం కూడా ఒంటింట వెలసిన స్త్రీల కారణంగానే అంతరించి పోతుందట. దీనికి మీరేమంటారు?

★ శుభం! అలాగైనా యీ కలియుగం అంత రిస్తే-అంతేచాలు. ఏమంటారు?!

వి. ఎస్. ఎస్. కరణాపాండ్యపూరు.

నీతినిజాయితీగా మెలిగేమానవునికి లోకములో చోటులేదు...

★ మరెందాకి? నీతిమంతులని ఎటు పం పించేద్దాం సోదరా?!

కె. ఆర్. ఎల్. వల్లూరు.

మీకు ప్రశ్నావళి వల్ల ఏమైనా శ్రమగా వుంటే జవాబు లివ్వడం మానవచ్చు కదా?

★ అంతమాట! అన్యాయం. రాత్రిమీద సాములాంటి యీ "ఛాలెంజి ఆట"లో శ్రమలేదు థ్రిల్ వుంది.

ఎ హెచ్. కె తెనాలి.


మీరు చాలా లావుగా వుంటారట. నిజమేనా?

★ నిజమే బాబూ! మాలతి ముద్దుగా "గున్న ఏనుగు" అంటుంది సీతాదేవి "కదిలేపర్వతం" అంటుంది. మాదిరెడ్డి సులోచన "అయ్యోపాపం" అంటుంది. చూసిన వాళ్ళు నవ్వుకుంటారు. ఫొటో గ్రాఫర్లు ఫొటో తియ్యరు-కెమెరాల్లో పట్టనని...నా బాధలు ఏమని చెప్పను? ఇంట్లో తిండంతా నేనే తింటానంటారు మా డాక్టరు. దేశంలో కరువంతా నీమూలాన్నే అంటారు తెలిసిన రాజకీయవేత్తలు...హూం

పి. ఎస్. బి. విజయవాడ.

ఇంతగా అరిచే కంఠం నాదని స్నేహలత రెడ్డిగారికి శ్రద్ధాంజలి ఘటిస్తేనేగాని ఆమె గొప్పతనం నిరూపించుకోలేని చిరకాలంనిలుస్తుంది?

★ శ్రద్ధాంజలి ఘటించేస్తే-చనిపోయిన వ్యక్తి ఆదర్శాలను మన్నించేసినట్టే భావించేనే తపటిని గాను నేను. నమ్మిన వాటికోసం కిమ్మనకుండా చావునవే దాన్నిగాని మొనలికన్నీళ్లతో స్నేహం నిరూపించుకోడం నాకు చేతకాదు. స్నేహలత అంతరంగే ఎక్కువ కోరుతుంది.



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna




వంటలు

సులభపద్ధతిలో అడలు

కావలసిన సామాన్లు :—బియ్యం ఒకశేరు శనగపప్పు పావుశేరు, కందిపప్పు పావుశేరు, కొబ్బరి చిప్పచిప్ప ఒకటి, పచ్చిమిరప కాయలు పది, జీలకర్ర చెంచాడు, కరివేపాకు రెండు రెమ్మలు, వుప్పు తగినంత, పెరుగు చెంచాడు.

బియ్యం, శనగపప్పు, కందిపప్పు ఈ మూడింటిని కలిపి పిండి పట్టించుకోవాలి. ఈ పిండిని మనకి కావలసినంత తీసుకుని ముందురోజు రాత్రి పెరుగు, వుప్పు కొద్దిగా నీళ్ళు వేసి గట్టిగా తడిపి వుంచుకోవాలి. మర్నాడు ప్రొద్దున్న కొబ్బరి ముక్కలు, పచ్చిమిరపకాయలు రోట్లో వేసి మెత్తగా దంచి ఆముద్దని ఈ పిండిలోవేసి కలపాలి. జీలకర్రని ఒకస్పూను నూనెలో వేసి వేయించి పిండిలో కలపాలి. కరివేపాకు కూడా వేసి కలిపి పెసరట్లు పిండిలా పెనం కాలిన తర్వాత వేసి ఎర్రగా కాల్చాలి. సులభంగా అడలు తయారు అవుతాయి. ఈ పిండి మిషను పట్టించిపెట్టు కుంటే విన్నాళ్ళయినా నిలవ వుంటుంది. మన ఇళ్ళల్లో ఎప్పుడు కొబ్బరి ఉండదు కాబట్టి ఉల్లిపాయలు సన్నగా తరిగి పెసరట్లలో వేసినట్లుగా కూడ వెయ్యొచ్చు.

— డి. విజయలక్ష్మి.


సూపర్ 777
మురికికి ముప్పు, మెరుపుల తెలుపు
SUPER 777
SWASTIK
SUPER
777
detergent washing bar
భారతదేశంలో లక్షలాది గృహిణులు మెచ్చిన
సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్.
హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో